www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 287 | పేజీలు : 12 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | గురువారం 27-06-2024

MHR TV

www. mhrtv.com



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పాల్గొన్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ


రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా చేపట్టాలి

2

◆ రైతులను భాగస్వాములు చేయాలి.. ◆ మంత్రులు కూడా పాల్గొనాలి ◆ వ్యవసాయ రంగం అభివృద్ధిపై దృష్టి సారించాలి ◆ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ◆ సెక్రటేరియట్ లో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమావేశం ◆ పంటల బీమాకు పిలవాల్సిన టెండర్లపై చర్చ ◆ సీడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యకలాపాలపై ఆరా ◆ ఆయిల్ పామ్ సాగులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు, చేనేత రంగంలో పథకాలపై సమీక్ష ◆ హాజరైన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు

## లోకసభ స్పీకర్‌గా ఓం బిర్లా

పేరును ప్రతిపాదించి తీర్మానం ప్రవేశపెట్టిన ప్రధాని మోదీ



- మూజువాణి ఓటుతో ఓం బిర్లాను ఎన్నుకున్న ఎంపీలు
- పోటీలో ఇండియా కూటమి తరపున సురేశ్
- వరుసగా రెండో సారి స్పీకర్‌గా రికార్డు
- రాజస్థాన్‌లోని కోట బుండి నుంచి మూడో సారి ఎంపీగా గెలుపు

2



## పోలవరానికి అంతర్జాతీయ కమిటీ

- ఇప్పటి వరకు జరిగిన.. జరగాల్సిన పనులపై అధ్యయనం
- ఈ నెల 29న అమెరికా, కెనడా ఇంజినీర్లు
- వారం పాటు పర్యటన... ప్రాజెక్టు స్థితిగతుల పరిశీలన

2

## కాంగ్రెస్ వయా పొంగులేటి



ఆపరేషన్ ఆకర్ష్‌లో మంత్రి శ్రీనివాసరెడ్డి కీలక పాత్ర

ముఖ్యమంత్రి కండువా కప్పినా.. తెరవెనుక రాజకీయమంతా మంత్రిదే..

మాస్టర్ మైండ్ ఆయనదే అంటున్న రాజకీయ విశ్లేషకులు

పక్కా ప్లానింగ్‌తోనే పోచారం, సంజయ్‌ల చేరిక

ఇటు కాంగ్రెస్, అటు బీఆర్ఎస్ నేతలు షాక్

మరికొంత మంది గులాబీ ఎమ్మెల్యేలతో సంప్రదింపులు..!

పొంగులేటి తీరుపై సీనియర్స్, ద్వితీయశ్రేణి నాయకుల్లో ఆగ్రహం

2



## ఇక.. కేరళం

పేరును మార్చాలని ఆ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవ తీర్మానం

అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సీఎం పినరయి విజయన్

గతేడాది తొలి తీర్మానం చేసి కేంద్రానికి పంపిన రాష్ట్ర సర్కారు

హోం మంత్రిత్వ శాఖ నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి

2

## టీ ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ వాయిదా

జులై 4 వ తేదీ నుంచి ప్రారంభం

2

## ఢిల్లీకి జీవన్‌రెడ్డి

ఫోన్ చేసి పిలిపించిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

2




## కంటోన్మెంట్ విలీనానికి సిద్ధం

సెంట్రల్ మినిస్టర్ గిరిధర్‌కు తెలిపిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

న్యూ ఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాలతో వర్చువల్‌గా మంత్రి సమీక్ష

2



## ఈడీ దాడులు

- హైదరాబాద్‌లో కలకలం
- హోం చారిటీ గ్రూప్‌పై తనిఖీలు
- నాలుగు రాష్ట్రాల్లో 11 చోట్ల సోదాలు
- రూ.300 కోట్ల విరాళాల దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు

2



## ట్రాక్‌పైకి 'కవచ్'

- వచ్చే ఐదేండ్లలో అమలు చేసేందుకు రైల్వే శాఖ చర్యలు
- 44000 కిమీ. ట్రాక్‌లో ప్రవేశపెట్టాలని నిర్ణయం
- మూడు కంపెనీలతో కలిసి డిజైన్

2



## ఐదురోజులు భారీ వర్షాలు

- ఐదు ఉమ్మడి జిల్లాలకు ఎల్లో అలర్ట్
- హైదరాబాద్ వాతావరణ శాఖ

3

# బోనాల ఏర్పాట్లపై మంత్రుల భేటీ

**హైదరాబాద్ జూన్ 26 (ప్రజాస్వరం):** ఆషాఢమాసం బోనాల ఏర్పాట్లపై దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో బేగంపేటలోని హరిత ప్లాజాలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ గద్వాల విజయలక్ష్మి, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంత్ రావు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.



సమావేశంలో పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్

# ఇక... కేరళం

**తిరువనంతపురం, జూన్ 26 :** కేరళ పేరును కేరళంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఆ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. అన్ని పార్టీలు మద్దతు తెలపడంతో తీర్మానం శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. అయితే సీఎం పినరయి ప్రవేశపెట్టిన తీర్మానానికి విపక్షాలు కొన్ని సవరణలు ప్రతిపాదించాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కూడా కేరళ పేరును కేరళంగా మార్చాలని కోరుతూ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. రాజ్యాంగంలో ఈ విషయాన్ని మొదటి షెడ్యూల్, ఎనిమిదో షెడ్యూల్ లో చేర్చాలని కేంద్రాన్ని కోరింది. తొలి తీర్మానం పరిశీలన తర్వాత, కొన్ని మార్పులు చేయాలని కోరింది కేంద్ర ప్రభుత్వం. దీంతో మార్పులు చేసిన తర్వాత తాజాగా మరోసారి రాజ్యాంగంలోని ఎనిమిదో జాబితాలో పేరు మార్పు విషయాన్ని చేర్చాలనే తీర్మానాన్ని పంపింది కేరళ ప్రభుత్వం.కేరళ పేరును అన్ని భాషల్లోనూ కేరళంగా మార్చాలని కేంద్ర ప్రభుత్వాన్ని పినరయి సర్కార్ కోరింది. రాష్ట్రంపేరును పూర్వం నుంచే మలయాళం అని పిలిచేవారని, మలయాళం మాట్లాడే ప్రజల కోసం ఐక్య కేరళ రాష్ట్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ పూర్వ కాలం నుండే ఉందని కేరళ సీఎం పినరయి విజయన్ తెలిపారు. కేరళల సాంస్కృతిక నేపథ్యం, చరిత్రను దృష్టిలో ఉంచుకుని కేరళంగా పేరు మార్చాలనే డిమాండ్ అన్నివర్గాల ప్రజలనుంచి ఉందన్నారు. మరోవైపు దేశంలో ఏదైనా రాష్ట్రంపేరును మార్చాలంటే రాజ్యాంబద్దంగా కేంద్రం ఆమోదం పొందాల్సి ఉంటుంది. రాజ్యాం గంలోనే పేరును మార్చాల్సి ఉంటుంది. రాష్ట్రం పేరు మార్చడం అనేది కేంద్ర ప్రభుత్వ పరిధికి సంబంధించిన అంశం. మరి ఈసారైనా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ కేరళ మార్పునకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుందా లేదా అన్నది ఆసక్తిగా మారింది.

## హైదరాబాద్‌లో మరోసారి ఈడీ దాడులు

**హైదరాబాద్ జూన్ 26 (ప్రజాస్వరం) :** హైదరాబాద్ లో ఈడీ దాడులు మరోసారి కలకలం రేపాయి. తాజాగా హోం చారిటీ గ్రూప్ పై 11 చోట్ల ఈడీ సోదాలు బుధవారం నిర్వహించింది. విదేశాల నుంచి విరాళాలు తీసుకుని దుర్వినియోగం చేసినట్లు, రూ.300 కోట్ల విరాళాలు సేకరించినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ సోదాలు నిర్వహించారు. 16 దేశాల్లోని పిల్లలకు ఆహారం, విద్య అందిస్తామని నిధుల సేకరణ చేసినట్లు సమాచారం. ఏపీ, తెలంగాణ, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటకలోనూ ఈడీ సోదాలు జరిగాయి.

## జులై 4 నుంచి ఇంజినీరింగ్ కౌన్సిలింగ్

**హైదరాబాద్, జూన్ 26, (ప్రజాస్వరం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీల్లో 2024-25 విద్యా సంవత్సరానికి బీటెక్, బీఈ కోర్సుల్లో ప్రవేశాలకు రేపట్నుంచి జరగవల్సిన ఈఏపీసెట్ కౌన్సెలింగ్ వాయిదా పడింది. ఈ మేరకు ఇంజినీరింగ్ కోర్సుల ప్రవేశాల కౌల్సింగ్ షెడ్యూల్‌లో మార్పులు చోటు చేసుకున్నట్లు ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మొత్తం మూడు విడతలుగా జరగాల్సిన ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ జూన్ 27 నుంచి ప్రారంభం కావాల్సి ఉండగా.. అది వాయిదా పడింది. ఈ సందర్భంగా కొత్త షెడ్యూల్‌ను విడుదల చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం తొలివిడత ప్రవేశాల ప్రక్రియ జులై 4 నుంచి ప్రారంభం కానున్నట్లు అధికారులు తెలిపారు.

**తెలంగాణ ఈఏపీసెట్ 2024 కొత్త షెడ్యూల్ ఇదే..**

జులై 4 నుంచి ఇంజినీరింగ్ తొలివిడత రిజిస్ట్రేషన్లు ప్రారంభం
జులై 6 నుంచి 13 వరకు తొలి విడత సర్టిఫికెట్ వెరిఫికేషన్
జులై 8 నుంచి 15 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం
జులై 19న తొలివిడత సీట్ల కేటాయింపు
జులై 26 నుంచి రెండో విడత కౌన్సిలింగ్
జులై 27న సర్టిఫికెట్ వెరిఫికేషన్
జులై 27, 28 తేదీల్లో రెండో విడత వెబ్ ఆప్షన్లకు అవకాశం
జులై 31న రెండో విడత సీట్ల కేటాయింపు
ఆగస్టు 8 నుంచి మూడో విడత కౌన్సిలింగ్ ప్రక్రియ
ఆగస్టు 9న సర్టిఫికెట్ వెరిఫికేషన్
ఆగస్టు 9,10 తేదీల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం
ఆగస్టు 13న 3వ విడత సీట్ల కేటాయింపు
ఆగస్టు 21 నుంచి కన్వీనర్ కోట ఇంటర్నల్ స్లైడింగ్ కి అవకాశం



# గ్రేటర్‌లో కంటోన్మెంట్ విలీనానికి సిద్ధం

### కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

**హైదరాబాద్ జూన్ 26 (ప్రజాస్వరం):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో సాధారణ ప్రజలు నివసించే ప్రాంతాలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కేంద్ర ప్రభుత్వానికి తెలియజేశారు. కంటోన్మెంట్ బోర్డుల పరిధిలోని ప్రాంతాలను మున్సిపాలిటీల్లో విలీనం చేసే అంశంపై కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి ఎ.గిరిధర్ న్యూఢిల్లీ నుంచి వివిధ రాష్ట్రాల ఉన్నతాధికారులతో మంగళవారం వర్చువల్‌గా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో పాల్గొన్న సీఎస్ శాంతికుమారి రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని కేంద్ర మంత్రికి తెలియజేశారు. బ్రిటిష్ పాలన నుంచి దేశంలో కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులను రద్దు చేయాలని కేంద్రం కృతనిశ్చయంతో ఉందని కేంద్ర మంత్రి గిరిధర్ ఈ సందర్భంగా తెలిపారు.

# రైతు భరోసాపై ప్రజాభిప్రాయ సేకరణ

- రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీగా చేపట్టాలి
- రైతులను భాగస్వాములు చేయాలి.. మంత్రులు కూడా పాల్గొనాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- సెక్రటేరియట్‌లో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమావేశం

హైదరాబాద్ జూన్ 26 (ప్రజాస్వరం) : రైతు భరోసాపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల అధికారులతో, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల అధికారులతో వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఫైనాన్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు మరియు తదితరులు హాజరయ్యారు. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు చర్చించారు. అనంతరం మీడియాతో ఈ సమీక్షలో చర్చించిన విషయాలను మీడియాకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

ప్రజాభిప్రాయ సేకరణ చేద్దామని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ. గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో నిలిపివేసిన వ్యవసాయ పథకాలు ఏంటి. అందుకు గల కారణాలను వ్యవసాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పంటల బీమాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలు. రాబోయే సీజన్ కు పంటల బీమాకు సంబంధించి పిలవాల్సిన టెండర్లపై చర్చించారు. రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల్లో ఉన్న వ్యవసాయ కళాశాలలు, ఇప్పటికీ కళాశాలలు లేని జిల్లాల వివరాలను డిప్యూటీ సీఎం సమావేశంలో తీసుకున్నారు.

సీడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యకలాపాలపై ఆరా తీశారు. వ్యవసాయ కళాశాలలో విత్తన అభివృద్ధి తీరుపై చర్చించారు. రైతు సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తున్నాం. అయితే వ్యవసాయం అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యల పైన దృష్టి సారించాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

వ్యవసాయ రంగం అభివృద్ధి చెందితే ఉత్పత్తుల పెరిగి రాష్ట్ర ఖజానాకు, రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రాష్ట్ర ఖజానాకు అత్యధిక ఆదాయం సమకూర్చే రంగాలు. ప్రభుత్వం తదితర రంగాలపై చేస్తున్న ఖర్చులను డిప్యూటీ సీఎం అధికారుల ద్వారా విచారించారు. ఇక రైతు భరోసాకు సంబంధించి రైతుల అభిప్రాయం ఎలా ఉంది, ఏ విధంగా ముందుకు పోతే మంచిదనే విషయాలను రైతుల ద్వారానే తెలుసుకుంటే మంచిదని, రాష్ట్రవ్యాప్తంగా అభిప్రాయ సేకరణ చేసి రైతులను భాగస్వాములను చేయాలని, అందులో మంత్రులు కూడా పాల్గొంటే కార్యక్రమం మరింత ప్రయోజకరంగా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు.

డ్రిప్ ఇరిగేషన్ కు నిధులు కేటాయిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని వ్యవసాయ అధికారులు అభిప్రాయం వ్యక్తపరిచారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రైతు భీమా పథకాలకు ఇప్పటివరకు చేస్తున్న ఖర్చు, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రాబోయే రోజుల్లో పెరుగుతున్న బడ్జెట్ పై సమీక్ష చేశారు. ఆయిల్ పామ్ సాగులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాలపై చర్చించారు. రాష్ట్రంలో అమల్లో ఉన్న నేతన్న చేయూత, నేతన్న బీమా పథకాలు ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా తదితర అంశాలపై చర్చించారు.

రాష్ట్ర విభజన తర్వాత చేనేత కార్మికుల జీవితాల్లో వచ్చిన మార్పులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను విచారించారు. సిరిసిల్ల కో-ఆపరేటివ్ సొసైటీ, టెక్స్ టైల్ వ్యాపారస్తులు ప్రభుత్వం నుంచి ఏ పద్ధతిలో ప్రయోజనం పొందుతున్నారు తదితర వివరాలను అధికారులు సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో మ్యాచింగ్ ద్వారా వచ్చే పథకాలు, నిధులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు తెలిపారు. సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు, ఆర్థిక శాఖ అడిషనల్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్.. వయా పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 26, (ప్రజాస్వరం):** రాజకీయాల్లో ఆ మంత్రి కీలకంగా మారారు. ఎక్కడ ఏ జాయినింగ్ జరిగిన ఆ మంత్రి కనుసన్నల్లోనే అది పూర్తి అవుతుంది. జాయిన్ చేసుకునేది సీఎం అయినా దాని వెనుక ఉండేది మాత్రం ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి అనే వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది. అవును ఈ ప్రచారానికి రోజు రోజుకు బలం చేకూరుతూనే ఉంది. ఎందుకంటే ఆ మంత్రి ఇంఫ్లూయిన్స్ ఆ రేంజ్ లో ఉంది. ఆయన లేకుండా ఒక్క జాయినింగ్ కూడా జరగడం లేదంటే మంత్రి ఎంత పవర్ ఫుల్ అనేది అర్థం చేసుకోవచ్చు. ఇక ఈ మధ్య తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ ఆపరేషన్ ఆకర్ష్ ప్రారంభించింది. దీని కోసం జాగ్రత్తగా ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి లాగుతున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకిదిగి కండువాలు కూడా కప్పేస్తున్నారు. కానీ ఈ చేరికల వెనుక ఆపరేషన్ చేస్తున్నది మాత్రం మంత్రి పొంగులేటి అనే టాక్ ఇప్పుడు పార్టీలో, ప్రభుత్వంలో జోరుగా నడుస్తుంది. దీనికి బలం చేకూరుస్తూనే తాజాగా మాజీ స్పీకర్ పోచారం జాయినింగ్ లో కూడా పొంగులేటి కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. సీఎంతో పాటుగా పోచారం ఇంటికి వెళ్లిన పొంగులేటి.. కండువా కప్పి జాయిన్ చేసుకునే వరకు ఎవరికీ అనుమానం రాలేదు. ఆయన చేరికతో బీఆర్ఎస్ షాక్ కు గురైంది. ఆ షాక్ లో నుండి తేరుకోక ముందే ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ను రాత్రి 10 గంటల సమయంలో పొంగులేటి సీఎం ఇంటికి తీసుకెళ్లి కాంగ్రెస్ కండువా కప్పించారు. బీఆర్ఎస్ కు అత్యంత విధేయుడు అయిన సంజయ్ ఆపరేషన్ ను అసలు పార్టీలో ఎవరికీ డౌట్ రాకుండా ఫినిష్ చేసారు పొంగులేటి. ఇక ఈ రెండు సంఘటనలు ఇప్పుడు స్టేట్ పాలిటిక్స్ లో హాట్ టాఫిక్ గా మారాయి. పొంగులేటి సంజయ్ వ్యవహారంలో జీవన్ రెడ్డి హర్ట్ అయినా కూడా లైట్ తీసుకొని మరీ సంజయ్ ని తన చాంబర్ లోకి పిలిపించుకొని సపోర్ట్ చేశారట మంత్రి పొంగులేటి. ఇక ఇప్పటికే బీఆర్ఎస్ నుంచి జాయిన్ అవ్వాలి అనుకున్న పలువురు ఎమ్మెల్యేలు కూడా వయా పొంగులేటి నుంచి పోవడమే బెటర్ అని ఫీల్ అవుతున్నారట. జిల్లాలో ఎవరు ఫీల్ అయినా యూ డోంట్ కేర్ ఐ విల్ దేర్ అంటున్నారట మంత్రి . దీంతో అధికార పార్టీ తీర్థం పుచ్చుకుందాం అనుకుంటున్న ఎమ్మెల్యేలకు ఆశాదీపం అవుతున్నారట ఆయన. ఇక ఇప్పుడు జాయినింగ్ ఏదైనా వయా పొంగులేటి అయితేనే బెటర్ అనుకుంటున్నారట పక్కపార్టీ ఎమ్మెల్యేలు. ఇదిలా ఉంటే జిల్లాలలో పొంగులేటిపై కోపంగా ఉన్నారట సీనియర్ మంత్రులు, నేతలు, తమతో సంప్రదింపులు జరపకుండా.. చర్చించకుండా ఎలా జాయిన్ చేసుకుంటారు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. ప్రస్తుతం ఇదే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

# ఢిల్లీకి జీవన్ రెడ్డి

### ఫోన్ చేసి పిలిపించిన కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ

**హైదరాబాద్, జూన్ 26, (ప్రజాస్వరం):** తెలంగాణ కాంగ్రెస్ లో ముసలం రేపిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డికి అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది. దీంతో ఆయన ఢిల్లీ బయల్దేరి వెళ్లారు. రెండు రోజులుగా తెలంగాణ సీఎం, పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా ఢిల్లీలోనే ఉన్నారు. ఈ టైంలో రాష్ట్రంలో జీవన్ రెడ్డి హడావుడి చేయడంతో కొంత గందరగోళం నెలకొంది. దీంతో జోక్యం చేసుకున్న అధినాయకత్వం ఆయన్ని ఢిల్లీకి పిలిచింది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ ఫోన్ చేసి ఢిల్లీ రావాలని కబురు పెట్టారు. తనకు కనీస సమాచారం లేకుండా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కాంగ్రెస్ లోకి తీసుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యారు జీవన్ రెడ్డి. ఈ నేపథ్యంలో తాను ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటానని సన్నిహితుల వద్ద వాపోయారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసి, ఆ లేఖను మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఇదే విషయాన్ని చైర్మన్ కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. కానీ చైర్మన్ నల్గొండ జిల్లా టూర్ లో ఉండడంతో జూన్ 26 రాజీనామా లేఖ ఇవ్వాలని జీవన్ రెడ్డి డిసైడ్ అయ్యారు. బుధవారం ఢిల్లీ కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఫోన్ రావడంతో జీవన్ రెడ్డి, విప్ అడ్లూరితో కలిసి ఢిల్లీ వెళ్లారు. చేరికల విషయంలో జాగ్రత్తగా ఉండాలని పీసీసీ నాయకత్వాన్ని ఢిల్లీ పెద్దలు ఆదేశించి నట్లుగా తెలుస్తోంది. చేరికలతో పార్టీకి బలం పెరగాలి తప్ప, కొత్త సమస్యలు రావద్దని రాష్ట్ర నేతలకు సూచించారు. చేరికల సమ యంలో సంబంధిత నియోజకవర్గాల నేతలకు సమాచారం ఇవ్వాలని చేరికలపై పీసీసీ నాయకత్వానికి హై కమాండ్ దిశానిర్దేశం చేసినట్టు ప్రచారం జరుగుతోంది. జీవన్ రెడ్డి చాలా సీనియర్ నేత. అయితే తెలంగాణ ఉద్యమం ఊపందుకున్న తర్వాత ఆయన ఆ గాలిలో గెలవలేకపోయారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలవలేదు. నిజామాబాద్ పార్లమెంట్ సీటు ఇచ్చినా గెలవలేదు. తన సీనియార్టీని గుర్తించి.. మంత్రి పదవి ఇస్తారని అనుకున్నా ప్రయోజనం లేకపోవడంతో పాటు.. తన ప్రత్యర్థిని పార్టీలో చేర్చుకోవడంతో ఆయన మనస్తాపం చెందారు.

# ట్రాక్ పైకి 'కవచ్'

**ఢిల్లీ జూన్ 26:** భవిష్యత్తులో రైలు ప్రమాదాలు నివారించడానికి భారతీయ రైల్వే 44000 కిమీ. రైలు ట్రాక్ లో కవచ్ విధానాన్ని అమలుచేయనున్నది. దీనిని వచ్చే ఐదేళ్లలో అమలుచేయనున్నారు. రైల్వే మంత్రిత్వ శాఖ ఈ మేరకు క్యాబినేట్ కార్యదర్శికి రాసింది.కవచ్ అనేది ఆటోమెటిక్ రక్షణ విధానం. ఇది రైళ్ల ప్రమాదాలను నివారిస్తుంది. ప్రస్తుతం భారతీయ రైల్వే ఢిల్లీ-ముంబై, అలాగే ఢిల్లీ-హౌరా రూట్లలో కవచ్ విధానాన్ని అమలుచేయడానికి పూనుకున్నారు. ఈ ఏడాది చివరికల్లా అదనంగా 6000 కిమీ ట్రాక్ ల కోసం టెండర్లను జారీచేయనున్నారు. రైల్వే సురక్షణ కోసం మూడు కంపెనీలతో



కలిసి రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్(ఆర్ డీఎస్‌ఓ) 'కవచ్'ను డిజైన్ చేసింది.

# పోలవరం అధ్యయనానికి అంతర్జాతీయ కమిటీ

- ఈ నెల 29న అమెరికా, కెనడా ఇంజినీర్లు
- వారం పాటు పర్యటన...

**ఏలూరు, జూన్ 26, (ప్రజాస్వరం) :** పోలవరం ప్రాజెక్ట్ లో ఇప్పటి వరకు జరిగిన పనుల్లో పురోగతి ఎంత? ఇక ముందు చేపట్టాల్సిన పనులేంటి? దానికి కావాల్సిన ప్రణాళిక ఏంటి? దీనిపై అంతర్జాతీయ నిపుణుల బృందంతో అధ్యయనం చేయించబోతోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఈ క్రమంలో ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేంద్ర పెద్దలతో మాట్లాడారు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు. దీంతో జూన్ 29న అధ్యయన కమిటీ పోలవరం రానున్నది . రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రాజెక్ట్ ను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రచిస్తోంది ఏపీ సర్కారు.

అధికార పగ్గాలు చేపట్టిన వెంటనే ప్రాజెక్ట్‌ను సందర్శించారు సీఎం చంద్రబాబు. ప్రాజెక్ట్ లో ఉన్న సమస్యలను అధిగమించేందుకు అంతర్జాతీయ నిపుణుల బృందం రంగంలోకి దిగుతుంది. సెంట్రల్ వర్కింగ్ కమిటీ రూపొందించిన డిజైన్లను ఈ టీమ్ అధ్యయనం చేయబోతుంది. ఈ క్రమంలో అమెరికాకు చెందిన ఇద్దరు ప్రఖ్యాత ఇంజనీర్లు, కెనడాకు చెందిన మరో ఇద్దరు ఈనెల 29న పోలవరం ప్రాజెక్టు పరిశీలించ బోతున్నారు. వారం పాటు ఇక్కడే ఉండి ప్రాజెక్టు స్థితిగతులను అధ్యయనం చేస్తారు. అనంతరం పోలవరం ప్రాజెక్టు అథారిటీకి ఈ నిపుణులు బృందం రిపోర్ట్ ఇవ్వబోతుంది. నలుగురు ఇంజనీర్లు సివిల్ ఇంజనీరింగ్, హైడ్రాలిక్ నిర్మాణాలు, డ్యాం నిర్వహణ, భద్రతలో అంతర్జాతీయంగా నైపుణ్యత గలవారు. ఏడాది పాటు వీరి అధ్యయనం కొనసాగుతుంది.

ప్రతీ 3 నెలలకు ఒక సారి అంతర్జాతీయ నిపుణులు పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రాజెక్టు అథారిటీకి సూచనలు అందిస్తారు.ఇప్పటికే ఉన్న డయా ఫ్రమ్ వాల్ సరిచేయాలా లేక కొత్త నిర్మాణం చేపట్టాలా? ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ ల సీపేజ్ ఎలా కట్టడి చేయాలి? రాక్ డ్యామ్ నిర్మాణానికి సంబంధించి సీడ్ల్యూసీ రిపోర్ట్ పై అంతర్జాతీయ నిపుణుల బృందం అవసరమైన సూచనలు చేస్తుందని ఏపీ ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.

# మాదక ద్రవ్యాలను అరికట్టడమే లక్ష్యం

### రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

**గోదావరి ఖని జూన్ 26, (ప్రజాస్వరం):** మాదక ద్రవ్యాల నిర్మూలనే ప్రధాన లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్.ఎం.శ్రీనివాస్. అన్నారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం మున్సిపల్ జంక్షన్ నుండి గాంధీ చౌరస్తా వరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి రామగుండం పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ ..యువత తమ శక్తియుక్తులను డ్రగ్స్ మాయలో పడి వృథా.చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడినా అది వ్యసనంగా మారే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం యువత గంజాయి, డ్రగ్స్ వినియోగం ఒక సోషల్ స్టేటస్, ఫ్యాషన్ గా భావిస్తున్నారని పేర్కొన్నారు. స్నేహితులు, దగ్గరివారు ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడితే వారిని విముక్తి చేసేందుకు కృషి చేయడం మన బాధ్యత అన్నారు. గంజాయి సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని, ఆత్మహత్య ఆలోచనలు వస్తాయన్నారు. మాదక ద్రవ్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రధానంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు వింటూ ఉన్నత స్థానంలో స్థిరపడాలన్నారు.

స్కూల్స్, కళాశాలలు, ఇతర ప్రాంతాల్లో డ్రగ్స్ సేవిస్తున్నా, విక్రయిస్తున్నా ఆ సమాచారం తమకు అందిస్తే చర్యలు తీసుకుంటామని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయి అక్రమ రవాణా సరఫరా, విక్రియంచే వారిపై కేసులు నమోదు చేసి జైలు కు పంపడం జరుగుతుందని, ఒక్కసారి కేసు నమోదైతే ఎలాంటి ఉద్యోగ అవకాశాలు రాక భవిష్యత్తు నాశనం అయి ఇబ్బంది పడవలసి వస్తుంది అనిసూచించారు. మాదకద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా సీపీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్రరావు, రామగుండం ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రామగుండం సీఐ అజయ్ బాబు,గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్,గోదావరిఖని వన్ టౌన్ ఎస్సైలు శ్రీనివాస్, వెంకటేష్,సుగుణాకర్, రామగుండం ఎస్ఐ సతీష్, అంతర్గం ఎస్ఐ వెంకట్ లు, డాక్టర్ లక్ష్మివాణి, ప్రజా ప్రతినిధులు,లైన్స్ క్లబ్ సభ్యులు,విద్యార్థిని విద్యార్థులు,ఎన్ సీసీ క్యాడేట్స్, యువత, స్థానిక ప్రజలు, పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న సీపీ శ్రీనివాస్

# లోకసభ స్పీకర్‌గా ఓం బిర్లా

### మూజువాణి ఓటుతో ఓం బిర్లాను ఎన్నుకున్న ఎంపీలు

**న్యూఢిల్లీ, జూన్ 26:** 18వ లోక్ సభ స్పీకర్ గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. రెం డు రోజుల నుంచి నడుస్తున్న ఉత్కంఠకు నేటితో తెరపడింది. లోక్ సభ సమావేశమైన వెంటనే మిగిలిన సభ్యులతో ప్రమాణం చేయించిన ప్రొటెం స్పీకర్ ... లోక్ సభ స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. దీనికి సంబంధించిన తీర్మానాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టారు. దీనిపై అధికార, ప్రతిపక్షాల నుంచి సభ్యులు అమో దం తెలపడం తిరస్కరించడం చేశారు. ఇందులో తెలుగు ఎంపీలు రామ్మోహన్, బాలశౌరి, శ్రీకృష్ణదేవరాయులు ఓం బిర్లాకు మద్దతుగా నిలిచారు. అంతకు ముందు స్పీకర్ గా ఓం బిర్లాను ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ లోక్ సభలో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో సహా పలువురు ఎన్డీయే ఎంపీలు బలపరిచారు. మరోవైపు ఇండియా కూటమి తరపున కె.సురేష్ పేరు ను ప్రతిపాదించారు. దీంతో స్పీకర్ ఎన్నిక ప్రక్రియను ప్రారంభించారు. ఎంపీలు



మూజువాణి ఓటుతో స్పీకర్ గా ఓంబిర్లాను ఎన్నుకున్నారు. లోక్ సభ స్పీకర్ పదవికి ఓం బిర్లాను ఎన్డీఏ తన అభ్యర్థిగా ప్రకటించింది.

భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడిగా, 17వ లోక్ సభలో స్పీకర్ పదవిని కూడా నిర్వహించారు. రాజస్థాన్ లోని కోట బుండి స్థానం నుంచి ఆయన మూడోసారి ఎంపీగా ఎన్నికయ్యారు. లోక్ సభ స్పీకర్ ఎన్నికలో ఓం బిర్లా గెలిచి చరిత్ర సృష్టించారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు వరుసగా రెండు సార్లు స్పీకర్ గా ఎన్నికై ఘనత సాధించారు. రెండోసారి లోక్ సభ స్పీకర్ గా ఎన్నికైన ఓం బిర్లాను ప్రధాన మంత్రి మోదీ అభినందించారు. ఆయనను సభాపతి స్థానంలో కూర్చోబెట్టిన తర్వాత మాట్లాడిన ప్రధానమంత్రి... 'సభ మొత్తాన్ని అభినందిస్తున్నాను. రాబోయే ఐదేళ్లలో మీరు మాకు మార్గనిర్దేశం చేస్తారని మేమం తా నమ్ముతున్నాము'. అని అన్నారు.

**కొత్త రికార్డులు సృష్టిస్తున్నాం: ప్రధాని మోదీ**

రాబోయే ఐదేళ్లలో అందరికీ మార్గనిర్దేశనం చేస్తారని మేమంతా నమ్ముతున్నాం' అని ప్రధాని మోదీ అన్నారు. వినయంగా, చాకచ క్యంగా వ్యవహరించే వ్యక్తి విజయవంతమైన వ్యక్తితో సమానమని శాస్త్రాలు చెబుతున్నా యని గుర్తు చేశారు. రెండోసారి స్పీకర్ గా బాధ్యతలు చేపట్టి సరికొత్త రికా ర్డులు సృష్టించారన్నారు. ఐదేళ్ల పదవీకాలం పూర్తైన తర్వాత బలరాం జాఖర్ కు రెండోసారి స్పీకర్ బాధ్యతలు అప్పగిం చారు. వారి తర్వాత ఆ అవకాశం దక్కించు కున్న వ్యక్తి బిర్లా అంటూ కితాబు ఇచ్చారు. మీరు విజయం సాధించారని అన్నారు.

# కలెక్టర్ బాధ్యతల నుండి రిలీవ్ అయిన వె. ప్రసన్న వెంకటేష్...

**అందరికి ధన్యవాదాలు తెలిపిన ప్రసన్న వెంకటేష్...**

**ఏలూరు, జూన్ 26 (ప్రజాస్వరం) :**

ఏలూరు జిల్లా కలెక్టర్ బాధ్యతలనుంచి మంగళవారం వె. ప్రసన్న వెంకటేష్ రిలీవ్ అయ్యారు. జిల్లాలో విధులు నిర్వహణ పరంగా ఈ రెండున్నర ఏళ్లకాలం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని ఆయన పేర్కొన్నారు. తాను జిల్లా కలెక్టర్ గా విధులను సమర్ధవంతంగా రెండున్నర ఏళ్లకు పైగా జిల్లాకు సేవలు అందించడంలో సహకరించిన జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లాఎస్పీ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర అధికారులు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ప్రసన్న వెంకటేష్ తెలిపారు. అదే విధంగా ప్రజలు, మీడియా, స్వచ్ఛంధ సంస్థలు ఇచ్చిన సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కలెక్టర్ గా అందరి మన్ననలు పొందిన కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్. 2022 జనవరి, 26వ తేదీన జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన వె. ప్రసన్న వెంకటేష్ అందరిని కలుపుకొని ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. తమదైన శైలిలో పనిచేస్తూ మంచి మనస్సున్న, సమర్ధుడైన కలెక్టర్ గా గుర్తింపు సాధించారు. ప్రజా సమస్య పరిష్కారంగా ముందుండి, తమ సమస్యలను చెప్పుకొనేందుకు ఎవరు వచ్చినా జిల్లా కలెక్టర్ వారిని పలకరించి సావధానంగా సమస్యను విని పరిష్కారానికి సంబంధిత మార్గ నిర్ధేశాలను చేసేవారు. ప్రతి విషయంలో సూక్ష్మ ప్రణాళికతో పనిచేసి ఆయా కార్యక్రమాలను విజయవంతంచేసి అందరి మన్ననలు పొందారు. అకాల వర్షాలు, గోదావరి వరదల సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆస్థి, ప్రాణనష్టం లేకుండా అందరు సమన్వయంతో పనిచేశారు. మహిళలు, పిల్లల ఆరోగ్య పోషణపై దృష్టి సారించి 'ప్రాజెక్ట్ అక్షజ' సెయింట్ థెరిస్సా కళాశాల సహకారంతో ఐటిడిఎ మండలాల్లో పోషకాహారలోపం ఉన్న పిల్లలు, రక్తహీనత ఉన్న మహిళలకు సియస్ఆర్ చొరవ ద్వారా అనుబంధంగా పోషకాహారం అందించడంలో విశేష కృషి చేశారు. హింసాత్మక ఘటనలకు తావులేకుండా పారదర్శకంగా ఎన్నికలను విజయవంతంగా నిర్వహించారు.

## కొత్త కలెక్టర్‌గా వెట్రిసెల్వి

**ఏలూరు, జూన్ 26 (ప్రజాస్వరం) :**



ఏలూరు జిల్లా కలెక్టర్‌గా నియమితులైన కె. వెట్రిసెల్వి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆమె మొదట ప్రకాశం జిల్లాలో శిక్షణా కలెక్టర్ గా పనిచేశారు. 2016 నుంచి ఏడాదిన్నరపాటు మదనపల్లి సబ్ కలెక్టర్ గా పనిచేస్తునే కుప్పం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిణిగా అధనపు బాధ్యతలు నిర్వహించారు. నెల్లూరు జాయింట్ కలెక్టర్ గాను, సమగ్ర శిక్షా ఎస్ పిడిగా పనిచేశారు. 2024 ఫిబ్రవరి నుంచి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో డైరెక్టర్ గా ఉన్నారు. తాజా బదిలీల్లో ఏలూరు జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు. కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం ఉదయం జిల్లాకు చేరుకుంటారు. కలెక్టరేట్ లో ఉదయం9.30 గంటలకు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దేశంలోని అతిపెద్ద రెవిన్యూ డివిజన్ గా గుర్తింపు పొందిన మదనపల్లి సబ్ కలెక్టర్ గా తనదైన శైలిలో రాణించారు. చిన్నవయస్సులోనే 2014లో ఐఎఎస్ లో 143 వ ర్యాంకును సాధించిన వెట్రిసెల్వి కుప్పం స్పెషల్ ఆఫీసర్ గా ప్రతిభ చూపారు. నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదోన్నతి పొందారు. భూ సమస్యలన్నింటిని పరిష్కరించి తనదైన శైలి చూపించారు.

## తాళ్లూరు లిఫ్ట్‌ను పరిశీలిచిన ఎమ్మెల్యే

**కాకినాడ, జూన్ 26 (ప్రజాస్వరం) :**

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరులోని పు ష్కర కాల్వకు అను సంధానంగా ఉన్న తాళ్లూరు లిఫ్ట నుఇరిగేషన్ అధికారులు, వై జగదీష్, సిహెచ్ రామ లక్ష్మి పుష్కర నిర్మాణంలో భాగస్వామ్యులైన మెగా కంపెనీ ప్రతినిధి పి ఎం మురళి రైతులతో కలిసి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నె హ్రూ పరిశీలించా రు.ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ తాళ్లూరు లిఫ్ట్ అద్వా నంగా తయారవ్వడానికి కారణం గత ప్రభుత్వాన్ని అని గత కొన్ని సంవత్స రాలుగా దానిపై హెచ్చరికలు జారీ చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని దీనిపై ఎమ్మెల్యేగా పరిశీలించడానికి వచ్చానని తెలియజేశా రు. ప్రస్తుతం ఉన్న సిఎస్ పైపుల స్థానంలో ఎమ్మెస్ పైపులు వేసి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయడా నికి 49 కోట్లు అవసరం అవుతాయని కానీ ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడడం నిధులు సమకూర్చడానికి ఇంకా టైం ఉండటంతో సంవత్సర కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో నిధులు సమకూర్చు కుని పని పూర్తి చేస్తానని అప్పటివరకు రైతులు తమ బోర్లు, చెరువు లు వర్షాధారం మీద పండించుకునే రైతులు తప్ప పుష్కర లిఫ్ట్ పై ఆధారపడి పంటలు వేసుకునే వారు దీనిపై ఆధారపడవద్దని తెలియ జేశారు.

## అధికారుల పేరు చెప్పి మూడు కోట్ల డిమాండ్ చేసిన వ్యక్తి

**పోలీసులు కేసు నమోదు**

**మేడ్చాల్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

తాసిల్దార్ పేరు చెప్పి ఓ వ్యక్తి డబ్బులు వసూలు చేసిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది మేడ్చల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ మండలం పూడూరు గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి మేడ్చల్ మండలంలోని సోమారం గ్రామంలో ఉన్న గంగస్థాన్ వెంచర్ కి చెందిన బి ఎల్ రెడ్డి వద్ద కు వెళ్లి తాను ఎమ్మార్వో కార్యాలయం నుండి వచ్చానని డబ్బులు డిమాండ్ చేశాడు. దీంతో బిఎల్ రెడ్డి రెండు లక్షల రూపాయల చెక్కును మహేందర్ రెడ్డికి ఇచ్చాడు. 2 లక్ష రూపాయలు తీసుకున్న మహేందర్ రెడ్డి మళ్లీ వెంచర్ దగ్గరకు వచ్చి మూడు కోట్ల రూపాయలు ఇవ్వాలని లేకపోతే వెంచర్ పనులు ఆపివేయాలని చెప్పారు. దీంతో బిఎల్ రెడ్డి మేడ్చల్ తాసిల్దార్ శైలజకు జరిగిన విషయాన్ని సమాచారం అందించాడు. మహేందర్ రెడ్డి అనే వ్యక్తి తాసిల్దార్ పేరు చెప్పి డబ్బులు వసూలు చేశాడని మేడ్చల్ పోలీసులకు మేడ్చల్ ఎంఆర్ఓ శైలజ ఫిర్యాదు చేసారు.. మేడ్చల్ ఎమ్మార్వో శైలజ ఫిర్యాదు మేరకు ఐపిసి 420,419,170 సెక్షన్ల కింద మహేందర్ రెడ్డి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## రానున్న ఐదుల రోజుల పాటు తెలంగాణాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు

**హైదరాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లల్లో రానున్న ఐదుల రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. ఈరోజు సాయంత్రం, రేపు పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. హైదరాబాద్ ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, ఉమ్మడి వరంగల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక రాష్టంలోని మిగతా అన్ని జిల్లాలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## ఆపరేషన్‌లో పొంగులేటి ప్రత్యేక ఆకర్షణ..

**హైదరాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

రాజకీయాల్లో ఆ మంత్రి కీలకంగా మారారు. ఎక్కడ ఏ జాయినింగ్ జరిగిన ఆ మంత్రి కనుసన్నల్లోనే అది పూర్తి అవుతుంది. జాయిన్ చేసుకునేది సీఎం అయినా దాని వెనుక ఉండేది మాత్రం ఖమ్మం జిల్లా మంత్రి పొంగులేటి అనే వార్త జోరుగా ప్రచారం జరుగుతోంది. అవును ఈ ప్రచారానికి రోజు రోజుకు బలం చేకూరుతూనే ఉంది. ఎందుకంటే ఆ మంత్రి ఇంప్లూయిన్స్ ఆ రేంజ్?లో ఉంది. ఆయన లేకుండా ఒక్క జాయినింగ్ కూడా జరగడం లేదంటే మంత్రి ఏంత పవర్ ఫుల్ అనేది అర్థం చేసుకోవచ్చు.ఇక ఈ మధ్య తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ అపరేషన్ ఆకర్ష్ ప్రారంభించింది. దీని కోసం జాగ్రత్తగా ఎమ్మెల్యేలను బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్?లోకి లాగుతున్నారు. ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకిదిగి కండువాలు కూడా కప్పేస్తున్నారు. కానీ ఈ చేరికల వెనుక అపరేషన్ చేస్తున్నది మాత్రం మంత్రి పొంగులేటి అనే టాక్ ఇప్పుడు పార్టీలో, ప్రభుత్వంలో జోరుగా నడుస్తుంది. దీనికి బలం చేకూరుస్తూనే తాజాగా మాజీ స్పీకర్ పోచారం జాయినింగ్?లో కూడా పొంగులేటి కీలక పాత్ర పోషించినట్లు తెలుస్తోంది. సిఎంతో పాటుగా పోచారం ఇంటికి వెళ్లిన పొంగులేటి.. కండువా కప్పి జాయిన్ చేసుకునే వరకు ఎవరికీ అనుమానం రాలేదు. ఆయన చేరికతో బిఆర్ఎస్ షాక్?కు గురైంది. ఆ షాక్?లో నుండి తేరుకోక ముందే ఆదివారం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్?ను రాత్రి 10 గంటల సమయంలో పొంగులేటి సీఎం ఇంటికి తీసుకెళ్లి కాంగ్రెస్ కండువా కప్పించారు.బిఆర్ఎస్?కు అత్యంత విధేయుడు అయిన సంజయ్ అపరేషన్?ను అసలు పార్టీలో ఎవరికీ డౌట్ రాకుండా ఫినిష్ చేసారు పొంగులేటి. ఇక ఈ రెండు సంఘటనలు ఇప్పుడు స్టేట్ పాలిటిక్స్?లో హట్ టాఫిక్?గా మారాయి. పొంగులేటి సంజయ్ వ్యవహారంలో జీవన్ రెడ్డి హర్ట్ అయినా కూడ లైట్ తీసుకోని మరి సంజయ్?ని తన చాంబర్?లోకి పిలిపించుకోని సపోర్ట్ చేశారట మంత్రి పొంగులేటి. ఇక ఇప్పటికే బిఆర్ఎస్ నుండి జాయిన్ అవ్వాలి అనుకున్న పలువురు ఎమ్మెల్యేలు కూడా వయా పొంగులేటి నుండి పోవడమే బెటర్ అని ఫీల్ అవుతున్నారట. జిల్లాలో ఎవరు ఫీల్ అయినా యూ డోంట్ కేర్ ఐ విల్ దేర్ అంటున్నారట మంత్రి పొంగులేటి. దీంతో అధికార పార్టీ తీర్థం పుచ్చుకుందాం అనుకుంటున్న ఎమ్మెల్యేలకు ఆశాదీపం అవుతున్నారట ఆయన.ఇక ఇప్పుడు జాయినింగ్ ఏదైనా వయా పొంగులేటి అయితేనే బెటర్ అనుకుంటున్నారట పక్కపార్టీ ఎమ్మెల్యేలు. ఇదిలా ఉంటే జిల్లాలలో పొంగులేటిపై కోపంగా ఉన్నారట సీనియర్ మంత్రులు, నేతలు. తమతో సంప్రదింపులు జరపకుండా.. చర్చించకుండా ఎలా జాయిన్ చేసుకుంటారు అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారట. ప్రస్తుతం ఇదే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

## నగరంలో బతికేది ఎలా..

**హైదరాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

హైదరాబాద్ మహా నగరంలో ఇంటి అద్దెలు బాగా పెరిగిపోయాయి. నగరంలోనే కాదు%ౌ%నగర శివార్లలోనూ ఇదే పరిస్థితి. విద్యాసంస్థలు, ఐటీ కంపెనీలు, ఆస్పత్రులు, ప్రైవేట్ కంపెనీలకు దగ్గరగా ఉండే ప్రాంతాల్లో అద్దె ఇళ్లకు డిమాండ్ బాగా పెరిగింది. ఒక ఏరియాకు ఇది పరిమితం కాలేదు. ప్రతి ప్రాంతంలోనూ ఇదే పరిస్థితి. దీంతో ఎక్కడ చూసినా అద్దె ఇంటికి డిమాండ్‌తో పాటు రెంట్లు విపరీతంగా పెరిగాయి.కరోనా సమయంలో ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హెూం ఉండడంతో చాలామంది సొంత ఊళ్ళకు వెళ్లిపోయారు. దీంతో నగరంలో చాలావరకు టూలెట్ బోర్డులు కనిపించేవి. అయితే ఆ తర్వాత ఉద్యోగులు తిరిగి ఆఫీసులకు హాజరవుతున్నారు. దీంతో ఐటీ ఆఫీసులకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లోని అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీలు, ఇండిపెండెంట్ హౌస్‌లు హాట్ కేకుల్లా మారాయి.కరోనా తర్వాత ఇంటి అద్దెలు కొన్నిచోట్ల రెట్టింపు అయ్యాయి. గచ్చిబౌలి, కొండాపూర్, మియాపూర్, కూకట్‌పల్లి ప్రాంతాల్లో ఇంటి అద్దెలు ఆరు నెలల కాలంలో 15 శాతానికి పైగా పెరిగాయి. బేగంపేట్, ప్రకాష్ నగర్,సోమాజిగూడ, పంజాగుట్ట బోయిన్పల్లి,మారేడుపల్లి, అల్వాల్ ప్రాంతాల్లో 20 నుండి 25శాతం అద్దె లు పెరిగాయి. ఎప్పటికప్పుడు పెరుగుతున్న ఇంటి అద్దెలు సామాన్యుల నడ్డి విరుస్తున్నాయి. జీతాలు తప్ప అన్ని పెరుగుతున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేసే సగటు జీవి%ౌ%ఈ రెంట్ షాక్ తట్టుకోలేక శివారు ప్రాంతాలకు వెళితే%ౌ%అక్కడ కూడా అద్దెలు పెంచేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.ఓ అధ్యయనం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో ఇంటి రెంట్లు గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మొదటి మూడు నెలల కాలంలోనే పది నుంచి పదిహేను శాతం పైగా పెరిగాయి. గతంలో 10, 15 వేలకు నగరంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అద్దెకు లభించేవి కానీ ఇప్పుడు 20 నుంచి 25 వేల పైగా ఖర్చు చేస్తే దొరకని పరిస్థితి.నగర శివారు ప్రాంతాల్లో%ౌ%సింగిల్ బెడ్ రూం ఇంటి అద్దె ప్రస్తుతం 7 వేల నుంచి 9 వేల రూపాయల వరకు ఉంది. డబుల్ బెడ్ రూం అద్దె 11 వేల నుంచి 15 వేల వరకు ఉంది. మధ్యతరగతి ప్రజలు, చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునేవాళ్లు అద్దెలు తక్కువగా ఉన్న ప్రాంతాలకు మారుతున్నారు. శివారు ప్రాంతాలైన బోడుప్పల్, పీర్జాదిగూడ, హయత్ నగర్, ఎల్బీనగర్, నిజాంపేట్, బండ్లగూడ జాగీర్ తదితర ప్రాంతాల్లో అద్దె ఇళ్ళకి డిమాండ్ పెరిగింది.శివారు ప్రాంతాల నుంచి ఐటీ ఆఫీసులకు వెళ్లడం కష్టమని భావించిన కొందరు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు విదేశాల్లో మాదిరిగా డబుల్ , ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లను పంచుకుంటున్నారు. ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాలతో ఉండేందుకు ఆసక్తి చూపుతున్నారు. మరికొందరు పేయింగ్ గెస్ట్‌లుగా ఉంటూ అద్దె భారాన్ని తప్పించుకుంటున్నారు. అద్దె ఇళ్లకు డిమాండ్ పెరగడంతో యజమానులు ఏటా అద్దెలు పెంచుతున్నారు. భవిష్యత్తులో ఔటర్ రింగ్ వెలుపల కూడా అద్దెకు ఇళ్లు దొరకడం కష్టంగా మారే అవకాశం ఉందని రియల్ ఎస్టేట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## జయదేవ్‌పై దాడులు...

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియో**

**గుంటూరు, జూన్ 26 (ప్రజాస్వరం) :**



ఈ ఎన్నికలకు ముందు రాజకీయాల నుంచి నిష్క్రమించారు గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్. ఆయన స్థానంలో పోటీ చేసిన మరో పారిశ్రామికవేత్త పెమ్మసాని చంద్రశేఖర్ ఎంపీ అయ్యారు. కేంద్ర సహాయ మంత్రిగా కూడా ఎంపికయ్యారు. ఒకవేళ గల్లా జయదేవ్ మూడోసారి పోటీ చేసి గెలిచి ఉంటే.. ఆయనే కేంద్ర క్యాబినెట్లో మంత్రి అయ్యేవారు. కానీ గత ఐదేళ్లుగా జరిగిన రాజకీయాలను తలచుకొని ఆయన నిష్క్రమించారు. ముఖ్యంగా వైసీపీ సర్కార్ గల్లా జయదేవ్ ని వెంటాడింది. ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టాలో అన్ని రకాలుగా పెట్టింది. తాజాగా గల్లా జయదేవ్ కి సంబంధించి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆయన చిత్రహింసలకు గురైనట్లు ఆ వీడియోలో ఉంది.ఉమ్మడి ఏపీలో గల్లా కుటుంబానికి సుదీర్ఘ నేపథ్యం. అమెరికాలో పెద్ద పారిశ్రామికవేత్తగా ఉన్న గల్లా రామచంద్రరావు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారు. చిత్తూరు జిల్లాలో అమర్ రాజా బ్యాటరీస్ పేరిట భారీ పరిశ్రమలను ఏర్పాటు చేశారు. స్థానికంగా ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గాను పెద్ద ఎత్తున పరిశ్రమలు స్థాపించారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఆ కుటుంబానికి గౌరవం ఇస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో 2003లో పాదయాత్ర చేసిన రాజశేఖర్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు గల్లా అరుణ కుమారి. చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆమె రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్లో మంత్రిగా కూడా వ్యవహరించారు. రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీకి దూరమయ్యారు. తెలుగుదేశం పార్టీలో చేరారు.అటు రాజకీయాలు చేస్తూనే తమ పరిశ్రమలను తెలుగు రాష్ట్రాల్లో విస్తరించాలని భావించారు.2014లో గుంటూరు నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన గల్లా జయదేవ్ ఎంపీగా ఎన్నికయ్యారు. స్వతహాగా పారిశ్రామికవేత్త కావడం, విద్యాధికుడు కావడంతో పార్లమెంట్లో గట్టిగానే మాట్లాడేవారు. ముఖ్యంగా రాష్ట్ర విభజన సమస్యలతో పాటు ప్రత్యేక హెూదా గురించి గళమెత్తేవారు. తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన తరుణంలో.. ఆ పార్టీ ఎంపీగా ఉన్న గల్లా జయదేవ్ కేంద్ర ప్రభుత్వానికి టార్గెట్ అయ్యారు. శత్రువు శత్రువు మిత్రుడు అన్న కోణంలో జగన్ బిజెపి పెద్దలకు దగ్గర అయ్యారు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ గల్లా జయదేవ్ ని టార్గెట్ చేసుకున్నట్లు ప్రచారం జరిగింది. ఒకానొక దశలో గల్లా జయదేవ్ వైసీపీలో చేరతారని.. ఆ మేరకు ఆయన పై ఒత్తిడి పెరిగిందని కూడా టాక్ నడిచింది. కానీ జయదేవ్ ఎక్కడ వెనక్కి తగ్గలేదు. ఈ నేపథ్యంలోనే చిత్తూరు జిల్లాలో ఉన్న అమర్ రాజా బ్యాటరీస్ పరిశ్రమపై వైసీపీ సర్కార్ దాడులు చేయించింది. పర్యావరణ అనుమతులకు మించి ఉత్పత్తులు జరుగుతున్నాయని ఆరోపిస్తూ.. లేనిపోని తనిఖీల పేరుతో హడావిడి చేసింది. దీంతో అమర్ రాజా యాజమాన్యం తమ పరిశ్రమ విస్తరణను ఏపీలో నిలిపివేసి.. తెలంగాణ వైపు అడుగులు వేసింది.ఎన్నికలకు ముందు రాజకీయాల నుంచి నిష్క్రమించారు గల్లా జయదేవ్. కొద్దిరోజుల పాటు రాజకీయాలకు దూరమవుతానని చెప్పి మరి బయటకు వెళ్లిపోయారు గల్లా జయదేవ్. ఈ నిర్ణయం అందర్నీ ఆశ్చర్యపరిచినా.. తెర వెనుక గల్లా కుటుంబాన్ని జగన్ సర్కార్ వెంటాడినట్లు తాజాగా ప్రచారం సాగుతోంది. ఇప్పుడు బయటపడిన వీడియోలో గల్లా జయదేవ్ ని అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారని.. స్టేషన్లో చొక్కా విప్పి మరి హింసించారని ఆ వీడియోలో కనిపిస్తోంది. అయితే ఇది ఎప్పుడు? ఎక్కడ? అన్నది మాత్రం తెలియడం లేదు. వీడియో పై ఏబీఎన్ లోగో ఉంది. కేవలం చిత్రహింసలకు గురి చేసే గల్లా జయదేవ్ టిడిపి నుంచి బయటకు వెళ్ళిపోయేలా చేశారని మాత్రం ప్రచారం జరుగుతోంది. దీనిపై జయదేవ్ నోరు తెరిస్తే గాని బయటకు తెలిసే పరిస్థితి లేదు.

## ఏసీబీకి పట్టుబడ్డ ఎస్ఐ

**కల్వకుర్తి, జూన్ 26 (ప్రజాస్వరం) :**



వెల్దండ పోలీస్ స్టేషన్లో ఏసీబీదాడులలోఎస్ఐ రవికుమార్ దొరికిపోయాడు. కల్వకుర్తికి చెందిన ఓ వ్యక్తి వద్ద మందు గుండు సామాగ్రి దొరికిన నేపథ్యంలో రూ.50వేలు ఇస్తే కేసునమోదు చేయనని ఎస్ఐ చెప్పారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించి మధ్యవర్తి కల్వకుర్తికి చెందిన డ్రైవర్ విక్రమ్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో దాడులు చేయగా పట్టుబడ్డాడు.

## వారంలో కొత్త బాస్

**నల్గొండ, జూన్ 26 (ప్రజాస్వరం) :**

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మారుస్తా రంటూ కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. స్టే ట్ ప్రెసిడెంట్ బాధ్యతలు ఎవరనే అంశంపై తీవ్ర ఉత్కంఠ నె లకొంది. అయితే ఈ సస్పెన్స్‌కు మరో వారంలో బ్రేక్ పడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. హైకమాండ్ ఎవరికి చాన్స్ ఇవ్వనుందనేది హాట్ టాపిక్‌గా మారింది. ఆది నుంచి మల్కాజిగి రి ఎంపీ ఈటల రాజేందర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.తెలంగాణలో 8 స్థానాల్లో కాషాయ పార్టీ గెలుపొందడంతో హైకమాండ్ ఇద్దరిని కేంద్ర మంత్రులను చేసింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డికి బొగ్గు, గనుల శాఖను కేటాయించింది. బండి సంయ్‌ని కేంద్ర హెూంశాఖ సహాయ మం త్రిగా నియమించింది. కేంద్ర మంత్రిగా నియమించడంతో పాటు కిషన్ రెడ్డిని జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఇన్‌చార్జిగా సై తం ఇటీవలే నియమించింది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన దాదాపు 20 రోజుల వరకు తెలంగాణకు వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ మూడు వారాలు టైం గ్యాప్ ఉండటంతో పార్టీ వ్యవహారాలకు ఇబ్బందిగా మారే చాన్స్ ఉందని సమాచారం.టీ బీజేపీ కొత్త ప్రెసిడెంట్ పోస్టు కోసం ఎవరికి వారుగా పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నియామకంపై ఒక్కొక్కరు ఒక్కో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. పార్టీలో సీనియర్లకు ఇవ్వాలని కొందరు అంటుంటే.. ఇంకొందరు దమ్మున్న నేతల అవసరం అనివార్యమని చెబుతున్నారు.

# ఆ ఐదు హస్తకళలకు గడ్డు రోజులు

**వరంగల్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

30 ఏళ్ల పాటు విశేష ఆదరణ పొందిన యూరప్ సాంప్రదాయ హస్తకళలు కొన్ని సంవత్సరాలుగా నిరాదరణకు గురవుతున్నాయి. యూరప్ హస్తకళల గురించి ఇక్కడెందుకు ప్రస్తావన అని అనుకుంటున్నారా? అవి నిరాదరణకు గురవుతోంది మన తెలంగాణలోనే. అవును ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ కేంద్రంలో యూరప్ హస్తకళలు గతంలో విశేష ప్రాచుర్యం పొంది వేలమంది జీవనోపాధి కల్పించాయి. కొన్నేళ్ల క్రితం వేల సంఖ్యలో ఇక్కడ కళాకారులకు ఆర్డర్లు ఉండేవి. వారికి అసలు ఖాళీనే ఉండేది కాదు. కానీ ప్రస్తుతం కనీసం వందల సంఖ్యలో ఆర్డర్లున్నా తమ జీవితం వెళ్లిపోతుందని ఆశపడే ధైన్యానికి ఇక్కడి కళాకారులొచ్చారు. రావి ఆకులపై అందమైన పెయింటింగ్స్, తెల్లటి వస్త్రంపై అందమైన కళాకృతులు, చీరలపై మైమరిపించే డిజైన్లు.. ఇవన్నీ యూరోపియన్ హస్తకళలు. ఫాదర్ కొలంబో ఈ యూరోపియన్ హస్తకళలను ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ ప్రాంతానికి పరిచయం చేశారు. ఇక్కడి వారికి నేర్పించి ఈ హస్తకళలకు ఊపిరిపోశారు. 1970 దశకంలో ఫాదర్ కొలంబో స్టేషన్ ఘన్ పూర్ వచ్చి స్థిరపడ్డారు. తనకు తెలిసిన కళను ఇక్కడి వారికి పంచి.. చాలా మంది మహిళలకు, పురుషులకు హస్త కళల్లో నిష్ణాతులను చేసి ఉపాధి అవకాశాలు కల్పించారు. స్టేషన్ ఘన్పూర్ కేంద్రంగా వేలమంది ఈ హస్తకళల్లో ఉపాధి పొందేవారు. అలాంటి హస్తకళలు ఇప్పుడు ఆశించిన మేర ఆదరణకు నోచుకోవడం లేదు.ఫాదర్ కొలంబో యూరోపియన్ దేశాలకు చెందిన నాలుగు కళలు, కేరళకు చెందిన ఒక హస్తకళలను స్టేషన్ ఘన్పూర్ ప్రజలకు పరిచయం చేశారు. రావి ఆకులపై పెయింటింగ్స్, బాబిన్ లేస్, టాటింగ్ లేస్, క్రాస్ స్టిచింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ కళలను నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించారు. సుమారు 4 వేల మంది ఈ హస్తకళలతో ఉపాధి పొందేవారు. ఫాదర్ కొలంబో యూరప్ దేశాల నుంచి ఆర్డర్స్ తీసుకురావడంతోపాటు వీరి చేతిలో రూపుదిద్దుకున్న హస్తకళలను స్పెయిన్, ఇటలీ, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, లండన్ ఇలా తొమ్మిది దేశాలకు ఎగుమతి చేసేవారు. ఇలా సుమారు 30 సంవత్సరాలకు పైగా ఇక్కడి ఈ హస్తకళలకు విశేష ప్రాచుర్యం ఉండేది.2009 లో ఫాదర్ కొలంబో మృతి చెందడంతో ఈ హస్తకళల విక్రయాలకు ఆదరణ కరువైంది. యూరప్ సాంప్రదాయ హస్త కళలు కావడంతో అక్కడ తయారు చేసేవారు లేక ఇక్కడ రూపుదిద్దుకున్న కళాకృతులకు గతంలో అక్కడ విశేష ఆదరణ ఉండేది. అలాంటిది ఫాదర్ మరణం తర్వాత విదేశాలకు ఎగుమతి చేసేవారు లేక హస్తకళలకు ఆదరణ తగ్గిపోయింది. "గతంలో స్టేషన్ ఘన్పూర్ కేంద్రంగా ఒక పరిశ్రమే కొనసాగేది. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి అనేకమంది కళాకారులు ఇక్కడికి వచ్చి తయారు చేసేవారు. ఇప్పుడు ఉపాధి అవకాశాలు లేకపోవడంతో చాలా మంది కళాకారులు ఈ వృత్తిని వదిలేసి ఇతర ఉపాధి రంగాల్లో కొనసాగుతున్నారు" అని రావి ఆకు కళాకారుడు ప్రసాద్ చెప్పారు.యూరోపియన్ హస్త కళల్లో ప్రధానంగా ఆకట్టుకునేది రావి ఆకులపై పెయింటింగ్. రావి ఆకులను సేకరించి వాటిని నెలరోజుల పాటు నీటిలో నానబెట్టిన తర్వాత ఆకు పూర్తిగా కుళ్ళిపోయి జాలిలా మారుతుంది. ఆ ఆకులపై 25 రకాల అందమైన పెయింటింగ్స్ ను వేస్తారు. రావి ఆకులపైన వేసిన పెయింటింగ్స్ 50 రూపాయల నుంచి 3 వేల వరకు అందుబాటులో ఉన్నాయి. ఇక బాబిన్ లెస్, టాటింగ్ లేస్ క్రాస్ స్టిచ్చింగ్, హ్యాండ్ ఎంబ్రాయిడరీ లు 15 వందల రూపాయల నుండి 10 వేల రూపాయల వరకు పలుకుతాయి. ఈ ఐదు హస్తకళలకు ప్రస్తుతం ఆదరణ లేక. ఎలాంటి ఆర్డర్స్ లేక వీటిని నమ్ముకొని ఏళ్లుగా ఉపాధి పొందిన కళాకారులు రోడ్డున పడ్డారు. రావిఆకులపై పెయింటింగ్స్ కు గోల్కొండ హస్తకళల సొసైటీ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. మిగతా హస్తకళలకు కూడా తెలంగాణ హ్యాండ్ క్రాఫ్ట్ ద్వారా ఆర్డర్స్ తీసుకువచ్చే ప్రయత్నం తెలంగాణ ప్రభుత్వం చేయాలని యూరోపియన్ హస్తకళల కళాకారులు కోరుతున్నారు.

# ఉనికి కోసం పోరాటం...




**హైదరాబాద్, జూన్ 28, (న్యూస్ పల్స్)**

అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణ ఉద్యమ పార్టీ బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. పదేళ్లు అధికారంలో ఉండి 2023 నవంబర్ ఎన్నికల్లో ఓడిపోయిన వెంటనే.. పార్టీలోని సీనియర్ నేతలు అధికార కాంగ్రెస్ గూటికి చేరారు. ఇక లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడంతో పార్టీ? ఉనికే ప్రశ్నార్థకంగా మారింది. మూడు రోజుల వ్యవధిలో పోచారం శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ సంజయ్‌కుమార్ పార్టీని వీడారు.ఒకవైపు కండువా మార్చిన నేతలపై చర్యలకు బీఆర్ఎస్ లీగల్‌గా సిద్ధమవుతుండటంతోపాటు ఆయా ఎమ్మెల్యేలకు నిరసన తగిలేలా ఆందోళనలకు సిద్ధం అవుతుంది. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో మొదలైన ఫిరాయింపుల పర్వం కొనసాగుతూనే ఉంది. రెండు రోజుల క్రితం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. దీంతో బీఆర్ఎస్‌ను వీడిన ఎమ్మెల్యేల సంఖ్య ఐదుకు చేరింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి అధికార పార్టీ కండువా కప్పుకున్నారు.ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. మొదట పార్టీ ఫిరాయించాడు. దీంతో మొదలైన ఫిరాయింపు ప్రస్తుతం ఐదు పెరిగింది. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధమైంది బీఆర్ఎస్. పార్టీ ఫిరాయింపులపై రాహుల్‌గాంధీ గతంలో చేసిన వ్యాఖ్యలు, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కేసీఆర్ నిర్ణయించారు. మీ పార్టీ వీడితే చర్యలకు పట్టుబడుతున్నారు.. ఒక రాష్ట్రానికి ఒక రూల్ ఉంటుంది? మరో రాష్ట్రానికి మరో రూల్ ఉంటుందా? అని కాంగ్రెస్‌ను నిలదీసేందుకు సిద్ధమైంది గులాబీ పార్టీ.ఇదే సమయంలో పార్టీ క్యాడర్‌లో ఆత్మస్థైర్యం నింపేలా బీఆర్ఎస్ పార్టీ చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యేలు పార్టీ మారిన నియోజకవర్గాల్లో కొత్త ఇన్‌చార్జీలను నియమించాలని కేసీఆర్ నిర్ణయించారు. పార్టీలో కమిటీలు వేయాలని నిర్ణయించారు. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాల్లో కిందిస్థాయి క్యాడర్‌తో కేసీఆర్ నేరుగా ఫోన్‌లో మాట్లాడుతున్నారు.

# వికటిస్తున్న ఆపరేషన్ ఆకర్ష్

**హైదరాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలనుకుంటున్నారో.. భారత రాష్ట్ర సమితిని బలహీనం చేయాలనుకుంటున్నారో కానీ పీసీసీ చీఫ్ కమ్ సీఎం రేవంత్ రెడ్డి చాలా దూకుడుగా వెళ్తున్నారు. కాంగ్రెస్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకునేందుకు సైలెంట్ ఆపరేషన్స్ నిర్వహిస్తున్నారు. కేసీఆర్ కు అత్యంత సన్నిహితులుగా పేరు పడిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, జగిత్యాల సంజయ్ కుమార్‌లకు మూడో కంటికి తెలియకుండా కండువా కప్పేశారు. వారు పార్టీలో చేరిన తర్వాతే విషయం బయటకు తెలిసింది. ఇది బీఆర్ఎస్ నేతలకే కాదు కాంగ్రెస్ నేతలకు కూడా షాక్‌గా మారింది. ఇప్పటి వరకూ తాము ఎవరిపై పోరాడామో వారిని తీసుకొచ్చి రాత్రికి రాత్రి కాంగ్రెస్ పార్టీ నేతలుగా మార్చేస్తే.. తామేం చేయాలని ఆయా నియోజకవర్గాల క్యాడర్లు మథనపడుతున్నారు. పదేళ్లుగా జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ పై పోరాడానని తనకు తెలియకుండా ఆయనను పార్టీలో చేర్చుకోవడం ఏమిటని తాటిపర్తి జీవన్ రెడ్డి ఫీలయ్యారు. నిజానికి ఆయన లాంటి సీనియర్ ఉన్న నియోజకవర్గంలో ఎవరినైనా చేర్చుకునేటప్పుడు రాష్ట్ర పార్టీ నాయకత్వం ముందుగా ఆయనకు సమాచారం ఇవ్వాలి. కానీ ఆయనకు కనీస సమాచారం లేకుండా.. మీడియాలో వచ్చిన తర్వాతే ఆయన తెలుసుకోవాల్సి వచ్చింది. సహజంగానే ఇది ఆయనను అవమానించినట్లు అవుతుంది. అందుకే బహిరంగంగా అసంతృప్తిని తెలిపారు. ఇక తనకు రాజకీయం వద్దని వ్యవసాయం చేసుకుంటానని చెబుతున్నారు. నిజానికి జీవన్ రెడ్డి రేవంత్ రెడ్డికి మద్దతు దారు. పీసీసీ చీఫ్ ఎంపిక సమయంలో సీనియర్ల అభిప్రాయాలను తెలుసుకోవడానికి వచ్చిన కాంగ్రెస్ హైకమాండ్ ప్రతినిధి బృందానికి చాలా మంది రేవంత్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినా జీవన్ రెడ్డి మత్రం మద్దతుగా మాట్లాడారు. రేవంత్ కు పీసీసీ చీఫ్ ఇస్తే పార్టీ బలపడుతుందని చెప్పారు. తన సీనియార్టీని గుర్తించి ఓడిపోయినప్పటికీ ఎమ్మెల్సీగా ఉన్న తనకు మంత్రి పదవి ఇస్తారని ఆయన అనుకున్నారు. ఎంపీగా పోటీ చేయమన్నా చేశారు. అయితే ఇప్పుడు హటాత్తుగా తన నియోజకవర్గంలోనే తనకు ఎర్త్ పెట్టడంతో ఆయన అవమానానికి గురయ్యానని ఫీలవుతున్నారు.ఈ ఒక్క చేరికల విషయంలోనే కాదు.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరే ప్రతి ఒక్క ఎమ్మెల్యే నియోజకవర్గంలో ఇదే పరిస్థితి ఉంది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో కూడా పలువురు బీఆర్ఎస్ నేతల్ని చేర్చుకుని టిక్కెట్లు ఇచ్చారు. వారిలో ఎక్కువ మంది పరాజయం పాలయ్యారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరేవారంతా.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రయత్నించిన వారే. ఇప్పుడు వారిని చేర్చుకుని కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసిన వారిని తక్కువ చేయడం ఎందుకన్న చర్చ కాంగ్రెస్ లో జరుగుతోంది. అయితే రేవంత్ రెడ్డి మాత్రం దూకుడుగా ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహిస్తున్నారు.



# పనికి మాలిన పనులతో పరువు మాయం

**కరీంనగర్, వరంగల్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

దేశవ్యాప్తంగా తెలంగాణ పోలీసులకు ఓ మంచి పేరుంది. డిసిప్లేన్‌తో పాటు.. కేసుల ఇన్వెస్టిగేషన్‌లో తెలంగాణ పోలీసులు ఫాలో అయ్యే టెక్నిక్స్‌కు మంచి పేరుంది. అంతేకాదు ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీని వాడటంలో తెలంగాణ పోలీసులకు సాటీ ఎవరూ రారు అనేది నేషనల్ వైడ్ టాక్. కానీ.. ఇంతటి మంచి పేరు క్రమక్రమంగా మసకబారుతుంది. కొందరు అధికారులు చేసే పనికిమాలిన పనులు.. ఖాకీల పరువు తీస్తున్నాయి. అవసరం లేని విషయాలు తలదూరుస్తున్నారు. అవినీతి మరకలు అంటించుకుంటున్నారుకాంగ్రెస్ సర్కార్ వచ్చాక యాంటీ కరప్షన్ బ్యూరోకు ఫుల్ పవర్స్ వచ్చాయి. దీంతో ఏసీబీ అధికారులు జూలు విదిల్చినట్టు వ్యవహరిస్తున్నారు. ఒక్కో డిపార్ట్‌మెంట్‌లో జరుగుతున్న అవినీతి వ్యవహారాలను డేగ కన్నుతో గమనిస్తూ.. టైమ్ చూసి ఒక్కో అవినీతి అధికారికి చుక్కలు చూపిస్తున్నారు. దురదృష్టం ఏంటంటే.. ఇలా లంచాలు తీసుకుంటూ అడ్డంగా బుక్కవుతున్న వారిలో పోలీసులు కూడా ఉంటున్నారు. ఇలా పట్టుబడ్డ వారిలో ఎస్సై నుంచి ఉన్నతాధికారుల వరకు ఉన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతూ సస్పెండ్ అవుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది.నిజానికి పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అవినీతి అనేది చాలా రోజులుగా ఉన్న విషయమే. కానీ ఈ మధ్యే ఇది విపరీతంగా పెరిగిపోయింది. భూ వివాదాల్లో కూడా తలదూర్చే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. ఇంకా దారుణమైన విషయమేంటంటే.. అవినీతి స్థాయిని దాటి అత్యాచారాలు చేసే స్థాయికి దిగజారారు కొందరు పోలీసులు. దీనికి సరైన ఉదాహరణ కాళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్సై భవానీ సేన్ ఉదంతం. ఏకంగా తన పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఓ మహిళా అధికారిపై ఈ దారుణానికి ఒడి గట్టాడు. అయితే ఆ తర్వాత సీఎం రేవంత్ సీరియస్ అవ్వడం, డిపార్ట్‌మెంటల్ ఎంక్వైరీ జరగడం, ఉద్యోగం ఊడటం అన్నీ వెంటవెంటనే జరిగిపోయాయి. కానీ ఈ ఘటన మొత్తం పోలీస్ డిపార్ట్‌మెంట్‌కే ఓ మాయని మచ్చ.కింది స్థాయి అధికారులు ఇలా ఉంటే.. ఇక ఉన్నతస్థాయి అధికారుల పరిస్థితి మరోలా ఉంది. కొందరు ఎస్పీల తీరు తీవ్ర వివాదస్పదమవుతోంది. విధుల నిర్వహణను గాలికి వదిలేసి.. సొంత పనులపై ఫోకస్ పెడుతున్నారని తెలుస్తోంది. ఉన్నతస్థాయి అధికారుల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక భయంతో పనిచేయాల్సిన అధికారులు ఎలా పనులు చేస్తారు ? అందుకే చాలా మంది కిందిస్థాయి అధికారులు ఎస్పీ, కమిషనర్లను కూడా లెక్కచేయడం లేదు. అయితే దీనికి పొలిటికల్ లింక్స్ కూడా ఓ కారణమని చెప్పాలి. అసలు ఎంక్వైరీలు జరగవు.. ఒకవేళ జరిగినా తమను నేతలు ఆదుకుంటారన్న ధీమా వారిలో కనిపిస్తుంది.మచ్చుకు కొన్ని ఎగ్జాంపుల్స్ చూద్దాం. నారాయణపేట జిల్లాలోని ఊట్కూరు పోలీస్ స్టేషన్ గుర్తుందా ? భూ వివాదంలో దాయాదుల దాడిలో ఓ వ్యక్తి మరణించాడు. అంతకుముందు తమను కొట్టి చంపుతున్నారు.. కాపాడండి అంటూ డయల్ 100కు ఫోన్ చేసినా.. స్థానిక ఎస్సై స్పందించలేదు. దీనికి మూల్యం ఆ బాధితుడి మరణం. ఆ తర్వాత సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న ఉమామహేశ్వరరావు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయ్యారునిజానికి ఆయనపై గతంలో అనేక ఆరోపణలు ఉన్నాయి. ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదు. చర్యలు తీసుకోకపోగా.. 1500 స్కామ్ జరిగిన ఓ రియల్ ఎస్టేట్ వ్యవహార కేసును ఆయనకే అప్పగించారు. దీంతో ఆయన అందినకాడికి దోచుకున్నారన్న ఆరోపణలు మొదలయ్యాయి. ఆయనపై ఏసీబీ రైడ్స్ చేసింది. ఇక అదే సీసీఎస్‌లో సీఐ సుధాకర్ 3 లక్షల రూపాయల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడు. ఇక రిటైర్డ్ అధికారి భన్వర్‌లాల్ కేసులో ఐపీఎస్ ఆఫీసర్ నవీన్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. కొందరు అధికారులైతే ఏసీబీ వాళ్లను చూసి రోడ్లపై పరుగులు పెట్టిన ఘటనలు కూడా ఉన్నాయి.ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం. ఆఖరికి బీఆర్ఎస్ హయాంలో అతి ముఖ్యమైన దారుణాల్లో ఒకటైన ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్టైన వారంతా పోలీసులే. ఇందులో ఎస్ఐ నుంచి మొదలుపెడితే డీజీ స్థాయి అధికారుల వరకు ఉన్నారు. గతంలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎప్పటికప్పుడు రివ్యూలు జరిగేవి. దీని కోసం పోలీస్ డిపార్ట్‌మెంట్లలో ప్రత్యేక ఏర్పాట్లు ఉండేవి. ఎవరైనా అధికారి శృతి మించుతున్నారన్న సమాచారం అందింతే స్పెషల్ బ్రాంచీ వారిపై ఫోకస్ చేసేది. అవసరమైతే వారిని బదిలీ చేసేవారు.. లేదంటే కొంతకాలం పక్కన పెట్టేవారు.అత్యవసరమైతే అధికారికంగా వారిపై విచారణ చేపట్టేవారు. ఇవన్నీ చేయడంతో సిబ్బందిలో తమను గమనిస్తున్నారన్న భయం ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. అందుకే ఇప్పుడే సీఎం రేవంత్ స్పెషల్‌గా పోలీస్ శాఖపై ఫోకస్ చేసినట్టు తెలుస్తుంది. ఇప్పటికైనా తమ తీరు మార్చుకోకపోతే వేటు తప్పదని వార్నింగ్ ఇస్తున్నారు సీఎం రేవంత్. ఇప్పటికే కొందరిని సర్వీస్ నుంచి తొలగించడంతో పాటు. చాలా మంది సస్పెన్షన్‌లో ఉన్నారు. మరి వీరిని చూసైనా మిగిలిన వారు అప్రమత్తమై బాధ్యతలనెరిగి ప్రవర్తిస్తూ.. చట్టాన్ని ఫాలో అయితే వారికి, వారి ఉద్యోగాలకు మంచిది.

# ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన సృజన

**ఎన్టీఆర్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

ప్రజలకు మంచి నమ్మకమైన పరిపాలన అందిస్తానని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సృజన అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా సృజన ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అందులో భాగంగా గురువారం సృజన బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం నుంచి వేద పండితులు వచ్చి ఆశీర్వచనం చేశారు. ఆలయం తరుపున కార్య నిర్వహణ అధికారి రామారావు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా ఆరోగ్యమే తన ప్రధమ లక్ష్యమని అన్నారు. నగరంలో డయేరియా ప్రభలిందన్న దానిపై పూర్తి నివేదిక తెప్పించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా నగరపాలక సంస్థకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అధికారులు అందుబాటులో ఉండాలని, వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# కారుకు మబ్బులు కమ్ముకున్నాయా

**నిజామాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

తెలంగాణ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. బీఆర్ఎస్ ఖాళీ అయ్యేలా కనిపిస్తోంది. రోజురోజుకి కారు దిగుతున్న ఎమ్మెల్యేల సంఖ్య పెరుగుతోంది. ముందు ముందు ఈ పరిస్థితి మరింత తీవ్రమయ్యేలా ఉంది. కారు పార్టీపై కారు మబ్బులు కమ్మేస్తున్నా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌లో చలనం లేదు. అసలు కేసీఆర్ ఎక్కడున్నారని పార్టీ నేతలే ప్రశ్నిస్తున్నారు. మూడు రోజుల క్రితం మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ కాంగ్రెస్ గూటికి చేరారు. ఈ షాక్ నుంచి తేరుకునే లోపే జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కూడా కారు దిగి హస్తం కండువా కప్పుకున్నారు.కేసీఆర్ కు సంజయ్ అత్యంత సన్నిహితుడని చెప్పుకుంటారు. మరి అలాంటి వ్యక్తే పార్టీ వీడితే.. మిగిలిన వారి పరిస్థితి ఏంటనే ప్రశ్నలు తలెత్తున్నాయి. ఆ ప్రశ్నలకు తగ్గట్టుగానే గ్రేటర్ పరిధిలో మరో ఆరుగుగు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారనే ప్రచారం జరుగుతోంది. దీనికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారని బీఆర్ఎస్ వర్గాలే చెబుతున్నాయి. జులైలో జరిగే అసెంబ్లీ సమావేశాల నాటికి కేసీఆర్ కు ప్రతిపక్ష హోదా కూడా ఉండదనే భయం ఆ పార్టీ వర్గాల్లో మొదలైంది. కేసీఆర్ ను చుట్టూ ముడుతున్నాయి.లిక్కర్ కేసులో కుమార్తె జైలుకు వెళ్లింది. సుమారు 100 రోజులు దాటుతున్నా.. ఆ విషయంలో కేసీఆర్ ఇంత వరకూ స్పందించలేదు. పార్టీ కష్టాల్లో ఉన్నపుడు కేడర్ కు అందుబాటులో ఉంటున్నారా అంటే అదీ లేదు. పార్టీని నమ్ముకున్న వాళ్లకు ధైర్యాన్ని ఇవ్వకపోతే వారంతా పక్క చూపులు చూసే ప్రమాదం ఉంది. ఎమ్మెల్యేలు, ఎంపీలు వెళ్లిపోతే పెద్ద ప్రమాదం ఉండదు. కానీ, క్షేత్రస్థాయి నేతలు వేరే గూటికి చేరితే.. మళ్లీ పార్టీని నిర్మాణం చేయడం చాలా కష్టం. అసలే లోకల్ బాడీ ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ టైంలో కేసీఆర్ అలర్ట్ అవ్వకపోతే గ్రామ స్థాయి కేడర్ మొత్తం కాంగ్రెస్ లేదా బీజేపీ గూటికి చేరడం ఖాయంగా తెలుస్తోంది. అదే జరిగితే బీఆర్ఎస్ ఇక చరిత్రలో కలిసిపోయినట్టే.బీఆర్ఎస్ ఎల్పీ కాంగ్రెస్ లో విలీనం అవుతుందని.. బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో విలీనం అవుతుందని.. రోజుకో ప్రచారం జరుగుతున్నా కేసీఆర్ స్పందించడం లేదు. ప్రమాదం అంచున ఉన్నపుడు మౌనంగా ఉండటం వ్యూహమని కేసీఆర్ భావిస్తున్నారేమో కానీ.. అదే రేపు ప్రమాదంగా మారి పార్టీకి ఉనికి లేకుండా చేస్తుంది. అధికారంలో ఉన్నపుడు పార్టీ శ్రేణులకు అందుబాటులో లేకపోయినా.. పదవులు, నిధులు అందుతూ ఉంటాయి కాబట్టి పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ, అధికారం కోల్పోయినపుడు కుటుంబ పెద్దగా వారికి ధైర్యం చెప్పాల్సిన బాధ్యత కేసీఆర్ పై ఉంది. కానీ, వరుస ఓటముల తర్వాత ఆయన బయటకు రావడానికే ఇష్టపడటం లేదు.మధ్యలో ఓసారి పార్లమెంట్ ఎన్నికల టైంలో ప్రజల్లోకి వచ్చినా ఫలితం శూన్యమైంది. ఎన్నికల టైంలో వస్తానంటే పరిస్థితి ఇలాగే ఉంటుందని కేసీఆర్ అర్థం చేసుకొని నిత్యం ప్రజల్లో ఉండటానికి ప్రయత్నించాలి. కేసీఆర్ కు ప్రతిపక్షం కొత్తేం కాదు.. పోరాటాలు కొత్తకాదు. కానీ, ఓ సారి అధికారానికి అలవాటు పడి ఓడిపోవడం మాత్రం తెలుగు రాష్ట్రాల మాజీ సీఎంలు కేసీఆర్, జగన్ కు కొత్తే. అందుకే ఆ ఓటములను అంగీకరించలేకపోతున్నారు. కానీ.. గెలుపు, ఓటములను ఒకేలా తీసుకోవాలి.చంద్రబాబు అలా తీసుకొని వెంటనే ప్రజల్లోకి వెళ్తారు. తప్పులను సరిదిద్దుకుంటారు. రాజకీయాల్లో ఆయన పేరు మసకబారదు. కార్యకర్తలు చనిపోతే స్వయంగా ఆయనే శవపేటిక మోస్తారు. పార్టీలో ఆయన కూడా ఓ సామాన్య కార్యకర్తలా ఉంటారు. అందుకే.. ఓటమి తర్వాత గెలుపును చంద్రబాబు చూస్తూ ఉంటారు. జగన్, కేసీఆర్ కూడా చంద్రబాబు నుంచి ఈ విషయాన్ని నేర్చుకోవాలి. అలా అయితేనే ఆయా పార్టీలు నిలబడతాయి.

# పక్కా ప్లాన్‌తో పవన్....

విజయవాడ, జూన్ 26 (ప్రజాస్వరం) :

బాధ్యతలు చేపట్టిన రెండు రోజుల్లోనే వరుసగా చేసిన సమీక్షలతో పవన్ యాక్షన్ ప్లాన్‌పై క్లారిటీగా ఉన్నారనే సంకేతాలు వచ్చాయి. ముఖ్యంగా ఆయా శాఖల ప్రగతి, జరిగిన పనులు, చేయాల్సిన అభివృద్ధిని పవన్ సమీక్షిస్తున్న తీరు, శాఖాపరమైన పాలనలో కొత్త ఉత్సాహం తెచ్చిందనే టాక్ వినిపిస్తోంది. ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ కనబరిచిన ఆసక్తి, చేసిన సూచనలు గ్రామాల భవితకు కొత్త మార్గాలు వేస్తుందనే భావన అందరిలోనూ కలిగించినట్లు పలు వర్గాలు మాట్లాడుకుంటున్నాయి.రెండు రోజుల్లోనే డిప్యూటీ సీఎం పవన్ పరిధిలోని ఐదు శాఖలపై పట్టు సాధించే దిశగా తొలి అడుగులు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ రక్షిత మంచినీటి సరఫరా, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల కీలక బాధ్యతలు తీసుకున్న పవన్ కళ్యాణ్.. ఆ శాఖల పనితీరుపై దృష్టి సారించారు. శాఖల పనితీరును, క్షేత్రస్థాయిలోని వాస్తవాలను ఆసాంతం వింటూ వాటిలోని సందేహాలను అధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. పవన్‌కు స్వతహాగా తెలిసిన అంశాలను అధికారుల వద్ద ప్రస్తావిస్తూ.. శాఖల్లోని విషయాలను లోతుగా అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం.విద్యార్థిలా అన్నీ తెలుసుకుంటాను మీరే అన్ని వివరించాలి అని మొదటి సమీక్షలోనే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులకు డిప్యూడీ సీఎం పవన్ చెప్పారట. అలాగని, అధికారుల దగ్గర అమాయకంగానూ లేరూ.. పంచాయతీలకు, స్థానిక సంస్థలకు వెళ్లాల్సిన నిధులు మళ్లింపుపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు వచ్చే ఆర్థిక సంఘం నిధులు, స్థానిక సంస్థలకు వచ్చే ఆదాయం ఏమవుతుందో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇప్పటికే రెవిన్యూ అధికారులను పవన్ ఆదేశించారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు, ఆర్థిక సంఘం నిధులు %జఖీమీా%కు ఎందుకు మళ్లించారని అధికారులను నిలదీశారు. నిధులు ఏ మేరకు మళ్లించారో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర సచివాలయంలో పంచాయతీరాజ్, పురపాలకశాఖ, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశాలకు మంత్రులు నారాయణ, సత్యకుమార్ యాదవ్, ఛీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ కూడా హాజరయ్యారు. ఆయా శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీలను నిధుల మళ్లింపు పై ప్రశ్నించిన పవన్ కళ్యాణ్.. కేంద్రం పంపిన నిధులు మళ్లింపుపై నిలదీయడంతో నీళ్లు నమిలిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏయే ఆర్థిక సంవత్సరం, ఎంత మేర నిధులను మళ్లించారనే విషయాలను స్పష్టంగా పేర్కొనాలని అధికారులను



కోరారు. అయితే, గ్రామాల్లో నీటి కాలుష్యాన్ని గుర్తించామని ఒప్పుకున్న అధికారులు గ్రామాల్లో ప్రతి బుధవారం కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ల ద్వారా తాగు నీటి సరఫరా ఎక్కడి నుంచి చేస్తున్నారో అక్కడ శాంపిళ్లు తీసి పరీక్షించే వ్యవస్థ ఉందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఈ నెల మొదటి రెండు వారాల్లో 10,047 శాంపిళ్లు తీస్తే 217 శాంపిళ్లలో బాక్టీరియా వల్ల కలుషితం అయినట్లు గుర్తించామని తెలిపారుతాగు నీటి కాలుష్యం మూలంగానే డయేరియా, విష జ్వరాలు లాంటివి ప్రబలుతున్నాయని, శుద్ధమైన జలం అందించేందుకు తగు జాగ్రత్తలు పాటించాలని పవన్ కళ్యాణ్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఏటా వర్షా కాలంలో వాతావరణం మారే సమయంలో వచ్చే వ్యాధులు గ్రామీణుల జీవన ప్రమాణాలను దెబ్బ తీస్తున్నాయని, వారి ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవలే కాకినాడ జిల్లా కొమ్మనపల్లి, బెండపూడి గ్రామాల్లో అతిసారం కేసులు నమోదయ్యాయని గుర్తు చేశారు.గ్రామాల్లో సీజనల్ వ్యాధులు, అంటు వ్యాధుల భయం లేకుండా చూడాలని అధికారులను సూచించారు. స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కట్టుబడి పని చేయాలని, తాగు నీటి సరఫరాలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. కాకినాడ, గుంటూరు, బాపట్ల, ఎన్టీఆర్ జిల్లాలో డయేరియా ప్రబలడంతో పవన్ కళ్యాణ్ అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్, %=ఔౌ%, వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శాఖల ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక, గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాలని కూడా అధికారులను డిప్యూటీ సీఎం కోరారు. రక్షిత మంచి నీటి సరఫరా చేయడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి వేయించి నీటిని సరఫరా చేయడం కోసం లక్ష్యాన్ని నిర్దేశించుకొని పని చేయాలని స్పష్టంగా చెప్పారు.అన్ని గ్రామ పంచాయతీలకు రోడ్డు అనుసంధానం మెరుగుపడాలని, ఇందుకు సంబంధించిన ప్రణాళికతో రావాలని అధికారులను ఆదేశించారు. దాదాపు ఆయా శాఖల్లోని అన్ని విషయాల మీద అధికారులు చేస్తున్న ప్రజెంటేషన్‌ను పవన్ కళ్యాణ్ ఆసక్తిగా పరిశీలించినట్లు తెలుస్తోంది. అలాగే, కేంద్ర ప్రభుత్వ పథకాలు, వాటి అమలు తీరు, గ్రామీణ వ్యవస్థ ప్రస్తుత పరిస్థితిని కూలంకషంగా సమీక్ష చేస్తున్నారని సమాచారం. ఇక, రాష్ట్రంలో కీలకమైన అటవీశాఖపై సమీక్ష సందర్భంగా పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం ఎంత%ొా% పెంపుదలకు అటవీ శాఖ చేసిన ప్రయత్నాలు.. రాష్ట్రంలో క్రమంగా క్షీణిస్తున్న అడవుల అంశాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నట్లు తెలుస్తోంది.ముఖ్యంగా తుఫాన్ల నుంచి తీరాన్ని రక్షించే మడ అడవులు ధ్వంసం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. ఏపీకున్న సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతంలో మడ అడువుల సంరక్షణకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మడ అడవులు ధ్వంసం చేసే వారు ఎవరైనా సరే ఉపేక్షించవద్దని చెప్పినట్లు తెలుస్తోంది. తీర ప్రాంతాల్లో మడ అడవుల రక్షణ, పెంపుదలకు కట్టుబడి పనిచేయాలని వాటి కోసం ప్రత్యేకంగా కార్యక్రమాలు రూపొందించాలని చెప్పారు. అటవీ సంపద పరిరక్షణ కోసం ప్రత్యేకంగా రూట్ మ్యాప్ రూపొందించాలని ఆ శాఖ అధికారులకు ప్రత్యేకంగా చెప్పారు. అలాగే, అటవీ పరిరక్షణ, పర్యావరణ సంబంధిత అంశాలపై సంగ్రంగా చర్చించి, ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.శాస్త్ర, సాంకేతిక శాఖాధికారులతో కూడా పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించే దిశగా రాష్ట్ర శాస్త్ర సాంకేతిక శాఖ అధికారులు కృషి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం శాఖ పని తీరు, శాఖ ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పిల్లల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని కలిగించేందుకు, భవిష్యత్తులో అవసరం అయ్యే కొత్త టెక్నాలజీపై ఆసక్తిని పెంచడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ విజన్ 2047కు అనుగుణంగా ఆవిష్కరణలు దిశగా విద్యార్థులను తీర్చేదిద్దే ప్రయత్నం వేగంగా కొనసాగాలని అన్నారు.విద్యార్థులు శాస్త్రవేత్తలుగా మారేందుకు అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేసిన పవన్.. పిల్లలకు సైన్స్ అండ్ టెక్నాలజీ అంశాలపై ఆసక్తి కల్పించేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని బాలల్లో చాలా ప్రతిభ ఉంటుందని, ఆ ప్రతిభను వెలికి తీసేలా భారీ సైన్స్ ఎగ్జిబిషన్‌లు నిర్వహించేందుకు అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ఇక, ఎన్డీయే కూటమిలో భాగంగా ఎన్నికల్లో ప్రచారం చేసిన సూపర్ 6 హామీలతో పాటు.. ఉమ్మడి మేనిఫెస్టోలో ఉన్న అన్ని అంశాల అమలులో కూడా పవన్ తన వంతు బాధ్యతను నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది.

## కాంగ్రెస్‌లో వైసీపీ విలీనం...




విజయవాడ, జూన్ 26 (ప్రజాస్వరం) :

సార్వత్రిక ఎన్నికల తర్వాత రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో రోజుకో మలుపు తిరుగుతున్నాయి. తెలంగాణలో విపక్ష బీఆర్ఎస్‌ను ఖాళీ చేసేందకు అధికార కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టింది. దీంతో గులాబీ పార్టీ అప్రమత్తమైంది. ఇక ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం పూర్తయింది. స్పీకర్ ఎన్నిక జరిగింది. తొలి కేబినెట్ భేటీ కూడా జరిగింది. అధికార కూటమికి 164 సీట్లు రాగా, విపక్ష వైసీపీ 11 స్థానాలకు పరిమితమైంది. దీంతో ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయింది. ఈ క్రమంలో జగన్ అసెంబ్లీకి వస్తారా.. వచ్చినా తట్టుకుని నిలబడతారా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ క్రమంలో పులివెందుల నియోజకవర్గంలో మూడు రోజులు పర్యటించిన మాజీ సీఎం, వైసీపీ చీఫ్ జగన్‌మోహన్‌రెడ్డి అటు నుంచి అటే బెంగళూరు వెళ్లారు. మూడు రోజులు నియోజకవర్గంలో పార్టీ ఓటమిపై మేధోమధనం చేసిన జగన్.. ప్రస్తుత పరిస్థితిలో కూటమిని ఎదుర్కొనేందుకు పార్టీ విలీన ప్రతిపాదనను తెరపైకి తెచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. ఏపీలో ఉనికే లేని కాంగ్రెస్‌తో వైసీపీని విలీనం చేయాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈమేరకు తన ప్రతిపాదనను కర్ణాక పీసీసీ చీఫ్, డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్ ముందు ఉంచినట్లు ప్రచారం జరుగుతోంది. తన చెల్లెలు షర్మిలను తప్పిస్తే.. వైసీపీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని ఆఫర్ ఇచ్చినట్లు చర్చ జరుగుతోంది.ప్రస్తుతం వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. వీరిలో ఎంత మంది పార్టీలో ఉంటారు అనేది తెలియని పరిస్థితి. ఈ క్రమంలో పార్టీని తల్లి కాంగ్రెస్‌లో విలీనం చేయడమే మేలన్న అభిప్రాయానికి వచ్చినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈమేరకు తన ప్రతిపాదనను డీకే శివకుమార్ ముందు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.ఇటీవలి ఎన్నికల్లో వైసీపీ నాలుగు లోక్‌సభ సీట్లు గెలిచింది. దీంతో ఈ నలుగురిలో కూడా ఎంత మంది పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి. జగన్ దూతగా వ్యవహరించే ఎంపీ విజయసాయిరెడ్డి బీజేపీలో చేరతారని తెలుస్తోంది. ఈమేరకు ఇపన్పటికే సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో వైసీపీ ఉనికే ప్రశ్నార్థకమయ్యే పరిస్థితి. ఇలాంటి పరిస్థితిలో జగన్ తన ఉనికి కాపాడుకునేందుకే కాంగ్రెస్‌లో వైసీపీ విలీన ప్రతిపాదన చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఇందులో ఎంత వరకు నిజం ఉందో తెలియదు.

## పార్టీ ఆఫీసుల చుట్టూ రాజకీయం

కాకినాడ, జూన్ 26 (ప్రజాస్వరం) :

ఏపీలో ప్రస్తుత రాజకీయం పార్టీ ఆఫీసుల చుట్టూ తిరుగుతోంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసీపీ.. రాజప్రాసాదాలను తలపించేలా పార్టీ భవనాలు నిర్మించారని టీడీపీ ఆరోపిస్తుంటే.. అనుమతులు లేకుండా అడ్డగోలుగా టీడీపీ భవనాల నిర్మాణాలు చేపట్టినట్లు వైసీపీ అభియోగాలు మోపుతోంది.జగన్ ఐదేళ్ల పాలనలో ప్రజాధనంతో.. ప్రభుత్వ భూముల్లో ఎన్నో భవనాలు నిర్మించారు. వాటిని పార్టీ ఆఫీసులుగా మార్చారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం వాటిపై దృష్టి సారించింది. అనుతుల్లేకుండా.. పార్టీ కార్యాలయాల పేరిట నిర్మించిన అక్రమ కట్టడాలను కూల్చేసింది.తాడేపల్లిలో నిర్మాణం పూర్తికావచ్చిన బిల్డింగ్‌ను కూల్చేసిన నేపథ్యంలో.. మిగతా జిల్లాల్లోని వైసీపీ కార్యాలయాలకు నోటీసులు ఇస్తున్నారు. ఏలూరు నడి బొడ్డున కోట్ల విలువైన ప్రభుత్వ భూమిలో వైసీపీ కార్యాలయం ప్యాలెస్‌ని తలపించేలా నిర్మించడంతో.. జిల్లా వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. అటు కర్నూలులోని వైసీపీ కార్యాలయ నిర్మాణం వివాదాస్పదంగా మారింది. చిత్తూరు జిల్లా గంగవరంలో శ్రీలంక కాలనీవాసులకు కేటాయించిన స్థలంలో దౌర్జన్యంగా పార్టీ ఆఫీసును నిర్మించారు. అటు మచిలీపట్నంలో 2 ఎకరాల్లో స్థలం కేటాయించారనే ఆరోపణలు వస్తున్నాయిజిల్లాల విభజన తర్వాత వేలకు వేలకు ఖర్చుపెట్టి ప్రభుత్వ కార్యాలయాలన్నీ అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ కార్యాలయాలు మాత్రం ప్రభుత్వ భూముల్లోనే దర్జాగా కట్టుకోవడంపై ప్రజలు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి ప్రభుత్వ భూమినే వైసీపీకి కట్టబెట్టడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారురాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రత్యేక దృష్టి పెట్టిన ప్రభుత్వం.. దీనిపై ప్రధానంగా చర్చించనున్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలపై సీఎం మంత్రివర్గానికి దిశానిర్దేశం చేయనున్నారు. ఏపీకి ఉన్న అప్పులపై కొత్త ప్రభుత్వం ఇప్పటికే ప్రాథమిక సమాచారం తెప్పించుకుంది. గత ప్రభుత్వం అప్పులు ఎలా తెచ్చింది? వేటికి ఖర్చు చేసింది? ఆ నిధులన్నీ ఏం చేశారు? అనేదానిపై కేబినెట్ సుదీర్ఘంగా చర్చించే ఛాన్స్ కనిపిస్తుంది.ప్రభుత్వంలో జరిగిన అవినీతి వ్యవహారాలపై విచారణ చేపట్టే అంశంపై కేబినెట్లో చర్చించనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత బాబు.. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధానిలో పర్యటించారు. మంత్రివర్గ సమావేశంలో ప్రాజెక్టుల పరిస్థితి, పూర్తి చేసేందుకు నిధుల సమీకరణపైనా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## టీడీపీ నేత భార్య దారుణ హత్య

నంద్యాల, జూన్ 26 (ప్రజాస్వరం) :

ఆళ్లగడ్డలో టీడీపీ నేత అట్ల భాస్కర్ రెడ్డి భార్య శ్రీదేవి హత్య గుర్తు తెలియని దుండగులు హ త్య చేశారు. కళ్లల్లో కారం చల్లి మరీ బండరాళ్లతో మో ది చంపారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎమ్మెల్యే అఖిల ప్రియ కు శ్రీదేవి సన్నిహితురాలు. తాజాగా జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో సైతం అఖిల ప్రియకు మద్ద తుగా భార్యభర్తలు ప్రచారం చేశారు. పలు కార్యక్రమంలో పాల్గొని అఖిలప్రి యకు ఆమె తోడుగా నిలిచారు. శ్రీదేవి హత్యతో ఆళ్లగడ్డలో టెన్షన్ వాతావర ణం నెలకొంది. అల్లర్లు చెలరేగే అవకా శం ఉండడంతో పోలీసులు భారీగా మోహరిస్తున్నారు. రాజకీయ కక్షల నేపథ్యంలో హత్య జరిగిందా లేక మరే దైనా కారణమా తెలియాల్సి ఉంది.

## సోత్కర్ష తప్ప ఏమి లేదా...

విజయవాడ, జూన్ 26 (ప్రజాస్వరం) :

ఎన్నికల ఫలితాలు వచ్చిన దగ్గర నుంచి పార్టీ నేతలతో వరుసగా మీటింగులు పెడుతున్నారు. సమీక్షలు జరుపుతున్నారు. కానీ, ఆయన చెప్పాలనుకున్నదే చెబుతున్నారు తప్పా.. ఓటమికి కారణాలను వెతుక్కోవడం లేదు. నిజాయితీగా రాజకీయాలు చేయడం వలనే ఓడిపోయానని ఆయన పార్టీ నేతలతో చెప్పడం వినడానికి ఇంపుగా ఉంది. మొదటి నుంచి జగన్ అదే విషయం చెబుతున్నారు. అక్కా చెల్లెమ్మలకు, అవ్వా తాతలకు చేసిన సేవ ఎటు పోయిందని ప్రశ్నిస్తున్నారు. మరోవైపు ఈవీఎంల ట్యాంపరింగ్ జరిగిందని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. టీడీపీకి వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ నెంబర్ సీట్లే వస్తాయని ఆశపడుతున్నారు.ఇవే తప్పా.. అసలు ఓటమికి కారణం ఏంటీ అని మాత్రం విశ్లేషించుకోలేకపోతున్నారు. అసలు ఆ దిశగా అడుగులు కూడా వేయడం లేదు. ఫలితాలు ఎవరూ ఊహించనంత దారుణంగా వచ్చాయి కాబట్టి.. కొన్ని రోజులు బాధపడతారు. దాన్ని ఎవరూ కాదనలేదు. ఆ బాధలో ఈవీఎంలను సహజంగా తప్పుపట్టొచ్చు. కానీ ఫలితాలు వచ్చి 20 రోజులు అవుతున్నా.. ఇంకా వాస్తవాలకు దగ్గరగా మాట్లాడలేకపోతే అది వైసీపీకే నష్టం. తనదేమీ తప్పు లేదు.. చంద్రబాబుదే తప్పు.. ప్రజలు తనకు ఎందుకు ఓట్లు వేయలేదో తెలియదని అనుకుంటే.. తన తప్పును సరిదిద్దుకొనే అవకాశం ఉండదు. అయితే, ఓవైపు పార్టీ నేతలు వరుసగా వారి అభిప్రాయాలు చెబుతున్నారు. వాస్తవాలకు దగ్గరగా మాట్లాడుతున్నారు.గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి తనకు అవగాహన ఉన్న కారణాలను ఆయన చెప్పారు. చంద్రబాబు అరెస్ట్ వైసీపీ ఓటమికి ప్రధాన కారణమని ఆయన చెప్పారు. చంద్రబాబు, పవన్ ను బూతులు తిట్టడం ప్రజల్లో తమ ప్రభుత్వంపై వ్యతిరేకతను పెంచిందని అన్నారు. దాన్ని కట్టడి చేయాల్సిన వారు చేయలేదని కాసు మహేష్ రెడ్డి చెప్పారు. సజ్జల, విజయసాయిరెడ్డి దగ్గరకు పార్టీలో జరుగుతున్న తప్పులను తీసుకొని వెళ్లినా పట్టించుకోలేదని చెప్పుకొచ్చారు. కొడాలి నాని బూతులు, వల్లభనేని వంశీ భువనేశ్వరిపై చేసిన కామెంట్స్ వైసీపీకి తీరని నష్టం చేశాయని అన్నారు. వైసీపీ ఓటమికి కాసు మహేష్ రెడ్డి చెప్పినవి కూడా ప్రధాన కారణాలే. అయితే, వీటికి వైసీపీ అధినేత అంగీకరించే పరిస్థితిలో లేరు.కాసు మాత్రమే కాదు.. అడపా దడపా.. వైసీపీ నేతలు ఇప్పుడిప్పుడే నోరు మెదుపుతున్నారు. వారి అభిప్రాయాలు చెబుతున్నారు. పార్టీ నేతలు వారి అభిప్రాయాలను అధినేత దగ్గర ఆఫ్ ది రికార్డ్ చెబితే.. ఆ తప్పులను సరిదిద్దుకోవాలి. కానీ, జగన్ దగ్గర చెప్పే స్వేచ్ఛ ఇంకా వారికి లేనట్టు ఉంది. అందుకే ఆఫ్ ది రికార్డ్ చెప్పాల్సిన మాటలు ఆన్ ది రికార్డ్ చెబుతున్నారు. అయినా.. పార్టీ నేతల అభిప్రాయాలకు విరుద్ధంగా జగన్ క్లాసులు తీసుకుంటే.. ఇంకా వారేం చెబుతారు. కొన్ని రోజుల్లో చంద్రబాబు తప్పు చేస్తారు. ఆ తప్పులనే ప్రజల్లోకి తీసుకెళ్లి మళ్లీ గెలుస్తామని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉంది. ముందు మనం చేసిన తప్పులను సరిదిద్దుకొని ప్రజల్లోకి వెళ్లారు. మన తప్పులు మనం తెలుసుకోకుండా ఎదుటివారి తప్పులను ఎత్తి చూపితే ప్రజలు అంగీకరిస్తారా?చంద్రబాబు 2019 ఎన్నికల ఓటమి తర్వాత 23 స్థానాలకే ప్రజలు పరిమితం చేశారా? అంత పెద్ద తప్పులు చేశామా అని పార్టీ నేతల దగ్గర ప్రశ్నించారు. అంటే.. తప్పులు జరిగాయి.. వాటిని సరిదిద్దుకోవడానికి ఆయన అప్పుడే రెడీ అయ్యారు. దానికి తగ్గట్టుగానే అడుగులు వేశారు. ఓడిపోయిన ప్రతీసారి చంద్రబాబు.. గతంలో జరిగిన తప్పులు జరగకుండా చూసుకుంటామని పదేపదే చెబుతూ వచ్చేవారు. ఆయన పాలనలో కూడా ఆ మార్పు కనిపించేది. 1995 నుంచి 2004 వరకు చంద్రబాబు ఐటీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ పై ఎక్కువ దృష్టి పెట్టారు. సాగు నీటి ప్రాజెక్టులను ఒకింత నిర్లక్ష్యం చేశారు.కానీ.. 2004లో అధికారంలోకి వచ్చిన రాజశేఖర్ రెడ్డి వ్యవసాయం, నీటి పారుదల శాఖలపై ఎక్కువ దృష్టి పెట్టి రైతులకు దగ్గర అయ్యే ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని గ్రహించిన చంద్రబాబు 2014 తర్వాత పోలవరం ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. అంటే.. పరిస్థితులకు అనుగుణంగా, ప్రజల అవసరాలకు తగ్గట్టుగా చంద్రబాబు తన ఆలోచనలు మార్చుకున్నారు. అందుకే ఓడిపోయినా.. తన తప్పులను సరిదిద్దుకొని మళ్లీ అధికారంలోకి వస్తున్నారు. కానీ, జగన్ అలా చేయడానికి ఇష్టపడటం లేదు. అసలు తనదేం తప్పే లేదని అనుకుంటున్నారు. జగన్ ఆలోచన అక్కడే ఉంటే.. ఒక్క అడుగు కూడా ముందుకు పడే అవకాశం ఉండదు.

## డయేరియా నియంత్రణకు తగు చర్యలు చేపట్టాలి

కమిషనర్ అదితిసింగ్



తిరుపతి, జూన్ 26 (ప్రజాస్వరం) :

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో డయేరియా ప్రబలకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని సూచిస్తూ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ బుధవారం రఘునాధరెడ్డి కాలనీ, ఎస్టీవి నగర్, రైతుబజార్ ప్రక్కనున్న వాటర్ ట్యాంక్, సీతమ్మ నగర్ ఏరియా, రిజర్వాయిర్ కాలనీ, చిన్నబజార్ వీధి, గాంధీ రోడ్డు ప్రాంతాల్లో ప్రాంతాల్లో నీటి కుళాయిలు, వాటర్ ట్యాంక్లను, సంపులను, వాటర్ సప్లై లైన్లను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. డయేరియా ప్రభలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ తెలియజేస్తూ, ముఖ్యంగా వాటర్ సోర్స్ లో వెంటనే నీటి కాలుష్య పరీక్షలు నిర్వహించాలని, నిర్ధారణమైనచో నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే వివిధ డ్రైన్ల గుండా వెళ్లే తాగునీటి పైపులైన్లను క్షున్నంగా పరిశీలించాలని, లీకేజిలు వుంటె పూర్తిస్థాయిలో లీకేజీలను అరికట్టాలని, అదేవిధంగా వాటర్ ట్యాంకులను పూర్తిగా తనిఖీ చేసి శు భ్రంగా ఉండేటట్లు చూడాలని, క్లోరినేషన్ చేయడం తప్పనిసరిగా వుండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నగరపాలక సంస్థ ద్వారా సరఫరా చేసే నీటి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి నాణ్యతపై ప్రతిరోజు తనిఖిలు నిర్వహించాలని, ముఖ్యంగా ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే నియంత్రించేలా కృషి చేయాలని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితిసింగ్ ఐఏఎస్ తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, డిఈలు సంజీవ్ కుమార్, మహేష్, తేజశ్వి వున్నారు.

# బీజేపీలోకి పెద్దిరెడ్డి ఫ్యామిలీ...



**తిరుపతి, జూన్ 26 (ప్రజాస్వరం) :**

పెద్దిరెడ్డి కుటుంబం వైసీపీని వీడనుందా? పార్టీ మారనుందా? బిజెపిలో చేరనుందా? ఇప్పుడు ఎక్కడ చూడు ఇదే హాట్ టాపిక్ గా మారింది. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వైసీపీలో సీనియర్ నేత. వైయస్ రాజశేఖర్ రెడ్డి కి సమకాలీకుడు. కాంగ్రెస్ లో రాణించిన ఆయన వైసీపీ ఆవిర్భావంతో జగన్ వెంట నడిచారు. అయితే ఇప్పుడు వైసీపీకి ఓటమి ఎదురు కావడంతో.. పెద్దిరెడ్డి కుటుంబం బిజెపి వైపు అడుగులు వేస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. అయినా బిజెపి నుంచి అంతగా సానుకూలత రావడంలేదని తెలుస్తోంది. ఇదే విషయంపై మాట్లాడిన బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి బాంబు పేల్చారు. పెద్దిరెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి బిజెపి హై కమాండ్ కు టచ్ లోకి వెళ్లినట్లు చెప్పుకొచ్చారు. దీంతో ఇది హాట్ టాపిక్ గా మారింది.వైసిపి ఈసారి కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. జగన్మోహన్ రెడ్డి పులివెందుల నుంచి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరు నుంచి, ఆయన సోదరుడు ద్వారకానాథ్ రెడ్డి తంబళ్లపల్లి నుంచి, బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి దర్శి నుంచి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. మిగతా ఏడుగురు బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారే. దీంతో వైసీపీలో ఒక రకమైన ముసలం ప్రారంభం అయింది. కీలక నేతలు పక్కచూపులు చూస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ ఐదేళ్ల కాలం వైసీపీలో ఉంటే ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయని పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఆలోచిస్తున్నట్లు సమాచారం. అందుకే బిజెపిలోకి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. అవసరమైతే తన తండ్రి రామచంద్ర రెడ్డి ని కూడా తన వెంట తీసుకెళ్లేందుకు సిద్ధమైనట్లు సమాచారం.వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ హవా నడిచింది. సీనియర్ మంత్రిగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాయలసీమ రాజకీయాలను శాసించారు. అత్యంత ఆత్మీయుడుగా ఎంపీ మిథున్ రెడ్డి వైసీపీ వ్యవహారాలను చూశారు. చివరకు వైసీపీలో టికెట్ల బాధ్యతను కూడా మిథున్ రెడ్డికి అప్పగించారు జగన్. ఒకానొక దశలో పిఠాపురంలో పవన్ ను ఓడించే బాధ్యత మిథున్ రెడ్డి తీసుకున్నారు. అటు వ్యాపారాలు, కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడినట్లు పెద్దిరెడ్డి కుటుంబం పై ఆరోపణలు ఉన్నాయి.ఇటీవల మద్యం కుంభకోణంలో మిథున్ రెడ్డి పేరు ప్రధానంగా వినిపించింది.ప్రస్తుతం వైసీపీ శాసనసభ పక్ష నేతగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎన్నుకున్నట్లు తెలుస్తోంది. సహజంగానే చంద్రబాబుకు ప్రత్యర్థి కావడంతో పెద్దిరెడ్డి టార్గెట్ అవుతారు. గత ఐదేళ్లుగా జరిగిన పరిణామాలతో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సైతం కేసులు, అరెస్టులను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే ఈ ఐదేళ్ల పాటు పార్టీ మారితేనే భవిష్యత్తు ఉంటుందని.. లేకుంటే ఇబ్బందికర పరిస్థితులు తప్పవని మిథున్ రెడ్డి గ్రహించారు. అందుకే ఆయనబిజెపి అగ్రనేతలకు టచ్ లోకి వెళ్లినట్లు తెలుస్తోంది.అయితే బిజెపి నుంచి అంత సానుకూలత కనిపించడం లేదని సమాచారం. ఇప్పటికే బీజేపీ అభ్యర్థిగా ఉన్న మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పై మిథున్ రెడ్డి గెలిచారు. దీంతో మిథున్ రెడ్డి చేరికను కిరణ్ సైతం అడ్డుకుంటారు. ఎన్డీఏలో టిడిపి కీలక భాగస్వామ్యంగా ఉండడంతో చంద్రబాబు నుంచి సైతం అభ్యంతరాలు ఉంటాయి. ఈ తరుణంలో పెద్దిరెడ్డి కుటుంబం వైసీపీలో చేరే చాన్స్ ఉండదన్న టాక్ వినిపిస్తోంది. అందులో ఎంతవరకు వాస్తవం ఉందో చూడాలి.

## వలంటీర్లకు టీడీపీ షాక్



**గుంటూరు, జూన్ 26 (ప్రజాస్వరం) :**

ఏపీలో జూలై 1న పింఛన్ల పంపిణీ జరగనుంది. వాలంటీర్ల స్థానంలో సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నాలుగు వేల రూపాయలతో పాటు మూడు నెలలకు సంబంధించి పెండింగ్ 3000 తో కలిపి.. మొత్తం 7000 అందించాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఇది ఒక విధంగా జగన్ కు షాక్ ఇచ్చే అంశమే. ఆది నుంచి పింఛన్ల మొత్తాన్ని పెంచే విషయంలో చంద్రబాబు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నారు. ఇప్పుడు మరోసారి పింఛన్ మొత్తాన్ని 3000 నుంచి 4వేల రూపాయలకు పెంచి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. సామాజిక పింఛన్ లబ్ధిదారుల అభిమానాన్ని పొందుతున్నారు.ఏపీలో సంక్షేమానికి ఆద్యుడు నందమూరి తారక రామారావు. అయితే ఆయన హయాంలో పింఛన్ మొత్తాన్ని 75 రూపాయలు అందించేవారు. అటు తరువాత అధికారంలోకి వచ్చిన చంద్రబాబు సైతం దానిని కొనసాగించారు. 2003లో ఉమ్మడి రాష్ట్రంలో పాదయాత్ర చేశారు రాజశేఖర్ రెడ్డి. సామాజిక పింఛన్ మొత్తాన్ని 75 రూపాయల నుంచి 200 కు పెంచుతానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ మాటను నిలబెట్టుకున్నారు. పింఛన్ మొత్తాన్ని 200 రూపాయలకు పెంచారు. అయితే 2014 ఎన్నికలకు ముందు పాదయాత్ర చేశారు చంద్రబాబు. తాను అధికారంలోకి వస్తే పింఛన్ మొత్తాన్ని వెయ్యి రూపాయలకు పెంచుతానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసి చూపించారు. 2019 ఎన్నికలకు ముందు జగన్మోహన్ రెడ్డి పింఛన్ మొత్తాన్ని రెండు వేలకు పెంచుతానని హామీ ఇచ్చారు. కానీ చంద్రబాబు ఆయనకు అవకాశం ఇవ్వలేదు. ఒకేసారి 1000 నుంచి 2000 రూపాయలకు పింఛన్ మొత్తాన్ని పెంచి ఆశ్చర్యపరిచారు.2019 ఎన్నికల్లో జగన్ హామీ ఇచ్చారు. పింఛన్ మొత్తాన్ని పెంచుకుంటూ పోతూ 3000 అందిస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం 250 రూపాయలకు పెంచుకుంటూ పోయారు. 2024 నాటికి మూడు వేల రూపాయల పింఛన్ అందించగలిగారు. ఈ ఎన్నికలకు ముందు కూడా జగన్ పింఛన్ మొత్తాన్ని పెంచుతానని హామీ ఇచ్చారు. 3,500 కు పెంచుతానని.. అధికారంలోకి వచ్చిన తర్వాత 250 రూపాయలు, 2028 తర్వాత మరో 250 రూపాయలు పెంచుతానని చెప్పుకొచ్చారు. కానీ చంద్రబాబు మాత్రం అధికారంలోకి వచ్చిన మరుక్షణం పింఛన్ మొత్తాన్ని నాలుగు వేలకు పెంచుతానని హామీ ఇచ్చారు. పెంచిన మొత్తాన్ని ఏప్రిల్ నెల నుంచి వర్తింప చేస్తానని.. జూలై 1న 4000 తో పాటు మూడు నెలల పెండింగ్ కు సంబంధించి.. మొత్తం 7000 అందిస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే జూలై 1న పింఛన్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తుండడం విశేషం.ఆది నుంచి పింఛన్ల పెంచిన ఘనత చంద్రబాబుకు దక్కుతుండడం జగన్ కు రుచించని విషయం.

## ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి ఆరు స్కాములు చేసింది

**బ్లాక్ బుక్‌లో మొదటి పేరు మంత్రి పొన్నం ప్రభాకర్‌దే**

**తాము అధికారంలోకి రాగానే పొన్నం ప్రభాకర్ తిన్న వంద కోట్లు కక్కిస్తాం**

**బిఆర్ఎస్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి**

**హైదరాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**



మంత్రి పొన్నం ప్రభాకర్ తనకు లీగల్ నోటీసులు పంపారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి తెలిపారు. వెంకటేశ్వరస్వామి గుడికి వచ్చి పొన్నం ప్రమాణం చేయాలని తాను సవాల్ చేశానన్నారు. ఫ్లైయాష్ వ్యవహారంలో జూబ్లీహిల్స్ వెంకటేశ్వర స్వామి గుడిలో ప్రమాణం చేద్దామని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌశిక్‌రెడ్డి సవాల్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మంగళవారం తన స్వగ్రామంలో దేవుడి సాక్షిగా ప్రమాణం చేశానని, పొన్నం రాలేదంటే అవినీతి చేసినట్టు అర్థమవుతోందన్నారు. బ్లాక్ బుక్‌లో మొదటి పేరు మంత్రి పొన్నం ప్రభాకర్‌దేనని కౌశిక్ రెడ్డి ప్రకటించారు. కెసిఆర్ అధికారంలోకి రాగానే పొన్నం ప్రభాకర్ తిన్న వంద కోట్ల అవినీతి కక్కిస్తామన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు స్కాములు చేసిందని, కానీ ఆరు గ్యారెంటీలు మాత్రం అమలు కావడం లేదని ధ్వజమెత్తారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులకు మంత్రులకు మళ్లీ బ్లాక్ డేస్ రాక తప్పదని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

## ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా వ్యక్తి మృతి

**శ్రీ సత్య సాయి, జూన్ 26 (ప్రజాస్వరం) :**

కదిరి నియోజకవర్గం తలుపుల మండల పరిధిలోని పెద్దనాన్న పల్లి గ్రామ సమీపన నాగల కట్ట వద్ద ద్విచక్ర వాహనం బోల్తా పడి వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు.మృతుని స్వగ్రామం వైఎస్ఆర్ జిల్లా ఖాజీపేట వాసి ముత్తూరు రమణ నాయుడు 42 గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. తన చెల్లెలు ఊరు వేముల గోంది గ్రామానికి కుటుంబ సమేతంగా తన చెల్లెలు గ్రామాన్ని వచ్చి అక్కడ నుంచి పెద్దనరపల్లికి చికెన్ కోసం వెళుతుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తాపడడంతో మృతి చెందారు.

## కొత్త జిల్లాలపై రాని గెజిట్ నోట్

**ఒంగోలు, జూన్ 26 (ప్రజాస్వరం) :**

ఏపీలో జిల్లాల పునర్విభజన పూర్తై రెండేళ్లు దాటుతున్న రాష్ట్రపతి అమోద ముద్ర మాత్రం లభించలేదు. రెండేళ్ల క్రితం ఏపీ ప్రభుత్వం పార్లమెంటు నియోజక వర్గాల ప్రతిపాదికన కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది. స్థానికుల అభిప్రాయాలను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా రాజకీయ కారణాలతో ఏక పక్షంగా జిల్లాల సరిహద్దులు నిర్ణయించేశారు.కేవలం అధికార పార్టీకి ప్రయోజనం చేకూర్చడానికే అప్పట్లో ప్రణాళిక శాఖ కార్యదర్శిగా పనిచేసిన విజయ్‌కుమార్ జిల్లాల పునర్విభజన చేశారనే ఆరోపణలు ఉన్నాయి.తాజాగా ఈసెట్ అడ్మిషన్ల నేపథ్యంలో కందుకూరు అసెంబ్లీ నియోజక వర్గంలోని ఐదు మండలాలు విశాఖపట్నం ఏయూ పరిధిలోనే ఉంటాయని ఈసెట్ కన్వీనర్ ప్రకటించారు.ఏపీలో జిల్లాల పునర్విభజనకు ఇప్పటికీ రాష్ట్రపతి అమోద ముద్ర లభించకపోవడంతో ఉమ్మడి జిల్లాల పరిధిలోనే స్థానికత వర్తింప చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కందుకూరు అసెంబ్లీ నియోజక వర్గాన్ని ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో కలిపారు.కందుకూరు నియోజక వర్గంలోని గుడ్లూరు, లింగ సముద్రం, కందుకూరు, ఉలవపాడు, ఒలేటివారి పాలెం, కందుకూరు మునిసిపాలిటీల పరిధిలో ఉన్న విద్యార్థులు ఆంధ్రా యూనివర్శిటీ పరిధిలోనే స్థానికత పొందుతారు. జిల్లాల విభజన తర్వాత వారు ఎస్వీ యూనివర్శిటీ పరిధిలోకి వెళ్లినా రాష్ట్రపతి అమోదం లభించపోవడంతో 2022 ఆగస్టు2న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారమే 2024-25 ఈసెట్ అడ్మిషన్లలో స్థానికత అమలు చేయనున్నారు.ఈసెట్ ద్వారా ఇంజనీరింగ్ రెండో ఏడాది ప్రవేశాలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు డిప్లొమా నుంచి 7వ తరగతి వరకు ఎక్కడ చదువుకుంటే అక్కడ స్థానికత వర్తిస్తుందని ఈసెట్ కన్వీనర్ స్పష్టం చేశారు. గుడ్లూరు, లింగసముద్రం,కందుకూరు, ఉలవపాడు, ఒలేటివారి పాలెం, కందుకూరు మునిసిపాలిటీలకు చెందిన విద్యార్థులు ప్రస్తుతం ఎస్వీయూ పరిధిలోని నెల్లూరు జిల్లాలో నివాసం ఉంటున్నా, ఈ ఏడాది ఆంధ్రా యూనివర్శిటీ పరిధిలో కాలేజీలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.ఈసెట్ 2024 అడ్మిషన్లలో పాల్గొంటున్న విద్యార్థులు ఈ మార్పును గుర్తించాలని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటికే ఆటో వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న వారు, హెల్ప్ లైన్ సెంటర్లలో వెరిఫికేషన్ చేసుకున్న వారు ఏ యూనివర్శిటీ పరిధిలో ఉన్నారో పత్రాలను తనిఖీ చేసుకోవాలని ఈసెట్ కన్వీనర్ ప్రకటించారు. ఎస్వీయూ నుంచి ఏయూకు మార్చుకోవాల్సిన విద్యార్థులు స్థానికంగా ఉన్న హెల్ప్‌లైన్ సెంటర్లలో లోకల్ ఏరియా మార్చుకోవాల్సి ఉంటుంది. వెబ్ కౌన్సిలింగ్ ఆప్షన్ల నమోదుకు ముందే లోకల్ ఏరియా మార్చుకోవాలని ఆ తర్వాత అనుమతించరని స్పష్టం చేశారు.ఏపీలో జిల్లాల పునర్విభజన జరిగి రెండేళ్లు దాటినా ఇప్పటికి రాష్ట్రపతి అమోదం ఎందుకు లభించలేదనేది ఆస్తకికరంగా మారింది. తాజాగా ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో చంద్రబాబు ప్రభుత్వం ఎలా వ్యవహరిస్తుందో చూడాలి.

## లోక్ సభ స్పీకర్ బిజెపి ఎంపి ఓంబిర్లా ఎన్నిక

**న్యూఢిల్లీ, జూన్ 26 (ప్రజాస్వరం) :**



లోక్ సభ స్పీకర్ బిజెపి ఎంపి ఓంబిర్లా ఎన్నికయ్యారు. ఎన్‌డిఎ తరపున ఓంబిర్లా రెండో సారి లోక్ సభ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఇండియా కూటమి అభ్యర్థిపై ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి గెలుపొందారు. లోక్ సభ స్పీకర్‌పై పదవిపై పాలక పక్షం, విపక్షాల మధ్య ఏకాభ్రిపాయం లేకపోవడంతో ఎన్నిక ప్రక్రియను చేపట్టారు. ఎన్‌డిఎ తరుపున ఓం బిర్లా, ఇండియా కూటమి తరపున కె సురేష్ పోటీ చేశారు. ఓంబిర్లా పేరును ప్రతిపాదిస్తూ ప్రధాని నరేంద్రమోడీ తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానాన్ని ఎన్‌డిఎ ఎంపిలు బలపరిచారు. ఇండియా కూటమి తరపున కె సురేష్ పేరును శివసేన ఎంబిటి ఎంపి అరవింద్ సావంత్ తీర్మానం ప్రవేశపెట్టడంతో ఆ కూటమి ఎంపిలు బలపరిచారు. మూజువాణీ ఓటింగ్ చేపట్టడంతో ఓం బిర్లా విజేతగా నిలిచినట్లు ప్రొటెం స్పీకర్ భర్తృహరి మహతాబ్ వెల్లడించారు. ఓం బిర్లాను సభాపతి స్థానం వద్దకు ప్రధాని నరేంద్ర మోడీ, రాహుల్ గాంధీ తీసుకెళ్లి స్పీకర్ సీట్లో కూర్చోబెట్టారు. 2024 లోక్ సభ ఎన్నికలలో రాజస్థాన్‌లోని కోట నుంచి ఆయన ఎంపిగా గెలిచారు. కోట నుంచి ఇప్పటికే ఆయన మూడు సార్లు ఎంపిగా విజయం సాధించారు. మరోసారి స్పీకర్‌గా ఎన్నికైన ఓంబిర్లాకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాభినందనలు తెలిపారు. వచ్చే ఐదేళ్లు సభ్యులందరికీ మార్గదర్శనం చేస్తారని విశ్వాసం ఉందన్నారు.

## జూలై 1 నుంచి పిఠాపురం పర్యటన



**కాకినాడ, జూన్ 26 (ప్రజాస్వరం) :**

జులై 1వ తేదీ నుంచి తన నియోజక వర్గం పిఠాపురంలో జనసేనాని పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు పిఠాపురంలో మంత్రి పవన్ కళ్యాణ్ వారాహి సభ నిర్వహిస్తారు. తనను గెలిపించిన పిఠాపురం నియోజక వర్గ ప్రజలకు ఈ సందర్భంగా పవన్ కృతజ్ఞతలు తెలపనున్నారు. 3 రోజులపాటు పిఠాపురంతోపాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు అధికారిక కార్యక్రమాలలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని సమాచారం. కాకినాడ జిల్లా అధికారులు, పిఠాపురం నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షిస్తారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించారు. ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టులో పర్యటించనున్నారు. జూన్ 29వ తేదీన పవన్ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని జనసేన పార్టీ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ వారాహి అమ్మవారి దీక్షలో ఉన్నారు. నేటి నుంచి 11 రోజులపాటు పవన్ కళ్యాణ్ వారాహి అమ్మవారి దీక్ష కొనసాగించనున్నారు.ప్రజల ఆకాంక్షలను శాసన సభలో ప్రతిఫలింపచేద్దాం.. సభ నియమావళిపై అవగాహన పెంచుకోవాలని, సభా సంప్రదాయాలు గౌరవించాలని జనసేన ఎమ్మెల్యేలకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. మహిళల రక్షణ విషయంలో ఎక్కడా రాజీపడవద్దన్నారు. శాఖాపరమైన అంశాలను, ప్రజా సమస్యలను అధ్యయనం చేసి అసెంబ్లీలో జరిగే చర్చల్లో పాల్గొనాలని సూచించారు. డ్రగ్స్, గంజాయి, మాదక ద్రవ్యాల వంటి మత్తు పదార్థాల నిర్మూలనకు ఉక్కు పాదం మోపుదామన్నారు. జనసేన నుంచి పోటీ చేసి గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలకు త్వరలో అభినందన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. పవన్ కళ్యాణ్ జనసేన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఏం చెప్పారో, డిప్యూటీ సీఎం అయిన తరువాత సైతం సరిగ్గా అదే విధంగా కొనసాగుతున్నారు. మంత్రిగా శాఖల బాధ్యతలు స్వీకరించిన వెంటనే సుదీర్ఘంగా శాఖలపై అధికారులతో సమీక్షలు చేసి విషయాలు తెలుసుకుంటున్నారు. పెండింగ్ విషయాలు తెలుసుకోవడంతో పాటు ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి సాధ్యాసాధ్యాలు, గత ప్రభుత్వం చేసిన పనులపై శ్వేతపత్రాలు విడుదలకు నిర్ణయాలు తీసుకుంటున్నారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన రెండు ఫైళ్లపై పవన్ కళ్యాణ్ సంతకాలు చేశారు.ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోని పాల్గొని పిఠాపురం ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. అసెంబ్లీ నుంచి తిరిగొస్తుంటే తన కోసం ఎదురుచూస్తున్న ప్రజలు కనిపించగానే కాన్వాయ్ ఆపి, కుర్చీ వేసుకుని మరి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొందరి సమస్యలు పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఫోన్ చేసి మాట్లాడటంతో తను మాటల మనిషి కాదని, చేతల నేతగా నిరూపించుకుంటారని ప్రజలు భావిస్తున్నారు.

# ఆశిష్ నెహ్రా రికార్డు సమం చేసిన విరాట్ కోహ్లీ

టి20 వరల్డ్ కప్ లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ విఫలమవుతూనే ఉన్నాడు. సోమవారం సెయింట్ లూసియా వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన సూపర్ -8 మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ హాజిల్ వుడ్ బౌలింగ్లో గోల్డెన్ డక్ గా వెనుతిరిగాడు. వాస్తవానికి ఈ మ్యాచ్లో విరాట్ కోహ్లీ వీరోచితంగా బ్యాటింగ్ చేస్తాడని అందరూ అనుకున్నారు. కానీ వారందరి ఆశలను తలకిందులు చేస్తూ సున్నా పరుగులకే విరాట్ అవుట్ అయ్యాడు. 2016 టి20 ప్రపంచ కప్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన సూపర్ -8 మ్యాచ్లో విరాట్ కోహ్లీ మెరుపులు మెరిపించాడు. ఏకంగా 82 పరుగులు చేసి టీమిండియాను గెలిపించాడు. ఈ ఓటమితో ఆస్ట్రేలియా టి20 ప్రపంచ కప్ నుంచి నిష్క్రమించింది.. అయితే నాటి మ్యాజిక్ ను విరాట్ పునరావృతం చేస్తాడని అందరూ భావించారు.. కానీ, అంచనాలను అందుకోవడంలో విఫలమయ్యాడు.. విరాట్ కోహ్లీ 0 పరుగులకు అవుట్ కావడం ఈ టి20 ప్రపంచ కప్ లో ఇది రెండవసారి. అమెరికాతో జరిగిన లీగ్ మ్యాచ్లో విరాట్ గోల్డెన్ డక్ గా వెనుతిరిగాడు.. ఆ తర్వాత ఆస్ట్రేలియాలో జరిగిన మ్యాచ్లో హాజిల్ వుడ్ బౌలింగ్లో 0 పరుగులకే పెవిలియన్ చేరుకున్నాడు.. 2010 టి20 ప్రపంచ కప్ లో భారత మాజీ పేస్ బౌలర్ నెహ్రా నెలకొల్పిన రికార్డును విరాట్ కోహ్లీ సమం చేశాడు. హాజిల్ ఉడ్ బంతిని అంచనా లేకుండా.. గాల్లోకి లేపడంతో ఫీల్డర్ అమాంతం అందుకున్నాడు. దీంతో విరాట్ కోహ్లీ తీవ్ర నిరాశతో మైదానాన్ని వీడాడు. అమెరికా, పాకిస్తాన్, ఐర్లాండ్, ఆఫ్ఘనిస్తాన్ వంటి జట్లపై ఆడిన మ్యాచ్లలో.. విరాట్ పెద్దగా ప్రభావం



చూపించలేదు. అయితే ఇటీవల బంగ్లాదేశ్ జట్టుతో జరిగిన సూపర్ -8 మ్యాచ్ లో విరాట్ 28 బంతుల్లో 37 పరుగులు చేశాడు.. ప్రస్తుత ప్రపంచ కప్ టోర్నీలో ఈ పరుగులే విరాట్ అత్యధిక స్కోర్ గా ఉన్నాయి. టి20 వరల్డ్ కప్ కంటే ముందు విరాట్ కోహ్లీ ఐపీఎల్లో అద్భుతంగా ఆడాడు. మెరుగ్గా బ్యాటింగ్ చేసి, ఆరెంజ్ క్యాప్ ను దక్కించుకున్నాడు. ఐపీఎల్ ముగిసిన తర్వాత టి20 వరల్డ్ కప్ లో అదే స్థాయిలో ప్రతిభ చూపించలేకపోతున్నాడు. భారీగా పరుగులు చేయాల్సిన అతడు సున్నా లేదా సింగిల్ డిజిట్ స్కోర్ కే వెను తిరుగుతున్నాడు. ఇంగ్లాండ్ జట్టుతో జరిగే సెమీఫైనల్ లోనైనా విరాట్ సత్తా చూపించాలని, అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి భారత జట్టును గెలిపించాలని అభిమానులు కోరుకుంటున్నారు.. గత వరల్డ్ కప్ సెమీఫైనల్ లో ఇంగ్లాండ్ చేతిలో ఎదురైన పరాభవానికి గట్టి సమాధానం చెప్పాలని సూచిస్తున్నారు. మరోవైపు ఆశిష్థ రికార్డును విరాట్ కోహ్లీ సమం చేయడం ద్వారా అతని అభిమానులు మండిపడుతున్నారు.. గోల్డెన్ డక్ ల విషయంలో ఆశిష్ నెహ్రా తో విరాట్ పోటీ పడటం సరికాదని, ఇంతకు మించిన దారుణం మరొకటి ఉండదని విరాట్ ఫాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు.

## గుల్బాదిన్‌పై చర్యలు ఉంటాయా?



టీ20 ప్రపంచకప్‌లో అఫ్గానిస్థాన్ తొలిసారి సెమీస్‌కు దూసుకొచ్చింది. సూపర్-8 స్టేజ్‌లో ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్‌ను ఓడించి నాకౌట్ బెర్తును ఖాయం చేసుకుంది. అయితే, బంగ్లాదేశ్‌తో పోరు సందర్భంగా అఫ్గాన్ ఆటగాడు గుల్బాదిన్ నైబ్ తొడ కండరాలు తిమ్మిరి ఎక్కినట్లు ఒక్కసారిగా కింద పడిపోయాడు. ఆ తర్వాత తమ జట్టు విజయం సాధించిన సంబరాల్లో మాత్రం యాక్టివ్‌గా ఉండటం గమనార్హం. అయితే, మ్యాచ్‌ను ఆలస్యం చేసేందుకు అతడు 'ఫేక్ ఇన్‌జూరీ' డ్రామా ఆడాడని.. నెట్టింట విపరీతంగా ట్రోలింగ్ వచ్చింది. కొందరు మాజీలు కూడా అతడిది 'ఆస్కార్' యాక్టింగ్ అంటూ వ్యాఖ్యలు చేశారు. దానికి గుల్బాదిన్ కూడా సమాధానం ఇచ్చాడు. ఒకవేళ గాయం నిజం కాదని తేలితే మాత్రం అతడిపై ఐసీసీ బ్యాన్ విధించే అవకాశం లేకపోలేదు. మరి ఈ రూల్స్ ఎలా ఉన్నాయనేది చూద్దాం.. దురుద్దేశంతో కావాలనే సమయం వృథా చేసేందుకు ప్రయత్నిస్తే ఆర్టికల్ 2.10.7 లెవల్ 1 లేదా 2 నేరానికి పాల్పడినట్లు ఐసీసీ భావిస్తుంది. ఉల్లంఘన నిజమని తేలితే మ్యాచ్ ఫీజ్‌లో 100 శాతంతోపాటు రెండు డీ మెరిట్ పాయింట్లను జరిమానాగా విధిస్తుంది. ఒక ఏడాదిలో ప్లేయర్ ఖాతాలో నాలుగు డీమెరిట్ పాయింట్లు ఉంటే ఒక టెస్టు లేదా రెండు వన్డేలు లేదా రెండు టీ20ల నుంచి వేటు పడుతుంది. వీటికి అదనంగా బౌలర్ లేదా ఫీల్డర్ ఇలా ఫేక్ ఇన్‌జూరీ అని సమయాన్ని వృథా చేసినప్పుడు ఆర్టికల్ 41.9 ప్రకారం.. ప్రత్యర్థి జట్టుకు ఐదు పరుగులు పెనాల్టీ రూపంలో ఇస్తారు. ఫీల్డ్ అంపైర్‌దే తుది నిర్ణయం ఉంటుంది. అయితే, బంగ్లా-అఫ్గాన్ మ్యాచ్‌లో ఇలా జరగలేదు. సోషల్ మీడియాలో అతడిపై విమర్శలు వచ్చినప్పటికీ.. ఇప్పటి వరకు ఐసీసీకి మాత్రం అధికారికంగా ఎలాంటి ఫిర్యాదు అందలేదు. మ్యాచ్ రిఫరీ కూడా దీనిపై ఇప్పటికైతే విచారణ చేపట్టాలని అడగలేదని క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతున్న సమయంలో మ్యాచ్‌ను కాసేపు ఆపుదామనే ఉద్దేశంతో గుల్బాదిన్ ఇలా చేయడం సరైంది కాదని క్రికెట్ వ్యాఖ్యాత, మాజీ క్రికెటర్ సైమన్ డౌల్ తెలిపాడు. "కోచ్ నుంచి సందేశం వచ్చింది. కాసేపటికే ఫస్ట్‌స్లిప్‌లో ఉన్న గుల్బాదిన్ అవసరం లేకపోయినా మైదానంలో పడిపోయాడు. ఇదెంతమాత్రమూ ఆమోదయోగ్యం కాదు" అని డౌల్ వ్యాఖ్యానించాడు. మ్యాచ్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న మరో మాజీ క్రికెటర్ పోమీ ఎంబంగ్వా "ఆస్కార్, ఎమ్మీ" అవార్డులంటూ కామెంట్ చేశాడు. అశ్విన్ కూడా అద్భుతమైన యాక్టింగ్ అంటూ పోస్టు చేసిన సంగతి తెలిసిందే.

## ఆస్ట్రేలియన్ దిగ్గజ ఆటగాడి రిటైర్మెంట్..



టి20 వరల్డ్ కప్ లో భాగంగా మంగళవారం రాత్రి (భారత కాలమానం ప్రకారం) జరిగిన సూపర్ -8 మ్యాచ్ లో ఆస్ట్రేలియా 24 పరుగుల తేడాతో ఓడిపోయింది..ఈ గెలుపు ద్వారా భారత జట్టు దాదాపుగా ప్రతీకారం తీర్చుకుంది.. 2003, 2023 వన్డే వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ లలో ఆస్ట్రేలియా చేతిలో భారత్ పరాభవానికి గురైంది. వరల్డ్ టెస్ట్ చాంపియన్ షిప్ ఫైనల్ లోనూ ఆస్ట్రేలియా చేతిలో భారత్ భంగపాటుకు గురైంది. ఈ క్రమంలో ఆ మూడు ఓటములకు భారత్ మంగళవారం నాటి సూపర్ -8 మ్యాచ్ లో గెలుపొందడం ద్వారా రివెంజ్ తీర్చుకున్నట్టయింది. ఈ ఓటమి నేపథ్యంలో ఆస్ట్రేలియా స్టార్ ఆటగాడు డేవిడ్ వార్నర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్ కు వీడ్కోలు పలికాడు. 37 సంవత్సరాల డేవిడ్ వార్నర్ ఇప్పటికే టెస్ట్, వన్డే క్రికెట్ కు గుడ్ బై చెప్పేశాడు. గత జనవరిలోనే ఈ నిర్ణయం తీసుకున్నాడు. తాజాగా టి20 క్రికెట్ నుంచి కూడా నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించాడు. టి20 వరల్డ్ కప్ లో భారత జట్టుతో జరిగిన సూపర్ -8 మ్యాచ్ లో ఆస్ట్రేలియా ఓడిపోయిన తర్వాత.. డేవిడ్ వార్నర్ ఈ నిర్ణయం తీసుకోవడం సంచలనంగా మారింది. అయితే ఈ టి20 వరల్డ్ కప్ తన కెరియర్ లో చివరిది కావచ్చని డేవిడ్ వార్నర్ గతంలోనే వెల్లడించాడు.. ఎడమచేతి వాటం బ్యాటింగ్ తో డేవిడ్ వార్నర్ సంచలనాలు సృష్టించాడు. బౌలర్లపై ఏమాత్రం కనికరం లేకుండా బ్యాటింగ్ చేస్తాడనే పేరు తెచ్చుకున్నాడు.. అతి తక్కువ బంతుల్లో ఎక్కువ పరుగులు చేసే ఆటగాడిగా ఆస్ట్రేలియా జట్టులో పేరు గడించాడు. ఆస్ట్రేలియా జట్టు సాధించిన అనేక విజయాలలో తన వంతు పాత్ర పోషించాడు. ఇప్పటివరకు డేవిడ్ వార్నర్ 110 అంతర్జాతీయ టీ 20 మ్యాచ్ లు ఆడాడు. ఇందులో ఒక శతకం, 28 అర్ధ శతకాలు ఉన్నాయి. మొత్తంగా 3, 277 పరుగులు చేశాడు. పాకిస్తాన్ పై 2019లో జరిగిన మ్యాచ్లో సెంచరీ కొట్టాడు. టెస్ట్, వన్డే, టి20 ఫార్మాట్ లలో సెంచరీలు చేసిన మూడవ ఆస్ట్రేలియా ఆటగాడిగా డేవిడ్ వార్నర్ ఘనత సాధించాడు. డేవిడ్ వార్నర్ ఐపీఎల్ టోర్నీ ద్వారా భారత అభిమానులకు దగ్గరయ్యాడు. 2021లో టి20 లీగ్స్ లో పదివేల పరుగులు పూర్తి చేసుకున్న ఆటగాడిగా రికార్డు సృష్టించాడు . 2016లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టును ఐపీఎల్ విజేతగా నిలిపాడు. అంతేకాదు అప్పుడప్పుడు సోషల్ మీడియాలో అల్లు అర్జున్ సినిమాలో పాటలకు స్టెప్పులు వేస్తూ అలరిస్తుంటాడు. డేవిడ్ వార్నర్ నిర్ణయంతో ఆస్ట్రేలియా అభిమానులు ఒకసారిగా షాక్ కు గురయ్యారు.." నీ ఆటను ఇకపై చూడలేమంటూ" సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.

## వైసీపీ నేత హత్య కేసు సీఐడీకి అప్పగింత

**కడప:** సంచలనం రేపిన వైసీపీ నేత హత్య కేసు సీఐడీకి అప్పగించారు. గత ఏడాది జూన్ 23న కడపలో వైసీపీ నేత శ్రీనివాస్ రెడ్డి దారుణ హత్యకు గురయ్యాడు. శ్రీనివాసరెడ్డిని వైసీపీ కార్యకర్తలే చంపారని, ఈ హత్యకు సెటిల్మెంట్లు, భూదందాలు కారణమని ఆరోపణలు వచ్చాయి. హత్యకు కుట్ర పన్నిన వారిని పోలీసులే తప్పించారని హతుడి భార్య ఆరోపించారు. శ్రీనివాస్ రెడ్డి భార్య అప్పట్లో ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదన్నారు.

## ఆఫ్ఘన్ క్రికెట్ ఈ స్థాయికి ఎదగడం వెనుక ఎన్నో కష్టాలు..



టి20 వరల్డ్ కప్ లో లీగ్ దశలో న్యూజిలాండ్ జట్టును ఓడించి ఆఫ్ఘనిస్తాన్ సంచలనం సృష్టించింది. వాస్తవానికి దీనిని గాలివాటం గెలుపు కింద చాలామంది జమ కట్టారు..కానీ, అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఆఫ్ఘనిస్తాన్ జట్టు సూపర్ -8 దశలో ఆస్ట్రేలియాను మట్టికరిపించింది.. బంగ్లాదేశ్ తో చివరి వరకు పోరాడి.. గెలిచింది.. అంతే నేరుగా సెమీస్ వెళ్ళిపోయింది. దీంతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఒక్కసారిగా ట్రెండింగ్ టాపిక్ అయింది. నిత్యం ఘర్షణలు, తాలిబన్ల అరాచకాలు, దుర్భర దారిద్ర్యం.. ఇన్ని తాండవిస్తున్న దేశంలో క్రికెట్ ఈ స్థాయిలో ఎలా ఎదిగింది? ఆ జట్టు ఆటగాళ్లు ఈ స్థాయిలో ఎలా ప్రతిభ చూపుతున్నారు?

శరణార్థి శిబిరాల గుడారాల వద్ద ఆడుకునే ఆటగా ఆఫ్ఘనిస్తాన్ యువకులకు క్రికెట్ పరిచయమైంది.. అది కాస్త వారి జీవితంలో ఒక భాగమైంది. దానిని ఆడేందుకు, ఆటలో నైపుణ్యం సంపాదించేందుకు ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్లు పడ్డ కష్టం మామూలుది కాదు. అసలే ఆఫ్ఘనిస్తాన్ లో మత చాందసవాదం ఎక్కువగా ఉంటుంది. కట్టుబాట్లు, నియమ నిబంధనలు తీవ్రంగా ఉంటాయి.. ఇలా అన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ.. ఆ జట్టు ఆటగాళ్లు క్రికెట్ ను ఒక ధ్యాసలాగా మార్చుకున్నారు. మత చాందసవాదం పెచ్చరిల్లుతున్నప్పటికీ.. ఆటను ఆడేందుకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కల్పించుకున్నారు. ఇలా తరాలు మారుతున్నా కొద్దీ ఆఫ్ఘనిస్తాన్ లో క్రికెట్ అభివృద్ధి చెందడం మొదలైంది. అదే ప్రస్తుత టి20 వరల్డ్ కప్ లో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. బలమైన న్యూజిలాండ్, పటిష్టమైన ఆస్ట్రేలియా, సంచలన బంగ్లాదేశ్ పై విజయాలు సాధించి.. తమవి గాలివాటం గెలుపులు కావని.. కష్టం, శ్రమ, కఠినమైన సాధన ద్వారా వచ్చినవని ఆఫ్ఘాన్ నిరూపించింది. 2001లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు ఏర్పాటయింది.. ఆ జట్టులో నాణ్యమైన బౌలర్లున్నారు.. వీరు అద్భుతంగా బౌలింగ్ చేసేవారు. బ్యాటర్లు మాత్రం హార్డ్ హిట్టింగ్ ను మాత్రమే నమ్ముకునేవారు. దీనివల్ల ఆఫ్ఘనిస్తాన్ జట్టులో బ్యాటింగ్ ఆర్డర్ నిలకడగా ఉండకపోయేది. ఈ జట్టు 2017లో తొలిసారి టీ -20 ప్రపంచ కప్ కు అర్హత సాధించింది.. ఆ సంవత్సరం స్కాట్లాండ్ జట్టుపై సాధించిన విజయంతో సరిపెట్టుకుంది. ఆ మరుసటి ప్రపంచ కప్ లో దారుణమైన పరాజయాలను ఎదుర్కొంది.. ఈ క్రమంలో కోచ్ లు ఆఫ్ఘనిస్తాన్ ఆటో స్వరూపాన్ని పూర్తిగా మార్చేశారు. టి20 అంటే దూకుడు మాత్రమే కాదని, సింగిల్స్ తీయడం, డబుల్ స్ కొట్టడం, స్ట్రైక్ రొటేట్ చేయడం వంటి వాటిని నేర్పించారు. ఫలితంగా 2023 వన్డే ప్రపంచ కప్ లో ఆఫ్ఘనిస్తాన్ ఆటగాళ్ల ఆట తీరు పూర్తిగా మారింది. గతంలో వారి డాట్ బాల్ పర్సంటేజ్ 65.8 ఉండగా.. అది 52.1 కు పడిపోయింది. ఇక భాగస్వామ్యాల సరాసరి కూడా 2015తో పోలిస్తే రెట్టింపయింది. అది ఏకంగా 36 కు చేరుకుంది. అందువల్లే 2023 వరల్డ్ కప్ లో పాకిస్తాన్, ఇంగ్లాండ్ వంటి జట్లకు ఆఫ్ఘనిస్తాన్ కోలుకోలేని షాక్ ఇచ్చింది. ముఖ్యంగా ఆస్ట్రేలియా జట్టును ముప్పు తిప్పలు పెట్టి, మూడు చెరువుల నీళ్లు తాగించింది.

## వార్నర్ ముగించేశాడు



కింగ్‌స్టౌన్: అద్భుత కెరీర్‌కు అనుకోని ముగింపు! ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజం డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్లో ఇక కనిపించడు. ఇప్పటికే టెస్టు, వన్డే క్రికెట్‌కు దూరమైన ఈ లెఫ్టార్మ్ డాషింగ్ ఓపెనర్..వీడ్కోలు వందనాలు, అభిమానుల కేరింతలు లేకుండానే ఆస్ట్రేలియా తరఫున ఆఖరి మ్యాచ్ ఆడేశాడు. టీ20 ప్రపంచకప్‌తో అంతర్జాతీయ క్రికట్ ముగిస్తానని ఇంతకుముందే ప్రకటించిన 37 ఏళ్ల వార్నర్‌కు.. భారత్‌తో సూపర్-8 మ్యాచే ఆఖరిది. సోమవారం ఆరు బంతుల్లో 6 పరుగులు చేసిన వార్నర్..అదే ఆఖరి మ్యాచ్ అవుతుందని ఊహించి ఉండకపోవచ్చు. బంగ్లాదేశ్‌పై అఫ్గానిస్థాన్ విజయం సాధించడంతో.. ఆస్ట్రేలియా సెమీస్ ఆశలకు, అతడి కెరీర్‌కు తెరపడింది. 2009 జనవరిలో దక్షిణాఫ్రికాతో టీ20 మ్యాచ్‌తో అరంగేట్రం చేసిన వార్నర్..టీ20 మ్యాచ్‌తోనే ముగించడం విశేషం. నిరుడు నవంబరులో భారత్‌తో జరిగిన ప్రపంచకప్ ఫైనల్లో వార్నర్ చివరి వన్డే ఆడాడు. ఈ ఏడాది జనవరిలో పాకిస్థాన్‌తో ఆఖరి టెస్టులో బరిలో దిగాడు. ఎంతో గొప్ప ఆటగాడిగా మన్ననలు పొందిన వార్నర్ కెరీర్లో బాల్ టాంపరింగ్ ఉదంతం మాయని మచ్చగా మిగిలిపోవడం ఖాయం. దీనిపై బంగ్లాదేశ్‌తో సూపర్-8 మ్యాచ్‌కు ముందు మాట్లాడుతూ.. "20, 30 ఏళ్ల తర్వాత నా ప్రస్తావన వచ్చినా బాల్ టాంపరింగ్ గురించి చర్చిస్తారు. దాన్ని ఎవరూ ఆపలేరు. అయితే నన్ను అభిమానించే వాళ్లు మాత్రం క్రికెట్‌ను కొత్త పుంతలు తొక్కించిన బ్యాటర్‌గా చూస్తారు. అది నాకు సంతృప్తినిచ్చే విషయం" అని అన్నాడు. కెరీర్లో 110 టీ20 మ్యాచ్‌లు ఆడిన వార్నర్ 33.43 సగటు, 142.47 స్ట్రైక్ రేటుతో 3277 పరుగులు సాధించాడు. అందులో ఒక శతకం, 28 అర్ధ సెంచరీలు ఉన్నాయి. 112 టెస్టుల్లో 44.59 సగటుతో 8786 పరుగులు రాబట్టాడు. 26 శతకాలు, 37 అర్ధ సెంచరీలు నమోదు చేశాడు. 161 వన్డేల్లో 45.30 సగటుతో 6932 పరుగులు సాధించాడు. అందులో 22 శతకాలు, 33 అర్ధ సెంచరీలు ఉన్నాయి.



## అందం ఈ కోమలి సొంతం..

సాయి ధన్షిక ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా తమిళ లలో కనిపిస్తుంది మరియు కొన్ని తెలుగు చిత్రాలకు ఫోన్ చేసింది. ఆమె కెరీర్‌లో సౌత్‌లో రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను గెలుచుకుంది.తాజాగా సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇవి కాస్త వైరల్ గా మారాయి.సాయి ధన్షిక ఒక భారతీయ నటి, ఆమె ప్రధానంగా తమిళ లలో కనిపిస్తుంది మరియు కొన్ని తెలుగు చిత్రాలకు ఫోన్ చేసింది. ఆమె కెరీర్‌లో సౌత్‌లో రెండు ఫిల్మ్‌ఫేర్ అవార్డులను గెలుచుకుంది. తాజాగా సోషల్ మీడియా వేదికగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది ఈ ముద్దుగుమ్మ. ఇవి కాస్త వైరల్ గా మారాయి. 20 నవంబర్ 1989న తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ నగరమైన తంజావూరులో జన్మించింది వయ్యారి భామ సాయి ధన్షిక. ఎక్కువగా తమిళంలో నటిస్తుంది ఈ వయ్యారి భామ. 2006లో తమిళ చిత్రం మనతోడు మజాయికాలంతో చలనచిత్ర అరంగేట్రం చేసింది. అదే ఏడాది మరంతన్ మీమరంతన్, తిరుడి చిత్రాల్లో కనిపించింది. ఈ మూడు చిత్రాల్లో మరీనా అనే పేరుతో గుర్తింపు పొందింది. 2009లో కెంపా అనే కన్నడా యాక్షన్ డ్రామా తో శాండల్ వుడ్ ప్రేక్షకులను పరిచయం అయింది ఈ ముద్దుగుమ్మ. తమిళంలో ఎన్నో హిట్ ల్లో నటించినప్పటికీ కబాలి లో రజినీకాంత్ కూతురు పాత్రతో తెలుగులో కూడా పేరు తెచ్చుకుంది. 2017లో ప్రయోగాత్మక సంకలన చిత్రం సోలో లో దుల్కర్ సల్మాన్ సరసన కథానాయకిగా తొలిసారి మలయాళీ లో కనిపించింది. 2019లో ఉద్ఘర్ష అనే యాక్షన్ థ్రిల్లర్ చిత్రంలో కథానాయకిగా రెండోసరి కన్నడ చిత్రం చేసింది. తర్వాత కన్నడలో కనిపించలేదు. 2022లో కామెడీ ఎంటర్టైనర్ చిత్రం షికారులో ముఖ్య పాత్రలో నటించింది ఈ బ్యూటీ. ఇది ఈమెకు తొలి తెలుగు.

## జక్కన్న దంపతులకి అరుదైన గౌరవం..

టాలీవుడ్ చిత్ర పరిశ్రమలో దిగ్గజ దర్శకులలో ఒకరైన రాజమౌళి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. తెలుగు చిత్ర స్థాయిని ప్రపంచ రేంజ్ కు తీసుకువెళ్లిన వ్యక్తిగా రాజమౌళి పేరు గడించాడు. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలు ప్రపంచం నలుమూలల పేరును గడించాయి. దీంతో తెలుగు సినిమా ఉనికి ప్రపంచస్థాయిని చేరుకుంది. ఇక ఆర్ఆర్ఆర్ సినిమా ప్రపంచ ప్రఖ్యాత ఆస్కార్ అవార్డును కూడా గెలుచుకుంది. ఆస్కార్ అవార్డు మొదటి భారతీయ సినిమాగా (పాటకి గాను) లభించింది. ఈ ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత టాలీవుడ్ హీరోలు రామ్ చరణ్ తేజ్, జూనియర్ ఎన్టీఆర్ లకు ఆస్కార్ అకాడమీ కొత్త సభ్యులుగా ఆహ్వానం అందించిన సంగతి తెలిసింది. ఇదే మాదిరిగా తాజాగా రాజమౌళి, ఆయన సతీమణి రమా రాజమౌళి లకు కూడా ఆహ్వానాన్ని అందించింది. దీంతో ఈ సందర్భం రాజమౌళికి ప్రైడ్ మూమెంట్ గా నిలవబోతోంది . తాజాగా 487 మంది కొత్త సభ్యుల జాబితాను మోషన్ పిక్చర్స్ అండ్ సైన్స్ కేటగిరిలో సిద్ధం చేశారు. వీరిలో రాజమౌళి, రమా రాజమౌళిలు స్థానాన్ని సంపాదించారు. ఈ నేపథ్యంలో అకాడమీ వారు వీరిద్దరికీ ఆహ్వానం పలికింది. ప్రస్తుతం ఈ విషయం కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారుతుంది. రాజమౌళి, రమా రాజమౌళితో పాటు.. ఇతర ప్రముఖ భారతీయ ఆహ్వానితులలో షబానా అజ్మీ, రితేష్ సిధ్వాని, రవి వర్మన్, రీమా దాస్, శీతల్ శర్మ, ఆనంద్ కుమార్ టక్కర్, నిషా పహుజా, హేమల్ త్రివేది, గితేష్ పాండ్యాలు ఉన్నారు.




## ఇది చిన్న కథ కాదు



ఇది చిన్న కథ కాదుసురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న న్యూ ఏజ్ ఫ్యామిలీ డ్రామా చిత్రం '35-చిన్న కథ కాదు'. సురేష్‌ప్రొడక్షన్స్‌తోపాటు ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీలో నివేతా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్దార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమని రైటర్, డైరెక్టర్. మంగళవారం మేకర్స్ ప్లజెంట్‌గా డిజైన్ చేసిన పోస్టర్ ద్వారా టైటిల్‌ని రివీల్ చేశారు. గుడి మెట్లపై కూర్చున్న ఫ్యామిలీని ప్రజెంట్ చేస్తూ క్యారికేచర్‌గా దీన్ని రూపొందించారు. థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. బ్లాక్ బస్టర్ హిట్ కొట్టడం ఖాయమని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. 'పెళ్లి చూపులు, సమ్మోహనం, అంటే సుందరానికీ' తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ సమకూరుస్తున్నారు. 'ఆకాశం నీ హద్దు రా, అంటే సుందరానికి, సర్ఫిరా, కుబేర' తదితర చిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌ను లతా నాయుడు నిర్వహిస్తున్నారు.

## ఆద్యంతం వినోదభరితంగా ఆరు



ఆద్యంతం వినోదభరితంగా ఆరుఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందు తున్న చిత్రం 'ఆరు'. నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహి స్తున్నారు. బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియాలో రీల్స్, షార్ట్స్ రూపంలో బాగా వైరల్ అయ్యాయి. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ ఫన్ ఎంటర్‌టైనర్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న విడుదల చేస్తున్నారు. "ఆరు'ను విడుదల చేయటానికి ఇండిపెండెన్స్ డే పర్‌ఫెక్ట్ డేట్. ఎందుకంటే ఆగస్ట్ 15న గురువారం, తర్వాత రోజు నుంచి వీకెండ్ ప్రారంభం అవుతుంది. ఇక సోమవారం రోజున రక్షా బంధన్ కావడంతో ఆ రోజు కూడా కలిసొస్తుంది. ఈ సినిమా నుంచి ఇప్పటికే క్యారెక్టర్ టీజర్, పాటలను మేకర్స్ విడుదల చేశారు. రెగ్యులర్‌గా మూవీ అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌తో ఈ సినిమా రూపొందింది. ఈ ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో నార్నే నితిన్ ప్రేక్షకులను ఆకట్టుకుంటారు.

## ఎస్..బాస్ పక్కా కమర్షియల్



ఎస్..బాస్ పక్కా కమర్షియల్‌నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్.యూనివర్సిటీ చైర్మన్ కొనేరు సత్యనారాయణ సినీ రంగంలోనూ రాణిస్తున్నారు. కె స్టూడియోస్ బ్యానర్‌పై 'రాక్షసుడు', 'ఖిలాడి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను నిర్మించిన ఆయన ఇప్పుడు తన తదుపరి చిత్రం 'ఎస్ బాస్'ను రూపొందిస్తున్నారు. కాంచన కోనేరు సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మిస్టరీ థ్రిల్లర్ 'సెవన్' తర్వాత హవీష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. 'నువ్విలా' చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన హవీష్, 'రామ్ లీల', 'జీనియస్' వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే. 'భాగమతి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు అశోక్ 'ఎస్ బాస్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లా అన్నీ అంశాలతో రూపొందుతోంది. మంగళవారం హవీష్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి హవీష్ స్టైలిష్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రధానంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. ఆకుల శివ ఈ చిత్రానికి కథ, మాటలు అందించారు. బ్రహ్మానందం ఈ చిత్రంలో కీలక పాత్రను పోషించారు. ఆయన ఈ చిత్రంలో నటిస్తుండటంతో ఎంటర్‌టైన్‌మెంట్ నెక్స్ట్ రేంజ్‌లో ఉంటుందనటంలో సందేహం లేదు.

## నా కుమార్తె కన్నీళ్లు మిమ్మల్ని వెంటాడతాయి



ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇటీవల తన సతీమణి అనా లెజినొవా, పిల్లలు అకీరా నందన్, ఆద్యలతో సరదాగా దిగిన ఫొటో నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. క్యూట్ ఫొటో అంటూ అభిమానుల నుంచి సోషల్ మీడియాలో కామెంట్లు వెల్లువెత్తాయి. అయితే ఆ ఫొటోను ఉపయోగించి సినీ నటి రేణు దేశాయ్‌ను అవమానపరిచేలా కొందరు వ్యక్తులు మీమ్స్ రూపొందించారు. దీంతో మీమ్స్ రూపొందించిన వారిపై ఆమె తీవ్రంగా మండిపడ్డారు. కొంతమంది వ్యక్తులను చూస్తుంటే అసహ్యం వేస్తోందన్నారు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె పోస్టు చేశారు. "ఆ ఫొటోను నేను ఏ విధంగా క్రాప్ చేస్తానని, ఎలా పోస్టు చేస్తానని మీమ్స్, జోక్‌లు పేల్చే భయంకరమైన వ్యక్తులూ.. మీకూ ఒక కుటుంబం ఉందని గుర్తుంచుకోండి. తన తల్లిని ఎగతాళి చేసేలా ఉన్న ఒక పోస్టును ఇన్‌స్టాలో చూసి నా కుమార్తె విపరీతంగా ఏడ్చింది. సెలబ్రిటీలు, రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులను ఎగతాళి చేసే మీకూ ఇంట్లో తల్లి, అక్కాచెల్లెళ్లు, కూతుర్లు ఉంటారని గుర్తుంచుకోండి. ప్రముఖ వ్యక్తులకు సంబంధించిన సోషల్‌మీడియా, ఇంటర్నెట్ అకౌంట్లను సులభంగా యాక్సెస్ చేసి, విచక్షణ లేని వ్యక్తులుగా ఎదుగుతున్న తీరును చూస్తుంటే నిజంగా అసహ్యం వేస్తోంది. ఈ రోజు నా కుమార్తె ఎంతో బాధ అనుభవించింది. ఆమె కన్నీళ్లు కర్మ రూపంలో మిమ్మల్ని వెంటాడతాయని గుర్తుంచుకోండి. పొలినా, మార్క్ సైతం ఇలాంటి విచక్షణ లేని కామెంట్లు, మీమ్స్‌తో ప్రభావితం అవుతారు.

Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336. Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

గురువారం 27 జూన్ 2024

రంగారెడ్డి
వికారాబాద్-మేడ్చల్

01

www.prajaswaramdaily.com


# ప్రజలకు సేవలు మరింత చేరువకు కృషి









### రూ. ఐదు కోట్లతో జెడ్పీ భవనం ప్రారంభం
### జిల్లా పరిషత్ కార్యాలయం అసంపూర్తి పనులకు మరో రూ.3 కోట్లు మంజూరు చేస్తాం
### అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

**వికారాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా ప్రజలకు అధికారులు చేరువలో ఉండి మరింత మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో జిల్లా పరిషత్ కార్యాలయం ను అందుబాటులోకి తీసుకు రావడం జరిగిందని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ భవనాన్ని జడ్ పి చైర్పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, ఎం ఎల్ సి మహేందర్ రెడ్డి. తాండూరు ఎంఎల్ఎ మనోహర్ రెడ్డి, చేవెళ్ళ ఏం ఎల్ ఏ యాదయ్య,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, వికారాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రమేష్ లతో కలిసి వేదం పండితుల మంత్రోచ్చారణలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయన మాట్లాడుతూ జిల్లాలో రూ.5 కోట్ల బడ్జెట్తో ఆధునిక సౌకర్యాలతో గ్రామీణ ,పట్టణ ప్రజలకు మరింత అతి చేరువలో సేవలను అందించేలా జిల్లా పరిషత్ కార్యాలయం అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా జిల్లా పరిషత్ కార్యాలయాన్ని ప్రారంభించుకున్నామని, జడ్ పి చైర్పర్సన్ చొరవతో జడ్పీ భవన నిర్మాణం జరిగిందని అన్నారు. మిగతా బడ్జెట్తో అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేసి రాష్ట్రం లోనే తల మానికంగా నిలిచే విధంగా తీర్చి దిద్దే అవకాశం తీసుకుంటానని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా పేదరికం, వెనుకబడి ఉన్న ప్రాంతమని, ఎక్కడో ఉన్న మారు మూల గ్రామాలను అభివృధి పథంలో తీసుకొచ్చే విదంగా చేస్తామన్నారు. జిల్లా లో ఉండే ట్రాన్స్ జెండర్స్ సంక్షేమం కొరకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, బ్యాంక్ ఋణం ఇప్పించడం, ఏ అసరమున్న మావంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మెన్ సునితా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లోనే మొదటి సారిగా జిల్లా పరిషత్ భవనం నిర్మించుకోవడం సంతోష దాయకమని, భవన నిర్మాణంలో తోడ్పాటు నందించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా 3 కోట్ల నిధులు కలెక్టర్ చొరవతో పూర్తి స్తాయిలో భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ భవన నిర్మాణం వల్ల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఉండే 14 మంది ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు ధృవీకరణ పత్రాలు అందజేస్తునట్లుగా అయన తెలిపారు. ఈ సందర్భంగా 14 మంది ట్రాన్స్ జెండర్ల కు గుర్తింపు ధృవీకరణ పత్రాలు సభాపతి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్ పి సిఇఓ సుధీర్, ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాల జడ్పిటిసిలు, ఎంపిటిసిలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబంది, పాల్గొన్నారు.

## బీటీఎస్ కాలనీలో పార్కు స్థలం కబ్జా

### కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాలనీ వాసులు





**వికారాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ మున్సిపల్ లోని వార్డ్ నెంబరు 33 బీ టీ ఎస్ కాలనీలో పార్కు స్థలం కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నందున వార్డు కౌన్సిలర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆర్ద సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీ పెద్దలు బుధవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ని కలిసి పార్కు స్థలం కబ్జాకు గురికాకుండా చూడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ దీనిపై త్వరలో మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని కాలనీవాసులకు న్యాయం జరిగేలా చూస్తారని హామీ ఇవ్వడం జరిగింది.. అదేవిధంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ని వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది..సానుకూలంగా స్పందించిన ప్రసాద్ కుమార్ రెండు రోజుల్లో అధికారులను పిలిచి సమావేశం నిర్వహించి పార్క్ విషయంలో తగిన న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వికారాబాద్ బీ టీ ఎస్ కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## హత్య కేసును ఛేదించిన పోలీసులు



**మేడ్చల్, జూన్ 27 (ప్రజాస్వరం) :**

క్యాటరింగ్ వ్యాపారి హత్య కేసు రహస్యాన్ని అల్వాల్ పోలీసులు చేధించారు. ఇంట్లో పని చేసే వ్యక్తి యజమాని ఇంటిపై కన్నేసి సంపదను దోచుకెళ్లేందుకు వేసిన పథకంలో భాగంగా యజమానిని హత్య చేసినట్లు పేట్ బషీర్ బాద్ ఏసిపి రాములు తెలిపారు. క్యాటరింగ్ వ్యాపారి అన్వర్‌ను హత్య చేసిన నిందితుడు మనోజ్ రాయల్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కానాజిగూడ ఇందిర నగర్ కు చెందిన క్యాటరింగ్ వ్యాపారి అన్వర్ ఇంట్లో పని చేసే మనోజ్ రాయల్ అనే వ్యక్తి చెడు వ్యసనాలకు బానిసై ఆర్థిక ఇబ్బందుల కారణంగా హత్య చేసినట్లు పోలీసులు తెలిపారు. ఉత్తరాఖండ్ కు చెందిన మనోజ్ రాయల్ అన్వర్ వద్ద పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.తన యజమానికి ఉన్న సంపదను కొల్లగొట్టాలని పథకం ప్రకారం హత్య చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నెల 13 న అన్వర్ బంధువులు చనిపోవడంతో కుటుంబ సభ్యులు మధ్యప్రదేశ్ కు వెళ్ళగా..అన్వర్ తిరిగి ఆల్వాల్‌లోని ఇంటికి త్వరగా వచ్చినట్లు పేర్కొన్నారు.అన్వర్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయాన్ని ఆసరాగా తీసుకొని అన్వర్ కు అతిగా మద్యం తాగించిన మనోజ్ గోడకు తలను బలంగా గుద్ది హతమార్చాడు. అన్వర్ మరణించాడని ధృవీకరించుకున్నానంతరం వెంటనే ఏటీఎం కార్డు, నగదు,బంగారం, ద్విచక్రవాహం తీసుకుని పరారైనట్లు పోలీసులు తెలిపారు. ఏటీఎం కార్డు తో పాటు అన్వర్ ఫోన్ ఉపయోగించి రెండు లక్షల వరకు డబ్బు డ్రా చేసినట్లు గుర్తించారు. ఏటీఎం సీసీ కెమెరాలలో నగదు తీసుకెళుతున్నట్లు గుర్తించి మనోజ్‌ను పోలీసులు పట్టుకుని విచారించగా తానే హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని పేట్ బషీర్బాద్ ఏసిపి రాములు తెలిపారు.

# విద్యార్థులకు రక్తహీనత తొలగించేందుకు చర్యలు

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**





జిల్లా లో రక్త హీనతను సమూలంగా తీసివేయుటకు ప్రతి ఒక్కరికి ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్‌ను వేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారము కల్లెక్ట్రేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఆరోగ్య విద్యా శాఖా అధికారి, విద్యా శాఖా అధికారి, సంక్షేమ శాఖా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ జిల్లా లో 75 శాతం మంది పిల్ల లు రక్త హీనతతో బాధపడుతున్నారని, జిల్లా లో 1062 స్కూల్స్ లో 11- 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అందిరికి అన్ని శాఖ ల సమన్వయంతో ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ టాబ్లెట్స్ ప్రతి గురువారం వేయాలని, ప్రతి స్కూల్ లో రిజిష్టర్ లో పేర్లు రాసి ఉదయం బ్రేక్ ఫాస్ట్ అయి న తర్వాత ఈ ట్యాబ్ లెట్స్ ను వేయాలని కలెక్టర్ కోరారు. జిల్లా ,వైద్య ఆరోగ్య శాఖ నుండి ఏ ఎన్ ఏం లు, ఆశా వర్కర్ల సిబ్బందిని ఏర్పాటు చేసి పి హెచ్ సి అధికారి మానిటర్ చేస్తూ ప్రతి స్కూల్ కు వెళ్లి ట్యాబ్ లెట్స్ ను వేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 5 -11 పిల్లలకు 45 ఎం జి , 11 -19 వయస్సు వారికీ 60 ఎంజి ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, ప్రిన్సిపల్స్ రిజిస్టర్‌లో పేర్లు రాసి ముందు రోజు రాని వారికీ మరుసటి రోజు వేయాలని, ఎస్సి, ఎస్‌టి, మైనార్టీ, ఇంటర్మీడియట్ అధికారుల సమన్వయము తో చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పల్వన్ కుమార్. జిల్లా విద్యా శాఖ అధికారి రేణుకా దేవి, ఎస్సి వెల్ఫేర్ మల్లేశం, డి వై ఎస్ ఓ హనుమంతు రావు తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**వికారాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న స్పోర్ట్స్ స్కూల్లో (హకీంపేట ,కరీంనగర్ ,అదిలాబాద్ )సంబంధించి 4వ తరగతిలో ప్రవేశాల కొరకు మండల, జిల్లా రాష్ట్ర స్థాయిలో బాల బాలికల ఎంపికలకు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ విడుదల చేశారు. వికారాబాద్ జిల్లా లో ఉండే బాల బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. పోస్టర్ విడుదల కార్యక్రమం లో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి కే. హనుమంతరావు మరియు డిపిఆర్ఓ చెన్నమ్మ, మృత్య శాఖ అధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి భూమి పూజ

**ఆదిలాబాద్ :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఆదిత్యనగర్ లో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి బుధవారం మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, స్థానిక కౌన్సిలర్ పవన్ నాయక్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. గతంలో పాఠశాల అధ్య గతంలో పాఠశాల అద్దె కొనసాగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్పందించి అమ్మ ఆదర్శ పాఠశాల కింద పాఠశాల నిర్మాణానికి 20 లక్షల నిధులు మంజూరు చేశారని కమిషనర్ తెలిపారు. ఉపాధ్యాయురాలు శ్రీలత, కాలనీవాసులు ఉన్నారు.

గురువారం 27 జూన్ 2024

02 రంగారెడ్డి వికారాబాద్-మేడ్చల్

www.prajaswaramdaily.com

ప్రజాస్వరం PRAJASWARAM తెలుగు దినపత్రిక

# సికిల్ సెల్ అనేమియా నిర్మూలన అవగాహన ర్యాలీ





**మేడ్చల్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

సికిల్ సెల్ అనేమియా నిర్మూలన అవగాహన కల్పించేందుకు మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ ఎస్టీ బాలుర గృహం విద్యార్థులతో మేడ్చల్ పట్టణంలో అవగాహన ర్యాలీని నిర్వహించారు. జీవితాలను కాపాడుకుందాం సికిల్ సెల్ అనేమియాను ఓడిద్దాం అని విద్యార్థులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సికిల్ సెల్ అనేమియా నిర్మూలన మేడ్చల్ జిల్లా ఇన్చార్ మాలోత్ సైదా మాట్లాడుతూ.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో విస్తృతంగా సికిల్ సెల్ అనేమియా, అలాగే తల సేమియా వ్యాధి నిర్మూలనకు సంబంధించి అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే మేడ్చల్ పట్టణంలో విద్యార్థుల తో కలిసి అవగాహన ర్యాలీ చేసామని అన్నారు.. సికిల్ సేల్ అనేమియా వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉంటే వ్యాధిని నిర్మూలించవచ్చని అన్నారు. మేడ్చల్ మండల పరిధిలోని తండాలలో జూలై మూడవ తేదీ వరకు సిగించల్ అనీమియా పరీక్షలు చేస్తామని తెలిపారు.. కార్యక్రమంలో ఎస్.టీ మేడ్చల్ జిల్లా అఫీసర్ జి.వినోద్ కుమార్.సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన మేడ్చల్ జిల్లా ఇన్చార్జి మలోత్ సైదా,హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ రవీందర్ నాయక్,తిరుపతి, సుబాన్,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మహాలమ్మ, వేరోనికా, మరియమ్మ,సూపర్వైజర్స్ బుజ్జి,సుదర్శన్ రెడ్డి,ఆశా వర్కర్లు,ధనరాజ్ నాయక్ పాల్గొన్నారు.

# కాశీలో పూజకు మేడ్చల్లో శివలింగాల తయారీ



**మేడ్చల్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసి (కాశీ)లో ఈ ఏడాది నవంబర్ 4 నుంచి 13వ తేదీ వరకు తొమ్మిది రోజులపాటు జరిగే కోటి పార్థివ శివలింగాల పూజా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పుట్ట మట్టితో తయారు చేసినటువంటి కోటి లింగాలను కాశీకి పంపించమన్నారు.మేడ్చల్ పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయంలో మే 30వ తేదీ నుండి ఈనెల 26వ తేదీ వరకు సుమారు 40వేల శివలింగాలను తయారు చేశారు.బుధవారం శివలింగాల తయారీ ముగింపు సందర్భంగా తయారు చేసినటువంటి శివ లింగాలకు ప్రతీక పూజలు చేశారు.శివలింగాల తయారీలో పాలుపంచు కున్న వైశ్య కులస్తులు మాట్లాడుతూ.. కోటి శివలింగాల తయారీలో తాము భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.27 రోజుల పాటు నిష్టగా శివలింగాల తయారీ చేశామని తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**బోథ్ :** రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడానికి మంత్రి వర్గం ఆమోదించడం హర్షించదగ్గ విషయమని తలమడుగు జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి అన్నారు. తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ కళ్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ జెడ్పిటిసి బాబాన్నా, మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రకాష్ రావు, భూమా రెడ్డి, ఎంపీటీసీలు రమేష్ రెడ్డి, కమలకర్, వెంకన్న యాదవ్, ఉన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**నిర్మల్ :** యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని పెంబి మండల ఎస్సై శంకర్ కోరారు. యాంటీ డ్రగ్ డే పురస్కరించుకొని బుధవారం పెంబి మండల కేంద్రంలో పోలీసులు, విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించారు. చదువుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. మత్తు పదార్థాల వినియోగంతో భవిష్యత్తుకు ప్రమాదం పొంచి ఉంటుందని, అందరూ మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలన్నారు.

# ఇష్టపడి చదివితే మంచి భవిష్యత్తు










**యస్.బి ఐఏఎస్ అకాడమీ ప్రముఖురాలు ఎం.బాల లతా**

**వికారాబాద్, జూన్ 26 (ప్రజా స్వరం) :**

కష్టపడి ఇష్టపడి చదివితే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని యస్.బి ఐఏఎస్ అకాడమీ ప్రముఖురాలు ఎం.బాల లతా సూచించారు వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గంలోని కళాశాలలో విద్యార్థులకు బుధవారం మోటివేషన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థి విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళిక ఆచరించాల్సిన నియమాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. విద్యార్థులను అధ్యాపకులు ఎలా ప్రోత్సహించడం వంటి అంశాలను వివరించారు. మీరు తీసుకునే ప్రతి నిర్ణయం మీ భవిష్యత్తును నిర్ణయిస్తుందని అన్నారు. కావున ప్రతిదీ చాలా నైపుణ్యంతో ఆచరించాలి అని అన్నారు. ఐఏఎస్ బాల లతా, పెద్దల సూచనలు అభిప్రాయాలు గుర్తుంచుకోవాలని ఆర్‌బిఎల్ ఫ్యాక్టరీ డైరెక్టర్ బుయ్యని సరళా శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు, అధ్యాపకులు,విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.

# సైన్స్ ల్యాబ్, అదనపు తరగతుల నిర్మాణానికి రూ.27 లక్షలు





**ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**వికారాబాద్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం జరిగిన బషీరాబాద్ మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం జూనియర్ కళాశాల లేకపోవడం తో విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విద్య సంవత్సరం నుంచి ఇక్కడ నూతన జూనియర్ కళాశాల అకాడమిక్ ఇయర్ ప్రారంభించడం జరిగిందని కళాశాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి పర్చాలని ఉద్దేశంతో గత వారం రోజుల క్రితమే ఉన్నత విద్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని కలిసి కళాశాలకు పూర్తి స్థాయిలో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, అలాగే అధునాతన హంగులతో కూడిన భవనం మంజూరు చేయాలని కోరడం జరిగిందని అన్నారు, బషీరాబాద్ మండల కేంద్రము లోని బాలికల పాఠశాలకు సైన్స్ ల్యాబ్ అదనపు తరగతుల నిర్మాణానికి ఇప్పటికే రూ.27 లక్షలు మంజూరైనాయని, త్వరలోనే మండల హెడ్ క్వార్టర్ తో పాటు అన్ని గ్రామాల్లో కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ బడులను అభివృద్ధి చేస్తామని అన్నారు . గత ప్రభుత్వం రైతులను మోసం చేసి అప్పులపాలు చేసి వడ్డీ భారంతో రైతులు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు, కావున మన ప్రభుత్వంలో అతి త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రుణమాఫీ చేస్తామని అన్నారు. మహిళ సంఘాలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పని చేస్తుందని స్కూల్స్ ప్రారంభంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన ఘనత మన ప్రభుత్వానికి దక్కిందని అన్నారు. అనంతరం 60 మందికి కళ్యాణ లక్ష్మి,షాధీముబారక్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చెర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి , ఎంపిపి కరుణ అజయ్ ప్రసాద్ , జడ్పీటిసి శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కలిసిన బీజేపీ నాయకులు



**నర్సాపూర్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం నర్సాపూర్ మండల బీజేపీ నాయకులు బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి పదవి రావడం పట్ల అభినందనలు తెలిపారు. బీజేపీ నాయకులు వాల్దాస్ మల్లేష్ గౌడ్ బీజేవైఎం అరవింద్ తదితరులు కేంద్రమంత్రి బండి సంజయ్ కలిసిన వారిలో ఉన్నారు.

ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
గురువారం 27 జూన్ 2024
మెదక్
సంగారెడ్డి-సిద్దిపేట
01
www.prajaswaramdaily.com

## రైల్వే భోగీలో 15 నెలల బాబు

**రామాయంపేట, జూన్ 26 (ప్రజాస్వరం) :**



కాచిగూడ నుండి మెదక్ వెళ్తున్న రైలు బండిలో ఎస్ 9వ భోగిలో ఏడుస్తున్న ఓ చిన్నారిని గుర్తించి జామ పళ్ళు అమ్ముకునే బిక్షపతి అనే వ్యక్తి చేగుంట మండల కేంద్రంలోని వడియారం రైల్వే స్టేషన్ లోని స్టేషన్ మాస్టర్ కు సమాచారం అందించారు, విషయం తెలుసుకున్న




స్టేషన్ మాస్టర్ రైల్వే స్టేషన్లో చిన్నారి లభ్యమైన విషయం కామారెడ్డి రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ తావు నాయక్ సమాచారం అందించడంతో ఆయన వడియారం రైల్వే స్టేషన్ కు చేరుకొని 15 నెలల చిన్నారిని పరిశీలించి, ఈ సమాచారాన్ని మెదక్ జిల్లా బాలల సంరక్షణ అధికారులకు అందజేశారు సమాచారం అందుకున్న అధికారులు అశోక్, మంజుల, రమేష్, లు రైల్వే స్టేషన్ కు చేరుకొని బాలుడిని పరిశీలించారు ఈనెల 20వ తేదీన నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్లో బాలుడు కనిపించడం లేదని ఫిర్యాదు ఉండడంతో వారిని ఇక్కడికి పిలిపించి బాలుని చూపించారు కుటుంబ సభ్యులు మా పాప కాదని తెలపడంతో రైల్వే సబ్ ఇన్స్పెక్టర్ తావు నాయక్ జిల్లా బాలల సంరక్షణ అధికారులకు అప్పగించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా చిన్నారిని గుర్తిస్తే రైల్వే పోలీసులను కానీ లేదా మెదక్ జిల్లా కేంద్రంలోని మహిళ శిశు సంక్షేమ శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు అప్పటివరకు చిన్నారి మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## నార్సింగ్‌లో శ్రీ సరస్వతి విద్యా మందిర్ ప్రారంభోత్సవం







**రామయంపేట, జూన్ 26 (ప్రజాస్వరం) :**

నార్సింగ్ మండల కేంద్రంలో శ్రీ సరస్వతి విద్యా మందిర్ పాఠశాలను బుధవారం సరస్వతి మాత ప్రార్థన నిర్వహించి ప్రత్యేక పూజలు చేసి పాఠశాలను ప్రారంభించారు. పాఠశాల నిర్మాణం పూర్తిచేసిన అనంతరం బుధవారం నుంచి పాఠశాలను ప్రారంభించారు. పెద్ది రెడ్డి కిష్టా రెడ్డి దాతల సహాయం తో పాఠశాల భావన నిర్మాణానికి పూనుకున్నారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ క్షేత్ర సంఘటన మంత్రి సత్యం జి సరస్వతి, విద్యాపీఠం తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి పథకమూరి శ్రీనివాస్, శ్రీ సరస్వతి విద్యా మందిరం పాఠశాల కమిటీ చైర్మన్ బాణాపురం రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శ్రీ సరస్వతి విద్యా మందిర్ లో ఆధునిక విద్య తో పాటు ఆధ్యాత్మిక విద్యను అన్ని వసతులతో అందిస్తామని అన్నారు. విద్యా మందిరం పాఠశాలలో విద్యను అభ్యసించిన వారు నేడు జిల్లా, రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ఉన్నత స్థానాలలో ఉన్నారని తెలిపారు.

# అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవ ర్యాలీ







**రామయంపేట, జూన్ 26 (ప్రజాస్వరం) :**

అంతర్జాతీయ మాదక ద్రవ్యాల, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల తో నార్సింగి పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ శంకర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు మురళీ మోహన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదక ద్రవ్యాల దుష్పరిమానాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్, మురళీ మాట్లాడుతూ యువత, చెడు స్నేహాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తును అలవాటు చేసుకుని విలువైన జీవితాన్ని నాశనం చేసుకోకూడదని కోరారు. మాదక ద్రవ్యాలు వాడకం వలన శరీర అవయవాలు చెడిపోతాయని, ఆరోగ్యం దెబ్బతిని అనేక ప్రాణాంతక వ్యాధుల బారిన పడతారని అన్నారు. మత్తు పదార్థాలు వాడే వ్యక్తులు మానసికంగా చాల కృంగిపోతారని, నాడీ వ్యవస్థ పై ప్రభావం పడి ఆరోగ్యం క్షిణించి జీవితం దయనీయంగా మారుతున్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యార్థి దశ చాలా కీలక మైనదని యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. ఉపాధ్యాయుల సలహాలు, సూచనలు పాటిస్తూ చక్కగా చదువుకొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని, తమ జీవితాన్ని బంగారు మయంగా మార్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల వ్యవహార శైలిని పరిశీలిస్తూ ఉండాలని, చెడు స్నేహాల కు వ్యసనాలకు అలవాటు పడకుండా జాగ్రత్త పడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఎన్ఓ రామకృష్ణా, పీఈటీ శ్రీధర్ రెడ్డి, పోలీసు సిబ్బంది, పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంజీ రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం





**కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అభ్యర్థన మేరకు స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు**

**సంగారెడ్డి, జూన్ 26 (ప్రజాస్వరం) :**

పటాన్ చెరువు నియోజకవర్గం పటాన్ చెరువు పట్టణ ప్రధాన రహదారి ఎంజీ రోడ్డులో గత సంవత్సరం పైప్లైన్ పనుల కొరకు రోడ్డు వేయగా, పైప్లైన్ పనుల అనంతరం మళ్లీ పునరుద్ధరించకపోవడంతో రోడ్డంతా గుంతల మయంగా మారి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారని, రోడ్డును పునర్ నిర్మించాలని అలాగే వెడల్పు కూడా చేయాలని కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులను కోరగా, నిన్న జిహెచ్ఎంసి %బాజు% శంకర్ నాయక్ వచ్చి కార్పొరేటర్ తో కలిసి రోడ్లను పరిశీలించి, వెంటనే వేయిస్తామని చెప్పడం జరిగింది.కాగా పటాన్చెరువు లోని ఎంజీ రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం అవడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ రోడ్డు వెడల్పు పనులను దగ్గరుండి సమీక్షించడం జరిగింది. కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ పటాన్చెరువులోని ప్రధాన రోడ్లన్నీ గుంతల మయంగా మారి వర్షపు నీరు నిలిచి స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని జిహెచ్ఎంసిఅధికారులకు తెలియజేయగా వెంటనే స్పందించి రోడ్డు పునరుద్ధరణ పనులు ఈరోజు చేపట్టడం జరిగిందని, సమస్యని తెలియజేసిన వెంటనే పరిశీలించి, తక్షణమే పనులు ప్రారంభించినందుకు జిహెచ్ఎంసిఅధికారుల కు కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు..అనంతరం రాఘవేంద్ర కాలనీలో డ్రైనేజీ సమస్య ఉందని కార్పోరేటర్ కి కాలనీవాసులు తెలియజేయగా, పరిశీలించినకార్పొరేటర్ జిహెచ్ఎంసి పారిశుద్య కార్మికులను నియమించి డ్రైనేజీ పూడికతీత పనులు దగ్గరుండి చేయించడం జరిగింది.



## ప్రతిపక్ష హోదా కోసం స్పీకర్‌కు వైసిపి అధినేత జగన్ లేఖ రాయడం సిగ్గుచేటు

**అని కడప ఎంఎల్ఎ మాధవీరెడ్డి**

**అమరావతి, జూన్ 26 (ప్రజాస్వరం) :**

ప్రతిపక్ష హోదా కావాలని స్పీకర్‌కు వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి లేఖ రాయడం సిగ్గుచేటు అని కడప ఎంఎల్ఎ మాధవీరెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష హోదా కోసం జగన్ కోరడం హేయమైన చర్య అని, ప్రతిపక్ష హోదాపై కనీస అవగాహన జగన్‌కు లేదని చురకలంటించారు. మొత్తం సభ్యుల్లో పదో వంతు ఉంటేనే ప్రతిపక్ష హోదా ఇస్తారని, ప్రజలకు ముఖం చూపించుకోలేక జగన్ కుయుక్తులకు తెరలేపారని, స్పీకర్ ఎన్నిక రోజు కూడా వైసిపి ఎంఎల్ఎలు అసెంబ్లీలోకి రాలేదని ధ్వజమెత్తారు. జగన్‌కు 11 సీట్లు ఇచ్చి ప్రజలు మంచిగా బుద్ధి చెప్పారని, వైసిపి పాలనలో ప్రతి ఒక్కరూ నష్టపోయారని విమర్శలు గుప్పించారు.

ప్రజాస్వరం

PRAJASWARAM తెలుగు దినపత్రిక

# యువత మాదక ద్రవ్యాలు బారిన పడొద్దు


















**క్షణిక ఆనందం కోసం జీవితాలు పడుచేసుకోవద్దు**

**మాదక ద్రవ్యాలు అమ్మిన, తీసుకున్న కఠిన చర్యలు**

**రాష్ట్ర ప్రభుత్వం ఆంటీ నార్కోటిక్ బ్యూరో ఏర్పాటు**

**ఘనంగా అతర్జాతీయ మాదక ద్రవ్యాలు దినోత్సవం.**

**విద్యార్థుల చే భారీ ర్యాలీ**

**మెదక్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

మనుషులను ఏదైతే హింసకు పురిగొల్పుతుందో అలాంటి మందు ను మాదక ద్రవ్యాలు భావించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర నుండి రాందాస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా జిల్లా జడ్జి, చైర్ పర్సన్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ లక్ష్మి శారద, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పి బాలస్వామి బాల బాలికలతో చేపట్టిన జిల్లా కలెక్టర్ రాహూల్ రాజ్ ర్యాలీ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాందాస్ చౌరస్తా లో మానవహారం నిర్వహించి డ్రగ్ దుర్వినియోగం, అక్రమ రవాణా కు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సంతకాలు సేకరణ నిర్వహించడం జరిగింది. అనంతరం మెదక్ పట్టణంలో గీతా హైస్కూల్ వద్ద మాదకద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక దినోత్సవం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద ఏ మందు అయితే మన మనసును నిర్వీర్యం చేస్తాయో, మనల్ని హింస కి పురిగొల్పుతుందో అలాంటి ప్రతి మందు ను కూడా మాదక ద్రవ్యంగానే భావించాలని అన్నారు. క్షణికమైన ఆనందం కోసం మీ జీవితాలను పాడు చేసుకోవద్దు అన్నారు. మాదకద్రవ్యాల నివారణ కోసం చట్టాలు కఠినంగా ఉన్నాయన్నారు. ఎక్కడైనా ఎవరైనా మాదక ద్రవ్యాలను తయారు చేస్తున్న, రవాణా చేస్తున్న, విక్రయిస్తున్న దానికి కఠినమైన శిక్షలు ఉన్నాయన్నారు. భారత పౌరులుగా సాటి మనిషి మత్తుకు బానిస అవ్వకుండా వారందరిని రక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మాదకద్రవ్యాల గురించి ఎలాంటి సమాచారం తెలిసిన సంబంధిత అధికారులకు తెలియజేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అన్నీ కూడా గోప్యంగా ఉంచుతూ వాటిపై చర్యలు తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాలు ఇప్పటివరకు అలవాటు ఉన్న వారు భయపడకుండా దాని నుండి బయటపడేందుకు మీ సంక్షేమాన్ని ఆలోచించే కుటుంబ సభ్యులకు లేదంటే సంబంధిత అధికారులకు తేలిపినట్లతే రిహాబిలిటేషన్ సెంటర్ సహాయంతో మత్తు నుండి బయటపడే విధంగా సహాయం చేస్తారన్నారు. మెదక్ జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణలో గంజాయి నిషేధం విధించి సీఎం ఆంటీ నార్కోటిక్ బ్యూరో పెట్టి ప్రత్యేక అధికారులతో పర్యవేక్షిస్తున్నరని అన్నారు. మన జిల్లాలో భయంకరమైన మాదకద్రవ్యాల లేవని గంజాయి ఒకటే ఉందని దానిని నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మాదక ద్రవ్యాలకు యువత బానిస కావద్దన్నరు. ప్రభుత్వం నిషేధించిన వాటిని వాడకూడదని వాటి ద్వారా ప్రాణాంతక వ్యాధులు వస్తాయన్నారు. మత్తు పదార్థాలు మన మైండ్ ని కంట్రోల్ లో ఉంచవని, వాటికి యువత దూరంగా ఉండాలన్నారు. ఫోన్ లను యువత అంతా కూడా మంచి పనులకు మాత్రమే ఉపయోగించుకోవాలన్నరు. యువత వ్యసనాలకు దూరంగా ఉన్నట్లయితే ఉన్నత స్థానాలకు ఎదగడం జరుగుతుందన్నారు. ఎస్పి బాలస్వామి మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించాలంటే యువత అంతా కూడా మంచి మార్గంలో నడవాలన్నరు. డ్రగ్స్ నిర్మూలన దినోత్సవం ప్రపంచ, దేశ, రాష్ట్రవ్యాప్తంగా జరుపుకుంటూ ఈ ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా మాదక ద్రవ్యాలను అన్నింటిని కూడా నిర్మూలించేందుకు కృషి చేస్తుందన్నారు. అందుకోసం పోలీస్ శాఖ తో పాటు న్యాయశాఖ కూడా సమర్థవంతంగా పని చేస్తున్నాయన్నరు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సీనియర్ సివిల్ జడ్జి సిహెచ్ జితేందర్, అడిషనల్ ఎస్పీ మహేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సుభాష్ చంద్ర గౌడ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జోనల్ కమిషనర్ఉపేందర్ రెడ్డి కలిసిన కార్పొరేటర్ మెట్టు కుమార్

**సంగారెడ్డి, జూన్ 26 (ప్రజాసర్వం) :**

పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని జోనల్ కమిషనర్ ని కోరిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ హైదరాబాద్ మహానగర పాలక సంస్థ 22వ సర్కిల్ శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఉపేందర్ రెడ్డి ని పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్ గారు మరియు జిహెచ్ఎంసి %బాజు% శంకర్ నాయక్ గార్లతో కలిసి శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలను నూతన జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి కి తెలియజేయడం జరిగింది. ఇటీవల నూతన పైప్ లైన్ కొరకు పటాన్చెరు డివిజన్ పరిధిలోని పట్టణ ప్రధాన దారులైనటువంటి %వీ.+% రోడ్డు గాంధీ టీం పార్క్ నుండి చైతన్య నగర్ కాలనీలోని రైస్ మిల్ వరకు, పోలీస్ స్టేషన్ మార్కెట్ రోడ్డు నుండి రిలయన్స్ పెట్రోల్ బంక్ వరకు త్రవ్వివేయడం వల్ల రోడ్లంతా గుంతల మయంగా మారి వర్షపు నీరు నిలిచి, పట్టణ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే నూతన రోడ్లు వేయించాలని, అలాగే పటాన్చెరు డివిజన్ పరిధిలోని జనాభా దృశ్య రోడ్డు వెడల్పు కూడా చేయవలసిన అవసరం ఉందని కార్పొరేటర్ జోనల్ కమిషనర్ని కోరడం జరిగింది.



పటాన్చెరు డివిజన్ ఎక్కువ వైశాల్యం గల ప్రాంతమని ఇక్కడ అన్ని రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రజలు నివసిస్తారని, జనాభా ఎక్కువగా ఉంటుంది కాబట్టి స్థానిక ప్రజల మౌలిక సదుపాయాల కల్పన కొరకు తగినట్లుగా నిధుల మంజూరు చేయవలసిందిగా కార్పొరేటర్ జోనల్ కమిషనర్ కి కోరడం జరిగింది. దీనికి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, వారం రోజుల లోపు స్వయంగా వచ్చి పటాన్చెరు డివిజన్ పరిధిలోని ప్రాంతాలను సందర్శిస్తానని చెప్పడం జరిగింది.

## రైతుల బ్యాంకు ఖాతాలను హెూల్డ్ చేయడం చాలా దారుణం

**జిల్లాకలెక్టర్,వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకొని హెూల్డ్ ఎత్తివేసేలా చర్యలు తీసుకోని రైతుల ఇబ్బందులను తొలగించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్**

**లీడ్ బ్యాంక్ జిల్లా కార్యాలయం ముందు సిపిఎం ఆందోళన**




**సంగారెడ్డి, జూన్ 26 (ప్రజాస్వరం) :**

సంగారెడ్డి పట్టణంలో రైతుల బ్యాంక్ ఖాతాలను హెూల్డ్ చేయడం చాలా దారుణం అని, బ్యాంకు ఖాతాలకు పెట్టిన ఓల్డ్ ను వెంటనే ఎత్తివేసి రైతు ఇబ్బందులను తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాలోని త్రినేత్ర కాంప్లెక్స్‌లో గల లీడ్ బ్యాంకు జిల్లా ఆఫీసు ముందు సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం బ్యాంక్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్యాంక్ లలో రైతులను ఇబ్బందులు పెట్టే విధంగా బ్యాంక్ అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు ప్రభుత్వ స్కీమ్ల నుండి బ్యాంకు ఖాతాల్లో పడిన డబ్బులను తీసుకోకుండా హెూల్డ్ చేయడం దారుణం అని అన్నారు బ్యాంకు ఖాతాల్లో పడిన పిఎం కిసాన్, పంటలు అమ్మినడబ్బులు,పెన్షన్లు సైతం తీసుకోకుండా బ్యాంకులు ఖాతాలను ఓల్డ్ చేశారని అన్నారు. గతంలో అన్ని బ్యాంకులకు లీడ్ బ్యాంక్ సర్క్యులర్ జారి చేసినా... అమలు చేయడం లేదని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తాం... ఎవ్వరు బ్యాంకు లోన్లు కట్టొద్దని సీఎం రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు చెప్పడంతో రైతులెవ్వరు రుణాలు కట్టలేదని అన్నారు.. క్రాఫ్ లోన్ లకు వడ్డీలు కడితేనే ఇతర రుణాలకు వడ్డీలు కట్టించుకుంటామని బ్యాంకులు రైతు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మర్వెల్లి బ్యాంకులో రైతు ఖాతాలకు పెట్టిన ఓల్డ్ లను తొలగించాలని వందలాదిమంది రైతులు బ్యాంకుల ముందు ఆందోళనకు దిగారని అన్నారు ఇదే పరిస్థితి నారాయణఖేడ్ జహీరాబాద్ సంగారెడ్డి అందోల్ పటాన్చెరు ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకొని హెూల్డ్ ఎత్తివేసేలా ఆదేశాలు జారీ చేయాలని, రైతులు బ్యాంకు ఖాతాలో లావాదేవీలు జరుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఏర్పడినప్పటి నుండి రైతు రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.. లేనిపక్షంలో రైతుల పక్షాన బ్యాంకుల ముందు ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం నర్సింలు సిపిఎం నాయకులు రాజయ్య నరసింహారెడ్డి రమేష్ గౌడ్ కృష్ణ దత్తు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## కనీస సామర్థ్యాలు పెంపొందించేందుకు ప్రణాళికలు చేయాలి

**ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలి**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్, జూన్ 26 (ప్రజాస్వరం) :**

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన గుణాత్మకమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వపాఠశాలల విద్యా విధానాలపై విద్యాశాఖ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఉన్నత స్థాయి పాఠశాలల్లో కనీస సామర్థ్యాలు పెంపొందించాలని అన్నారు. పాఠశాలల్లో పని చేసే సైన్స్, మ్యాక్స్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు గ్రౌండ్ లెవెల్ లెర్నింగ్ పైన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి అన్ని పాఠశాలల్లో అమలు పరచాలని ఈ శిక్షణా కార్యక్రమాలు జులై - 02 లోపల జరగాలన్నారు. అన్ని ఆవాస ప్రాంతాల్లో పిల్లలు బడిలో చేరారు అనే విధంగా ఉపాధ్యాయులు హెడ్మాస్టర్స్ దగ్గర నుండి సర్టిఫికెట్ వచ్చే నెల 7వ తారీకు వరకు సమర్పించాలన్నారు. పదవ తరగతి పూర్తి చేసి ఇంటర్మీడియట్లో చేరే విద్యార్థుల సమాచారాన్ని ప్రధానోపాధ్యాయుల దగ్గర నుండి తీసుకొని ఈ నెల చివరి వరకు అందజేయాలన్నారు.ఏ విద్యార్థి అయినా చదువు మధ్యలో ఆపేసి ఉన్నట్లయితే అటువంటి వారిని మండల విద్యాశాఖ అధికారులు గుర్తించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారు. 01 తరగతి నుండి 5 వ తరగతి నుండి పదవ తరగతులలో నాణ్యమైన గుణాత్మక విద్యను అందించే విధంగా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పదవ తరగతి లో చేరి వివిధ సబ్జెక్టులలో వెనుక బడి ఉన్న పిల్లలకు ప్రత్యేక తరగతుల ద్వారా విద్యా బోధన అందించాలని తద్వారా సామర్థ్యాలు మెరుగుపడతాయన్నారు. వీటికి సంబంధించి జూలై 4వ తారీఖు ఉదయం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు, మధ్యాహ్నం ప్రైవేటు పాఠశాల ప్రిన్సిపల్ కు విరిగా సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రత్యేక బోధన ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారులు, మెదక్, నర్సాపూర్ కోఆర్డినేటర్లు సుదర్శన్ మూర్తి, సతీష్, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.